


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 • సంచిక : 178 • పేజీలు : 12 • గురువారం 21 మార్చి 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati




**అమరావతి,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైకాపాను ఇంటికి పంపేందుకు పౌరులు బాధ్యత తీసుకుని ముందడుగు వేయాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. జనం నమ్మకం కోల్పోయిన జగన్.. ఎన్నికల్లో అక్రమాలనే నమ్ముకున్నారని మండిపడ్డారు. వైకాపా ఎన్నికల కుట్రలను అడ్డుకోవడంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదుకు ఉన్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులతో వైకాపా అక్రమాలకు చెక్ పెట్టాలని సూచించారు. డబ్బు పంపిణీ, ఓటర్లను ప్రలోభ మిగతా 7లో

# విధ్వంస పాలనను అడ్డుకుందాం

- ఎన్నికల్లో ఓటమి కోసం కలిసి పనిచేద్దాం
- ప్రజలకు చంద్రబాబు నాయుడు పిలుపు..
- ఓటు నమోదు సద్వినియోగం చేసుకోవాలని వినతి
- ఫిర్యాదులతో వైసిపి అక్రమాలకు చెక్ పెట్టాలి..
- వైకాపాను ఇంటికి పంపేందుకు ముందడుగు వేయాలి
- సమర్థవంతమైన నాయత్వాన్ని గెలిపించుకోవాలి..

# పుతిన్‌కు మోదీ అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఇరుదేశాల మధ్య సత్సంబంధాల కొనసాగింపునకు అంగీకారం
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి కూడా మోదీ ఫోన్
- యుద్ధ నివారణ చర్చలపై ఇరు దేశాల నేతలతో చర్చ



**న్యూఢిల్లీ,మార్చి 20 :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా మిగతా 7లో



# ఎన్నికల ముందు కీలక పరిణామం

- ఎన్నికల ముందు ఉచిత హామీలపై పిల్
- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు
- ఇది చాలా ముఖ్యమైన అంశం...
- దీన్ని మేము బోర్డులో ఉంచుతాము..
- ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉంది

**న్యూఢిల్లీ,మార్చి 20 :** ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలను వాగ్దానం చేసే పద్ధతికి వ్యతిరేకంగా దాఖలైన పిల్‌ను గురువారం విచారణకు లిస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అంగీక రించింది. ఎన్నికల ముందు ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీల మిగతా 7లో

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!



**లక్నో,మార్చి 20 :** దేశంలో ఎన్నికల హడావిడీ ఉంది. లోక్‌సభతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటంతో జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీ య పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, ప్రచారాలపై దృష్టి సారించాయి.దీంతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమకు టికెట్ దక్కుతుందని గంపెడు ఆశలు పెట్టుకున్న వారికి సీటు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్రంగా మిగతా 7లో

## మద్యం పాలసీ కుంభకోణం కేసు..

కేజ్రీవాల్ పిటిషన్‌పై విచారణ ఎప్రిల్ 22కు వాయిదా



**న్యూఢిల్లీ,మార్చి 20 :** మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లను సవాల్ చేస్తూ.. ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ రెండు వారాల గడువును మిగతా 7లో

## ఎపిలో అరాచక పాలన

- జగన్ ఓటమే లక్ష్యంగా ఎన్‌డిఏకు మద్దతు
- లోక్‌సత్తా అధినేత జయ ప్రకాశ్ నారాయణ



7లో

## ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం



- జగన్ సైన్యానికి ఇవే ఆఖరి రోజులు
- తెదేపా ప్రధాన కార్యదర్శి లోకేశ్

**అమరావతి,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఏ సీఎం అయినా తమ పరిపాలనను అభివృద్ధి కార్యక్రమంతో ప్రారంభిస్తారని.. కానీ జగన్ మాత్రం విధ్వంసంతో మొదలుపెట్టారని మిగతా 7లో

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు



**హైదరాబాద్, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధా కృష్ణన్.. మిగతా 7లో



## నేడు కాంగ్రెస్ కీలక సమావేశం

- కడప నేతలతో నేడు షర్మిల భేటీ
- కడప నుంచి పోటీచేస్తారన్న వాదనకు బలం

7లో

## ఆంధ్రప్రదేశ్ రైతులకు అలెర్ట్...

- భారీ ఉరుములు,మెరుపులుతో వర్షాలు



**అమరావతి, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** బుధవారం నాడు అక్కడక్కడ వర్షాలు ఉత్తరాంధ్ర, మధ్యఆంధ్ర జిల్లాలో నమోదు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయనగరం, తుని, కాకినాడ, యానాం, బొబ్బిలి, పిఠాపురం, పార్వతిపురం మన్యం,అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు, వివిధ జిల్లాలో భారీ ఉరుములు, మెరుపులుతో వర్షాలు బుధవారం నాడు మధ్యాహ్నం, సాయంకాలం సమయలో ఆకాశం మేగావృతమై మిగతా 7లో

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

- ఎప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ
- 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు..




**న్యూఢిల్లీ, మార్చి 20 :** ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్ల పక్రియ ప్రారంభం మిగతా 7లో

## ఈసీ అనుమతిస్తేనే డీఎస్సీ పరీక్ష..



- ఆ వాలంటీర్లను విధుల నుంచి తొలగించాం..
- ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు..
- రాష్ట్ర సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా

**విజయవాడ,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘిస్తే ఎంతటివారినైనా వదిలి పెట్టే ప్రసక్తే లేదని రాష్ట్ర మిగతా 7లో

## పిఠాపురంలో వైసిపిదే గెలుపు..

- నేను జనసేనలో కాదు..మీరే వైసిపిలో చేరండి
- అన్ని వర్గాల ప్రజల మద్దతు నాకే ఉంది
- 2009లో చిరంజీవి నాకు అవకాశం ఇచ్చారు..
- 2009 కంటే ముందు నుంచే నేను రాజకీయాల్లో ఉన్నా..
- పవన్ వ్యాఖ్యలపై వంగా గీత కౌంటర్



**పిఠాపురం, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** వైసిపి నేత వంగా గీతను జనసేనలో చేరాలంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఆమె కౌంటర్ ఇచ్చారు. తను కూడా మిగతా 7లో

## వాస్తవాలు మాట్లాడాలి



- పెద్దిరెడ్డి నోరు అదుపులో పెట్టుకో..
- పుంగనూరులో పెద్దిరెడ్డి ఓటమి ఖాయం
- టిడిపి నేత అచ్చెన్నాయుడు వార్నింగ్

**అమరావతి, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** టీడీపీ అధినేత చంద్రబాబును రాజకీయ వికలాంగుడంటూ ప్రభుత్వ సలహాదారు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలపై మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అందమే ఆనందం!

“అందమే ఆనందం.. ఆనందమే జీవిత మకరందం.. “ అని ఎప్పుడో 70 ఏళ్ళ క్రితం సముద్రాల రామానుజాచార్య ఓ పాట రాశారు.ఆ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచి, ఆలపించారు ఘంటసాల.ఇది 1973లో వచ్చిన'బతుకుతెరువు' సినిమాలోనిది.పాట చివర్లో "జీవితమే ఒక నాటకరంగం" అంటారు.నాటకం వంటి జీవితంలో ప్రతి మనిషికి ఏదో రోజు తెరపడుతుంది. అది తప్పదు. పుట్టినప్పటి నుంచి పోయేంత వరకూ సాగే బతుకు నడుమ ఆనందాన్ని పోగుచేసుకొని అనుభవిస్తేనే ఆనందం. లేకపోతే,అంతా అయోమయం, విషాదం.ఈ జీవనసారాన్ని మన మహర్షులు,మహర్షుల వంటి మహాకవులు,మహనీయులు, మాననీయ మూర్తులు తెలుసుకున్నారు, మనసారా అనుభవించారు, ఆచరించండనిమనకు అనేక రూపాల్లో,మార్గాల్లోచెప్పారు. ఇంత సుదీర్ఘ వ్యాఖ్యానం ఇప్పుడు ఎందుకంటే? ఈరోజు ( మార్చి,20) ‘ అంతర్జాతీయ ఆనంద దినోత్సవం’.మనుషులంతా సంతోషంగా ఉండండి,అది అందరికీ పంచండి,అది ఎక్కడుందో వెతికి పట్టుకోండి, పట్టుకొని వదలకండి… అంటూఐక్యరాజ్య సమితి అంటోంది.సుమారు ఓ పుష్కరం క్రితం(2013) తొలిసారిగా, సమితిలోని సభ్యదేశాలన్నీ ఈ వేడుకను జరుపుకున్నాయి. అప్పటి నుంచిప్రతి ఏడూ జరుపుకుంటున్నాయి.నిన్న బుధవారం నాడు అందరం జరుపుకున్నాం, కానీ,అందరికీ ఈ ఉత్సవం గురించి పెద్దగా అవగాహన లేదు.ఆ స్థాయిలో ప్రచారం జరగలేదు.మనదేశంలో ఎన్నికల వేడి మొదలైన నేపథ్యంలో,మనం ఈ ఆనంద సంబరాన్ని సంపూర్ణంగా అనుభవించలేకపోయాం.ఈ అంతర్జాతీయ ఆనంద దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడూ కొన్ని నివేదికలు అందుతూ వుంటాయి. ఏ ఏ దేశాలలో సంతోష, ఆనందాల స్థాయి ఎట్లా వుందని కొలుస్తారు. ఆ కొలతలకు కొన్ని నియమాలు పెట్టుకున్నారు.ఈ నియమాల ప్రకారం నివేదిక ద్వారా మనకు అర్థమవుతున్నదేంటంటే?మనదేశం 126 వ స్థానంలో వుంది.మనకంటే ఎంతో పేద దేశాలు ముందు వరుసలో వున్నాయి.మన పొరుగు దేశాలైన చైనా, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్మనకంటే ఆనందంగా వున్నాయి.మొత్తం దేశాలలో ఫిన్ ల్యాండ్ అందరికంటే ఆనందమైన దేశంగా మొదటి స్థానంలో నిలిచింది.దాదాపు ఏడేళ్ల నుంచి ఫిన్ ల్యాండ్తన అగ్రతను కాపాడుకుంటూ వస్తోంది. 60 వ ర్యాంక్ తో మనకంటే చైనా చాలా ఆనందంగా ఉన్నట్లు ఈ నివేదిక చెబుతోంది.క్షేత్రస్థాయిలో, నిజజీవితంలో వాస్తవాలు మనకు పూర్తిగా తెలియదు కానీ, ఐక్యరాజ్య సమితిఆమోదం తెలిపిన సంస్థ చెప్పే నివేదికలో మాత్రం విషయాలు అలాగే వున్నాయి.ప్రపంచమానవాళికి శాంతిని, ఆనందమయ జీవితాన్ని చాటి చెప్పామని చెప్పుకుంటున్నమన దేశం ఈ సూచీలో వెనుకబడి పోవడం వివిధ ఆలోచనలను రేకెత్తిస్తోంది.అంతర్ముఖంగా మళ్ళీ అలోచించుకోవాల్సిన అవశ్యకతనుగుర్తుచేస్తోంది. ఏది ఆలోచిస్తే, ఏది చేస్తే, ఏది చూస్తే ఆనందం కలుగుతుందో? అవన్నీ మన మహర్షులు మనకు ఎన్నడో చెప్పేశారు. భగవద్గీత నుంచి సంగీతం వరకూ, ధ్యానం నుంచియోగాభ్యాసం వరకూ,మౌనం నుంచి ఆధ్యాత్మిక సాధన వరకూ, శాంతి నుంచి స్థితప్రజ్ఞత వరకూ మనకు బోధించారు.వాటిని కొందరు ఆచరించారు,కొందరు ఆచరించే ప్రయత్నం చేస్తూనే వున్నారు. కొందరు ఇవ్వేమీ తెలియకుండానే సహజంగా ప్రవర్తిస్తూ వస్తున్నారు.మొత్తంగా చూస్తే ఎక్కువమంది ఆనందంగా లేరు. అసంతృప్తితో అలమటిస్తున్నారు, అయోమయంలో వున్నారు.ఐక్యరాజ్య సమితి పెట్టిన నియమాలను ఒకసారి వీక్షిద్దాం.ఆత్మతృప్తి, జీవనకాలం (లైఫ్ స్పాన్), సామాజిక మద్దతు,తలసరి ఆదాయం, దాతృత్వం,స్వేచ్ఛ, అవినీతి మొదలైన వాటిల్లోఆ యా దేశాలు, ఆ యా దేశ ప్రజలు ఎలా వున్నారన్నది ప్రాతిపదికగాదేశాలకు ర్యాంకులను కేటాయించారు. అగ్రరాజ్యం అమెరికా, జర్మనీ వంటి దేశాలలో కూడా సంతోషం సన్నగిల్లుతోందనిఈ నివేదిక చెబుతోంది.ఒక్కమాటలో చెప్పాలంటే చిన్న దేశాలే ఎక్కువ ఆనందంగా వున్నాయి. “ చిన్న కుటుంబం - చింతలులేని కుటుంబం “అన్న పాత సామెత గుర్తుకువస్తోంది. అనందాన్ని అనుభవించేవారి వయసుల్లోనూఒక్కొక్క దేశంలో ఒక్కొక్క తీరు నడుస్తోంది.పెద్ద వయస్సు వారికంటేచిన్నవాళ్లే ఆనందంగా ఉన్నారనినివేదికలు చెబుతున్నా,అన్నిచోట్లా అట్లా లేదు.ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ వంటి దేశాల్లో యువత కంటే పెద్దలే ఎక్కువ ఆనందంగా వున్నారు.ఐరోపా వాసుల్లో ఆనందం కాస్త పెరుగుతున్నట్లు, పశ్చిమ యూరప్ లో అందరూ సమానమైన సంతోషకర వాతావరణంలో వున్నారని తెలుస్తోంది.ఒక్క ఐరోపా దేశాల్లో తప్ప మిగిలిన అన్ని దేశాలలోనూ ఆనందంలో అసమానతలు పెరిగిపోతూ ఉండడం బాధాకరం. అందులోమనదేశం కూడా వుండడం ఇంకా బాధాకరం. అందరి కంటే అత్యంత ఆనందంగా వున్న ఫిన్ ల్యాండ్ ప్రజలను గమనిస్తే వారి లక్షణాలు,ఆలోచనలు ఆనందాన్ని కలిగిస్తున్నాయి, స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ప్రకృతితోఎక్కువ మమేకమై ఉండడం,వృత్తిని - జీవితాన్ని సమన్వయం చేసుకుంటూ, సమతుల్యత పాటిస్తూ సాగడం, విజయంపై స్పష్టమైన అవగాహన కలిగివుండడం, అవినీతి తక్కువగా ఉండడం, ప్రభుత్వాల పట్ల ఎక్కువ విశ్వాసం కలిగి వుండడం, ఆరోగ్యం,విద్య, సంరక్షణలో ప్రభుత్వం సక్రమంగా పరిపాలన, సేవలు అందించడం మొదలైనవి ఫిన్ ల్యాండ్ వారి ఆనందమయ జీవితానికి కారకాలుగా, ప్రేరకాలుగా కనిపిస్తున్నాయి.’అంతర్జాతీయ ఆనంద దినోత్సవం’ లో ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క ఎజెండా పెట్టుకుంటున్నాం. “అనందానికి తిరిగి దగ్గర కావడం - స్థితప్రజ్ఞత కలిగే, పెరిగే సమాజాలు నిర్మించుకోవడం “ ఈ 2024 సంవత్సరానికి పెట్టుకున్నాం.ఇది సాధించడం పెద్ద కష్టమైన విషయం కాదు. ఆనందం ఎక్కడో లేదు, మనలోనే వుంది. మన ఆలోచనలలో వుంది, మన ఆచరణలో,నడవడికలో వుంది.రమణమహర్షి నుంచి రామానుజాచార్యులు ( సముద్రాల ) వరకూ,మహాత్మాగాంధీ నుంచి మార్క్ ట్వైన్ వరకూ,ఆదిశం కరాచార్యుల నుంచిఅబ్రహం లింకన్ వరకూ,లియో టాల్ స్టాయ్ నుంచి జాన్ కీట్స్ వరకూ చెప్పింది ఒక్కటే!“ఆనందంగా ఉండండి,తోటివారినిఅనందంగా ఉంచండి “.ఈ క్రమంలో మనకు బోలెడు సారస్వతం వుంది, కళలు వున్నాయి, భగవద్గీత, మహాభారత రామాయణాది కావ్యాలు, ఇతిహాసాలు, వేదవేదాంగాలుఅందించిన జ్ఞానభాండాగారం మన దేశానికి మెండుగా అండగా వుంది.పొద్దున నిద్ర లేచినప్పటి నుంచి నిద్రలోకి జారుకొనేంత వరకూఏమేమి చెయ్యాలో, ఏమేమి చెయ్యకూడదో ఆచార్యులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు చెబుతూనే వున్నారు. ఆహారం, నిద్ర,వ్యాయామ నియమాలు,శాంతి, విశ్రాంతిని ఆచరించడంమన చేతుల్లోనే వుంది.ప్రతి మనిషి కోరుకొనేది ఒక్కటే…ప్రతి క్షణం ఆనందంగా ఉండడం.అదే జీవితమకరందం.ఈ ఆనంద సూచీలో మనంఫిన్ ల్యాండ్ ను దాటి మొదటి స్థాయిని అందుకోవాలి.అందరూ అనందంగా ఉండాలనిఅనుకుందాం.

# నృత్యకళా వీరుడు,ధీరుడు

# ‘నటరాజ’ రామకృష్ణ



అసలుసిసలు ఆంధ్రుడు. పదహారణాల తెలుగువాడు. పుట్టింది ఇండోనేషియాలో. పెరిగింది మద్రాసులో. చదువుకున్నది నాగపూర్‌లో. జీవితాన్ని కళలకే అంకితం చేసిన నాట్యాచార్యులుగా గుర్తింపు పొందారు. 18వ ఏటనే ‘నటరాజ’ బిరుదు అందు కున్నారు. ఇంటిపేరు తెరమరుగై పోయింది. నటరాజు ఇంటిపేరుగా చరిత్రలో నిలిచిపోయింది. కళలకు కాణాచిగా నిలిచిపోయారు నటరాజ రామకృష్ణ.నటరాజ రామకృష్ణ 1923 మర్చి 21న జన్మించారు. తల్లి దమయంతీ దేవి. ఈమెది తెలంగాణలోని నల్గొండ జిల్లా, కొలనుపాక గ్రామం. తండ్రి రామమోహనరావు. వీరిది కోనసీమలోని తూర్పు గోదావరి జిల్లాలోని రాజోలు. లలితకళలకు నిలయమైన ఇండోనేషియాలోని ‘బాలి’ ద్వీపంలో వీరు ఉంటున్న కాలంలో రామకృష్ణ జన్మించారు. తల్లి మంచి వైణికురాలు. కాబట్టి రామకృష్ణకు సంగీతం పరిజ్ఞానం అబ్బింది. రామకృష్ణ బాల్యంలోనే ఆమె మృతి చెందింది. వారి కుటుంబం ఇండోనేషియా నుంచి మద్రాసుకు వచ్చేసింది. పదవ ఏట నుంచే నాట్యంపై మక్కువ పెంచుకున్నారు రామకృష్ణ. సంగీతం, నాట్యం రెండు కళ్ళుగా మరాయు రామకృష్ణకు. కాలక్రమంలో నాట్యమే ఆయన జీవితానికి పరమావధిగా రూపు దాల్చింది. ఆర్థిక దుస్థితి నెదుర్కొన్న వారి కుటుంబం చాలాకాలం దారిద్ర్యం అనుభవించింది. ఆ కాలంలో కూడా మక్కువ చావని రామకృష్ణ కాళ్ళకు ఎండిపోయిన తుమ్మకాయలు కట్టుకుని గజ్జెలుగా ఉపయోగించుకునేవారట. అటు తర్వాత నాగపూర్‌కి మకాం మార్చారు. సోదరుని సహాయసహకారాలతో నాట్యశాస్త్రం అభ్యసించారు. మీనాక్షి సుందరం పిళ్ళై, వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, నాయుడుపేట రాబమ్మల వద్ద నాట్యం అభ్యసించారు. కొద్దిరోజుల తర్వాత తెలుగు ప్రాంతానికి వచ్చి చిత్తూరు జిల్లాలోని శ్రీకాళహస్తిలో మకాం చేశారు. ఆయన ఎక్కడ నివాసమున్నా నాట్యకళనే నమ్ముకుని బ్రతికారు. ఆంధ్రనాట్యము, పేరిణి శివతాండవం, నవజనార్దనం లాంటి ప్రాచీన నాట్యరీతుల్ని వెలుగులోకి తెచ్చారు. రామకృష్ణ నాట్యం నేర్చుకోవటం తండ్రికి ఇష్టం వుండేది కాదట. యుక్తవయసులోనే ఆయన్ని అదృష్టం వరించింది. నాగపూర్‌లో ఆయన నాట్యం తిలకించిన మేధావులు వారికి ‘నటరాజ’ అనే బిరుదు నిచ్చారు. దానితో ఇంటిపేరు తెరమరుగై నటరాజ రామకృష్ణగా చరిత్రలో నిలిచిపోయారు. ఆ తర్వాత ఒక సినీ నటుని ఆహ్వానం మీద నెల్లూరు వెళ్ళారు. అక్కడ ‘నృత్య నికేతనం’ పేరుతో నాట్య శిక్షణాలయం ప్రారంభించారు. రెండేళ్ళ తరువాత గుంటూరుకు తరలి వచ్చారు. కాలక్రమంలో అనేక చోట్ల నివాసం వున్నారు. కాకతీయ సామ్రాజ్య కాలంలో బహుళ ప్రాచుర్యం పొందిన ‘పేరిణి శివతాండవ నృత్యం’ను పునరుద్ధరించారు. జాయపసేనాని రాసిన ‘నృత్త రత్నావళి’ గ్రంథాన్ని ఇందుకు మార్గదర్శకంగా ఎంచుకున్నారు. ప్రబంధ నాట్య సంప్రదాయానికి సంబంధించిన ‘నవజనార్దనం’ను కూడా పునరుద్ధరించారు. ఆంధ్ర నాట్యం, పేరిణి నృత్యాల పురోభివృద్ధికి విశేష కృషి సల్పారు. కాలగర్భంలో కలిసిపోయిన కళారూపాలను వెలికి తీయడమన్నా, ఆ ప్రక్రియలకు విశిష్ఠ ఖ్యాతిని ఆర్జించి పెట్టటమన్నా రామకృష్ణకు చాలా ఇష్టం. వాటిని ప్రాణప్రదంగా భావించేవారు. జానపద కళారీతులెన్నింటికో ఆయన జీవం పోసి ‘నాట్యకళా పితామహుడ’నిపించుకున్నారు. ‘ఎరుకుల కురవంజి’ నృత్యం శాస్త్రీయ నృత్యానికి ఏమాత్రం తీసిపోదని చాటిచెప్పటంతో పాటు వేదికలపై దానికి ప్రాణప్రతిష్ఠ చేశారు. తెలంగాణ ప్రాంతంలోని ‘చిందు’, యక్షగానం, శ్రీకాకుళం ప్రాంతానికి చెందిన ‘తప్పెట గుళ్ళు’, గోదావరి జిల్లాలకు చెందిన ‘వీర నాట్యం’, ‘గరగలు’, ‘దేవదాసీ నృత్యం’, రాయలసీమలోని ‘దొమ్మరి నాట్యం’, తోలుబొమ్మలాట’, ‘కొండ్రు’, ‘గురవయ్యలు’, ‘ఉరుములు’, ‘వీధి భాగవతము’ వంటి వాటి మూలాలను సేకరించి ప్రదర్శన లిప్పించేవారు. సిద్ధేంద్రయోగి సంకల్పం నుంచి జాలువారిన ‘కూచిపూడి నాట్యం’ను మరికొన్ని కొత్త ప్రక్రియలతో, మరింత అపురూప విధానాలతో ప్రదర్శించి ప్రేక్షకులను అలరింపజేశారు. కూచిపూడి నాట్యం అభ్యసించటానికి మహిళలు ఇష్టపడని రోజుల్లో తాను శిక్షణ నిచ్చి కూచిపూడి నాట్యం నేర్చుకునేలా చేశారట. రామకృష్ణ భరతనాట్యం, కూచిపూడి, శైవాగమనం, నవజనార్ధన, పారిజాతం, పేరిణి శివతాండవం, హిందుస్థానీ, ఠుమ్రీ బాణీల వంటి మరికొన్ని కళారూపాలను బాల్యంలోనే నాట్య గురువుల వద్ద అభ్యసించటం వల్ల, భవిష్యత్తుకు ఏ విధమైన ఆటంకం ఏర్పడకుండా నాట్య జీవితం ముందుకు సాగింది. శాస్త్రీయ నృత్య కళకు జానపద కళారూపాలే బీజమని విశ్వసించారు. నృత్య కళాపండితులతో చర్చించి, పరిశోధించి, తగు ఆధారాలు కనుగొని నాట్యకళామతల్లికి అర్పించారు. నాట్యంలోని వాయిద్యాలను, అభినయాలను ఐక్యత పరచే విద్య ఒకటుందని, నాట్యకళను అభ్యసించేవారికి అది వంటబట్టేలా చేయాలని ఉద్బోధించారు. ఆంధ్ర నాట్యం రెండువేల ఏళ్ల క్రితం విలసిల్లిన అద్భుత కళాప్రక్రియ. తెలుగునాట ఆలయాలలో, ఆరామాలలో, రాజాస్థానాలలో సుందరాంగులైన నర్తకీమణులు ప్రదర్శిస్తూవచ్చిన కుసుమకోమలమైన ‘లాస్య నర్తకమే’ ఆంధ్ర నాట్యం. రామకృష్ణ ఆంధ్ర దేశంలోకి అడుగుపెట్టే సరికి శాస్త్రీయ నాట్యం తెలుగునాట కొడిగట్టే స్థితిలో వుంది. అది గమనించిన రామకృష్ణ రాష్ట్రం నలుమూలలా విస్తృతంగా పర్యటించి, ఎంతోమంది వృద్ధ కళాకారులను కలుసుకుని, ఎన్నో దేవాలయాలను సందర్శించి, అనేకానేక నాట్యశాస్త్ర గ్రంథాలను క్షుణ్ణంగా పరిశీలించి, పరిశోధించి ఆంధ్ర నాట్యానికి కొత్త వెలుగులు ఆపాదించారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆంధ్ర నాట్యం లాలిత్యం, సౌకుమార్యం, సౌందర్యోపాసనలతో కూడిన కళారూపమని అభిప్రాయపడేవారు. వీర, గాంభీర్య, శౌర్య, ప్రతాపాలతో కూడిన కళారూపంగా గుర్తించి, వాటిని విడివిడిగాను, ఒకటిగాను మలచి ఆవరదించేవారు. రామకృష్ణకు దేశవిదేశాల్లో రెండు వేలకు మించి శిష్యులున్నారు. ఆయన నెలకొల్పిన ఎన్నో సంస్థలున్నాయి. వారికి ప్రశిష్యులు కూడా వుండటం విశేషం. పేరిణి శివతాండవం నృత్యాన్ని వెలుగులోకి తేవటం విశేషించదగ్గ విషయం. ప్రభుత్వం గాని, సంస్థలు గాని, విశ్వవిద్యాలయాలు గాని చేయలేని పని రామకృష్ణ చేశారు. వివిధ నాట్య కళారూపాలకు సంబంధించి వీరు రచించిన గ్రంథాలు 40కి పైగా వున్నాయి. విశ్వవిద్యాలయాల్లో నాట్య కోర్సులకు అవి పాఠ్య గ్రంథాలుగా కొనసాగుతున్నాయి. మరుగున పడిపోయిన దేవదాసీ నృత్యంపై రాజమండ్రిలో ఒక సదస్సు నిర్వహించి, వారిలో కదలిక తెచ్చారు. 500 మంది కళాకారులతో “తారామతి–ప్రేమవతి”లకు నృత్య పూజ నిర్వహించారు. 1951లో మహాదేవ గణపతి పాండ్య, రామకృష్ణ ప్రదర్శనను తిలకించి, పరవశించి ‘రామకృష్ణా’ అని సంబోధించారట. అది నిజజీవితంలో చిరస్థాయిగా, బిరుదుగా నిలిచిపోయింది. 1968లో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ‘భారత కళాప్రపూర్ణ’ బిరుదుతో సత్కరించింది. 1981లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ‘కళాప్రపూర్ణ’ పురస్కారంతో, 1984లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ‘దక్షిణ భారత నాట్యాచార్యుడు’ బిరుదుతో సత్కరించాయి. 1986లో మద్రాసులోని యల్.వి.ఆర్. ట్రస్టు ‘ఉత్తమ పరిశోధక’ పురస్కర్కమ్ అందించింది. 1991లో శ్రీరాజలక్ష్మి పురస్కారం అందుకున్నారు. రామకృష్ణ 1992లో కేంద్ర ప్రభుత్వం చేత ‘పద్మశ్రీ’ బిరుదుతో సత్కరించబడ్డారు. 1998లో తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ఠ నృత్య పురస్కారం, 1999లో కళాసాగర్ పురస్కారం అందుకొని, వివిధ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్న రామకృష్ణ దేశవిదేశాల్లో పొందిన సన్మానాలు, సత్కారాలు అనేకం. అంతటి మహనీయుడు 2011 జూన్ 7న స్వర్గస్తులయ్యారు.

దాసరి ఆళ్వారస్వామి

# మార్చి 21..ప్రపంచ తోలు బొమ్మలాట దినోత్సవం

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళారూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధానమైనది.తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించుకున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడం లోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట.ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించ వచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు.మహాభారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మ లాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మ లాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మ లాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది.చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్దానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు.తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించ డానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించుకున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలా టలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాట లు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి.రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు.ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహి స్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు.తోలు బొమ్మలాటలో సామా జిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమా జంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందు లో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొద లైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావాను గుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మో నియం, తాళాలు, తొక్కుడు బిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామా యణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటా యి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయ బారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్మవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీము నిప ట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విద ేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశా లకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్స యిల్స్, పారిస్, నగరాలకు వ్యాపించాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల

# అందాల హీరో శోభన్ బాబుకి వర్ధంతి నివాళులు



నటనకు ఆభరణం నటభూషణుడు శోభన్ బాబు. ఎంత మంది ఉన్నా , ఇప్పుడు వచ్చినా ఆ ఆరడుగుల ఆజానుబాహుడు కి సాటి ఎవరు రాలేదు, బహుశా రారేమో కూడా. స్వచ్ఛమైన మనసు ఆయన్ని ఐదు పదుల్లో కూడా అందంగానే చూపించింది.ఒకరు ఎదుగుదల కి తోడ్పడటమే తప్ప అణిచి వేయాలనే గుణం లేని మంచి నటుడు. ఆనాటి నటీమణుల్లో ఆయన తో నటించని హీరోయిన్ లేదంటే అతిశయోక్తి కాదు. ఇద్దరు హీరోయిన్ల హీరో గా ఇప్పటికీ ఆయన్నే చెప్పుకుంటారు. శారద మొదలుకుని నిన్న మొన్నటి హీరోయిన్ ప్రియా రామన్ వరకు ఆయన పక్కన నటించి కుటుంబ కథా హీరోయిన్ జాబితాలో చేరిన వారే. జయలలిత గారు, వాణిశ్రీ ఆయన కి మంచి జోడిగా పేరు తెచ్చుకుంటే, ఇంక ఈయన హీరోయిన్స్ గీతాంజలి గారు, భారతి, రాధ, విజయశాంతి నిన్నటి తరం నటులు తో జత కూడిన ప్రతి హీరోయిన్ ఆయన స్కూల్ నుంచి వచ్చినవారే. అధికంగా కుటుంబ కథా భరితమైన, ఉదాత్తమైన వ్యక్తిత్వం కలిగిన పాత్రలలో రాణించారు. తన చలన చిత్ర జీవితంలో ముఖ్యంగా ప్రేమ కథలలో అతను ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించి ఆంధ్రుల అందాల నటుడిగా తెలుగు వారి మదిలో నిలిచిపోయారు. సినీరంగంలో ఉన్నా శోభన్ బాబును క్రమశిక్షణతో కూడిన జీవితానికి ఉదాహరణగా చెప్పుకుంటారు. అతను ఎన్నడూ ఎటువంటి వ్యసనాలకు లోను కాలేదు. వయసు పైబడుతున్నపుడు కూడా హీరోగా నటించాడే తప్ప చిన్న పాత్రలు పోషించలేదు. హీరో గా ఈయనకి వయసు ఎక్కువ అనుకున్నప్పుడు ఆయనకు ఆయనే సినీ రంగం నుంచి తప్పుకున్నారు. వ్యక్తిగా శోభన్ బాబు చాలా నిరాడంబరుడు. ఎంతో డబ్బు సంపాదించినా ఎన్నడూ ఆడంబర జీవితం గడపలేదు.ఎన్నటికీ ప్రేక్షకులు మనసులో అందాల హీరోగా ఉండిపోవాలని భావించిన శోభన్ బాబు తన 59వ ఏట నటజీవితానికి స్వస్తి చెప్పాడు. 220 పైగా చిత్రాలలో నటించి 1996లో విడులయిన హలో..గురూ చిత్రంతో తన 30 ఏళ్ళ నటజీవితానికి స్వస్తి చెప్పారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఆయన అందరికీ ఆదర్శప్రాయులే.ఈరోజు తెలుగువారి అందాల కథానాయకుడు నటభూషణ్ ‘శోభన్ బాబు’ గారి వర్ధంతి సంద ర్భంగా వారిని స్మరించికుంటూ..

ఎస్.రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)

### పశ్చిమ సీటును పోతిన మహేష్‌కు

# కేటాయించాలి

**సర్వమత ప్రార్ధనలు చేసిన నగరాల సామాజికవర్గ నాయకులు**



**విజయవాడ పశ్చిమ, మార్చి 20, (ఆంధ్రపత్రిక) :** రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ సీటును జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ కు కేటాయించాలని కోరుతూ పలువురు నగరాల సామాజిక వర్గ ప్రముఖులు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. బుధవారం ఉదయం తొలుత చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిల్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), నగరాల సామాజిక వర్గ ప్రముఖులు గుజ్జారి అమర్, రాంపిళ్ళ శ్రీనివాసరావు, తమ్మిన రఘు, రాయన అరుణ్ కుమార్ ,ఈది ఎల్లారావు ,బాయన అచ్యుతరావు, నాగోతి రవి, మాకిన సత్యనారాయణ తదితరులు ఈ మేరకు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి దేవస్థానం ముంగిట కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచి మనిషి, అహర్నిశం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసే యోధుడు పోతిన మహేష్ కు పశ్చిమ టికెట్ ఇస్తే ఆయన సునాయాసంగా విజయం సాధించగలరని చెప్పారు. ఈ విషయమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని, మహేష్ కు పశ్చిమసీటు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రజా నాయకులైన పోతిన మహేష్ ఎమ్మెల్యే కావాలని నియోజకవర్గంలోని ప్రజలు ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. అనంతరం భవానిపురంలోని గాలిబ్ షాహిద్ దర్గాలో ప్రార్థనలు చేశారు .అలాగే జోజీ నగర్ వద్ద ఉన్న బాల యేసు చర్చిలో మహేష్ కు సీట్ ఇవ్వాలని కోరుతూ ప్రార్థనలు చేశారు.

### రానున్న ఎన్నికల్లో

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయం

**టిడిపి పార్లమెంటరీ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవంలో రాజు సోలంకి**



**విజయవాడ పశ్చిమ, మార్చి 20, (ఆంధ్రపత్రిక) :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించడం ఖాయమని టిడిపి ఎన్టీఆర్ జిల్లా వాణిజ్యవిభాగం అధ్యక్షులు రాజు సోలంకి అన్నారు. బుధవారం జెండా చెట్టు దగ్గర పార్లమెంటరీ ఎన్నికల కార్యాలయంనకు రాజు సోలంకి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాజు సోలంకి మాట్లాడుతు వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఇప్పటికే ప్రజలు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాగా ఈ పూజా కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గణపా రాము, 37వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పిళ్ళా సుదర్శనరావు, టిడిపి నాయకులు అల్లాడ మురళీకృష్ణ,పుప్పాల రమణ, అడ్డూరి లక్ష్మణ, పాలసురేష్, మెండి జ్యోతి, అడ్డూరి లక్ష్మి, గటసాల దుర్గ, అమరా గోపాలకృష్ణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

### 42వ డివిజన్‌లో పవన్‌కల్యాణ్‌కు

## తిరుపతి అనూష పాలాభిషేకం



విజయవాడ పశ్చిమ, మార్చి 20, (ఆంధ్రపత్రిక): పశ్చిమ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోతిన వెంకట మహేష్ ని ప్రకటించాలని కోరుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష బుధవారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతు పోతిన వెంకటమహేష్ జనసేన పార్టీ లోకి వచ్చినప్పటి నుంచి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి అండగా నిలిచిన వ్యక్తి, కుల మతాలకి అతీతంగా పని చేసిన వ్యక్తి పోతిన మహేష్ అని అన్నారు. అలాంటి మహేష్‌ను పశ్చిమ నియోజకవర్గంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని పవన్ కళ్యాణ్‌ని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మూడవరోజు 10వ తరగతి పరీక్షలు

**ఆగిరిపల్లి ,మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో 10వ తరగతి ఇంగ్లీషు పరీక్షకు 29 మంది గైరహాజరయ్యారు. పదవ తరగతి పరీక్షల చీఫ్ పుష్పలత మాట్లాడుతూ ఆగిరిపల్లి జిల్లా పరిషత్ హై స్కూలు నందు 223 గాను 10 మంది విద్యార్థులు గైర్హాజరు హాజర య్యారని, ఎస్ఎఫ్ఎస్ హైస్కూలు నందు 180 మంది విద్యార్థులు గాను



8 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఎస్వీ పబ్లిక్ స్కూల్లో 211 మంది విద్యార్థులకు గాను 11 మంది గైరిహాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేసి ఏర్పాట్లు పరిశీలించిన ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేంద్ర కుమార్

### విశ్వనాధపల్లి అద్దంకి

## నాంచారమ్మ జాతరకు ప్రతిష్ట ఏర్పాట్లు

**కోడూరు మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ వారి జాతర మహోత్సవం సమావేశంకు అన్ని శాఖల సమన్వయంతో బుధవారం జరిగినది. ఈ సమావేశంలో ఆలయం వద్ద ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ నిబంధనల గురించి, దూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు వైద్య



సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుధాకర్, కోడూరు మండలం తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి నాగరావతి, అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్త్రినాథ్, కోడూరు ఎస్సై పి. శిరీష, కోడూరు మండల ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి మరియు అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ కాగిత వెంకటరావు జయంతి సందర్భంగా నివాళి

**శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్**



**పెడన20 మార్చి (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం రూరల్ మండలంలో పెడన నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీ, బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ శంఖారావం కార్యక్రమంలో భాగంగా చేవేంద్ర గ్రామంలో స్వర్గీయ కాగిత వెంకటరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనమైన నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టడం జరిగింది టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు, కార్యకర్తలు... ఈ సందర్భంగా చేవేంద్రగ్రామంలో ఇంటింటికి వెళ్లి శంఖారావం మేనిఫెస్టోను పూర్తిగా వివరించి రేపు రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ మేనిఫెస్టోను ప్రజలకు పూర్తిగా అందేలాగా ,,అభివృద్ధి పథంలో ఈ రాష్ట్రాన్ని నడిపించేలాగా కృషి చేస్తారని కాగిత కృష్ణ ప్రసాదు అన్నారు.. ఈ సందర్భంగా ప్రజలకుకాగిత వివరిస్తూ రేపు రానున్న రోజుల్లో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా ఈ రాష్ట్ర స్థితిగతులు మారాలన్న జనసేన టిడిపి బిజెపి పార్టీల నాయకత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అవ్వాలని, అలాగే పెడన నియోజకవర్గంలో శాసనసభ్యునిగా నన్ను మీరు అత్యధిక మెజార్టీతో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అలాగే ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు మీరందరూ తప్పక జనసేన టిడిపి బిజెపి పార్టీలు బలపరిచిన నన్ను మీరు గెలిపించాలి అని కాగిత కృష్ణ ప్రసాద్ డోర్ టు డోర్ తిరిగి వివరించడం జరిగింది ..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్ మండల పార్టీ అధ్యక్షులు చెలపాటి వీరప్రసాద్, పెడన జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్ చేవేంద్ర పార్టీ అధ్యక్షులు పైడేశ్వరావు , మండల ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాదు తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

### ముఖ్యమంత్రి జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## మాజీ ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు

**మైలవరం, మార్చి 20: (ఆంధ్రపత్రిక) :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం రాత్రి తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మైలవరం మాజీ శాసన సభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు, ఆయన తనయుడు వైఎస్ఆర్సిపి యువ నాయకుడు జ్యేష్ఠ శ్రీనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు జగన్‌కు పుష్పగుచ్ఛం అందించి ధుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి మధ్య మైలవరం నియోజకవర్గ రాజకీయ పరిణా



మాలపై కొద్దిసేపు చర్చ జరిగింది. మైలవరం నియోజ కవర్గంలో బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన సర్నాల తిరుపతిరావును అభ్యర్థిగా ఎంపిక చేయడం జరిగిందని, అతని గెలుపునకు కృషి చేయాలని అతనిని అసెంబ్లీకి పంపించాలని జగన్ సూచించినట్లు జ్యేష్ఠ రమేష్ బాబు మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా మైలవరం తో పాటు రాష్ట్రంలో ఇటీవల జరిగిన, జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఇరువురి మధ్య కొద్దిసేపు చర్చ జరిగినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరుపై వివరాలు అడిగినట్లు జేష్ఠ వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ముఖ్యమంత్రి జగన్ సూచించినట్లు జేష్ఠ రమేష్ బాబు పేర్కొన్నారు.

## ఘనంగా కాగిత వెంకట్రావు 72వ జయంతి వేడుకలు

**బంటుమిల్లి 20 మార్చి (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు నాయకత్వంలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కాగిత వెంకట్రావు 72వ జయంతి



సందర్భం గా ముందుగా కాగిత వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం పేద లకు అన్నదానం చేయటం పళ్ళు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు,శ్రీరామ్ మూర్తి,సింగంశెట్టి శ్రీనివాసరావు, సన్నాళ్ల ప్రసాద్, జక్రయ్య, పులగం నాగరాజు, జానీ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## కోడూరులో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభించిన భోగాది రమాదేవి..

**కోడూరు, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగాది రమాదేవి చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు .కోడూరు మండల బిజెపి అధ్యక్షులు ఒడుగు నాగబాబు అధ్యక్షతన కొండవీటి రామకృష్ణ ఆర్టిఐ కన్వీనర్ సమక్షంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గం భోగాది రమాదేవికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పార్టీ అధినాయకులతో మాట్లాడుతున్నామని కార్యకర్తలు చెప్తున్నారు అవనిగడ్డ నియోజకవర్గానికి ఎవరిని



కూటమిలో ఎవర్ని ఏర్పాటు చేసిన వారికి మేము సహకరిస్తామని పార్టీ పెద్దలు నిర్ణయించారు ఈ కార్యక్రమంలో తుంగల మురళీకృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ దొండపాటి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి కోట సత్యనారాయణ సీనియర్ నాయకులు భూపతి సుబ్రమణ్యం కౌలు రైతుల కన్వీనర్ ఒడుగు పున్నారావు మండల కన్వీనర్ బి జె వై ఎం, కొండవీటి సుబ్రహ్మణ్యం సీనియర్ నాయకులు బచ్చు విజయలక్ష్మి అవనిగడ్డ మండల అధ్యక్షులు మొదలగు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఉప్పాల రాము సమక్షంలో

## 40 మంది టీడీపీ కార్యకర్తలు వైసీపీలో చేరిక

**కృత్తివెన్ను 20 మార్చి (ఆంధ్రపత్రిక) :** స్థానిక మండల పరిధిలోని నిడమర్రు ఎస్సీ కాలనీ, ఓర్లగొంది తిప్ప, పల్లెపాలెం గ్రామాలకు చెందిన 40 మంది టీడీపీ కార్యకర్తలు పెడన వైసీపీ అభ్యర్థి ఉప్పాల రాము సమక్షంలో బుధవారం నాడు వైసీపీ కండువాలు కప్పుకోవడం జరిగింది. బుధవారం నాడు కృత్తివెన్ను మండలం ప్రజా



దీవెన కార్యక్రమంలో పర్యటిస్తున్న సందర్భంలో ఈ 40 మంది టీడీపీ కార్యకర్తలు ఉప్పల రాము సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరినీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ వారికి వైసిపి కండువాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పాల రాము నాయకత్వానికి ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కేవలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని నమ్మి వైసీపీ లోకి రావడం జరిగింది అని చెప్పారు. వీరందరూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తమ శక్తి వంచన లేకుండా వైసీపీ పార్టీ కోసం కష్టపడి ముఖ్యమంత్రిగా మరొక్క మారు జగన్మోహన్ రెడ్డిని, పెడన ఎమ్మెల్యేగా ఉప్పాల రాముని గెలిపించిన తీరుతామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీలో చేరిన వారు రేవు నారాయణమూర్తి,రేవు మధు, రేవు కృష్ణమూర్తి, సైను మధు, రేవు బాలాజీ, రేవు విజయ్ కుమార్ జల్లా సురేష్ జల్లా శ్రీనివాస్ రేవు లక్కీ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గానికి సంబంధించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఎన్నికలలో అందరూ సమిష్టిగా కృషి చేయండి

**ఆగిరిపల్లి, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామంలో వైయస్సార్సీపి నూజివీడు శాసనసభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి గ్రామ స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ



సమావేశంలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా, ఎటువంటి విభేదాలు లేకుండా పనిచేసి వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునే విధంగా పని చేయాలంటూ కార్యకర్తలకు ,నాయకులకు నూజివీడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేక వెంకట ప్రతాప్ అప్పారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పలగాని నరసింహారావు, ఎంపీటీసీ సాధ గోపి, చిమట శ్రీనివాసరావు, రాఘవరపు రమేషు, మచ్చ హరిబాబు, పార్టీ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు

### ఆర్జీయూకేటీ - నూజివీడు, టెక్ జైట్ -24

## పోస్టర్ మరియు వెబ్సైటు ఆవిష్కరణ కార్యక్రమం



**నూజివీడు మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు లోని రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వవిద్యాలయం లో ప్రతి సంవత్సరం నిర్వహించే టెక్ జైట్ ప్రోగ్రాం ను, ఈ సంవత్సరం జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ " TECKZITE'24 " అనే పేరు తో స్టూడెంట్ డెవలప్మెంట్ అండ్ క్యాంపస్ యాక్టివిటీ సెల్ వారు నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాం ఏప్రిల్ 12 సాయంత్రం ప్రారంభోస్తవ కార్యక్రమం మరియు 13,14 తారీకుల్లో ఈవెంట్స్ జరగనున్నాయి. దీనికి సంబంధించిన వెబ్సైట్ మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, రిజిస్టర్ ప్రొఫెసర్ గోపాల్ రాజు, ఆర్జీయూకేటీ నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం చంద్రశేఖర్ చేతులు మీదుగా 20-03-2024న జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమలతో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థుల్లోని నాయకత్వపు లక్షణాలను మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.... ఇందులో విద్యార్థులను పాల్గొనేలా దేశం లోని పలు ఐఐటీ, ఎన్ ఐ టీ లకు మరియు ఇతర విశ్వవిద్యాలయాలకు, కాలేజిలకు ఆహ్వాన పత్రికలను పంపినట్లు తెలిపారు. ఈ టెక్ ఫెస్ట్ లో దాదాపు ఐదు వేల (5000) మంది పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. %ాణజాూజ% కన్వీనర్ డాక్టర్ బి.జ్యోతీలాల్ నాయక్ మాట్లాడుతూ ఇది విద్యార్థులు సాంకేతిక రంగంలో తమకు ఉన్న ప్రతిభను చూపించుకోవడానికి మరియు వారి నైపుణ్యాలను పెంచుకోడానికి ఇది ఒక మంచి వేదిక అవుతుంది అని తెలిపారు. మరియు ఈ కార్యక్రమంలో పాలుపంచుకునే లా వివిద కంపెనీలను, రీసెర్చ్ ఆర్గనైజేషన్స్ లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ టెక్ జైట్ లో రోబోటిక్స్, ప్రాజెక్ట్ ఎక్స్పో, ఇంకా వివిధ ఇంజనీరింగ్ డిపార్ట్మెంటల్ ఈవెంట్స్ కూడా నిర్వహించనున్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సుమారు 4,00,000 రూపాయిల విలువైన భాహుమతులు ఇవ్వనున్నారు. Teckzite '24 కు SDCACతో సహకరించడానికి ఆసక్తి ఉన్న సంస్థలు " teckzite@rguktn.ac.in"కు ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో యూనివర్సిటీ డీన్ శ్రావణి, కళాశాల డీన్ రత్నాకర్ , ఏవో చంద్రశేఖర్, ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీనాద్, వివిధ విభాగ ఆధిపతులు, SDCAC ఫ్యాకల్టీ కన్వేయనర్ మరియు కోర్ టీమ్, SDCAC విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం పేరుతో అభివృద్ధిని చంపేశారు

**౦ నూజివీడు టీడీపి అభ్యర్థి : కొలుసు పార్థసారది**

**నూజివీడు మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి నూజివీడు పట్టణంలోని 7,8,9 వార్డుల్లో మన ఇంటికి మన సారథి కార్యక్రమంలో భాగంగా వార్డు ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ... సంక్షేమము అభివృద్ధి అనేది ప్రభుత్వానికి రెండు కళ్ళుగా ఉండాలని కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి అనేది మచ్చుకు కూడా కనపడదని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడమే గాని పనులు చేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రావటం లేదని, ఉద్యోగస్తులకి రిటైడ్ ఉద్యోగస్తులకు మొదటి తారీకున జీతాలు ఇవ్వలేని పరిస్థితికి ప్రభుత్వ వెళ్లిపోయిందని తెలియజేశారు..నూజివీడు నియోజకవర్గానికి వరప్రదాయిని అయిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి నూజివీడు రైతాంగాన్ని ఆదుకుంటానని, ఎనిమిదో వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానని, ఏడో వార్డులో దివంగత మాజీ మంత్రివర్యులు పాలడుగు వెంకట్రావు ప్రారంభించిన ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేసి నూజివీడు క్రీడాకారులకు అంకితం చేస్తానని, 7,8 వార్డులో డ్రైనేజీ ని ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకురి దుర్గాప్రసాద్ , పట్టణ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు 7 వార్డ్ కౌన్సిలర్ యార్లగడ్డ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు ముత్యాల కామేష్, మాజీ కౌన్సిలర్ గోల్లు దుర్గాదేవి, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడీ డ్వాక్రా మహిళ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొమ్మని విజయ , మాజీ కౌన్సిలర్ దేరంగుల పద్మావతి నల్లగట్ల నాగమణి, జనసేన వీర మహిళ రామిశెట్టి తేజస్విని , ముద్రకోళ్ళ జయలక్ష్మ, ఏలూరు పార్లమెంట్ అంగన్వాడీ డ్వాక్రా మహిళ నాయకురాలు సయ్యద్ నజీమా, యార్లగడ్డ రాధాకుమారి, మాజీ కౌన్సిలర్ వేమూరి వెంకట కృష్ణ, వార్డు ప్రెసిడెంట్ చలసాని శశిధర్ సెక్రటరీ నక్క వినయ్ కుమార్ వల్లభనేని నాని ప్రెసిడెంట్ వల్లేపు శ్రీనివాసరావ, బాణావతి నాగ నావతు బాలాజి , వేముల వీరయ్,రేపని కిరణ్ నక్క రమేష్, గారపాటి సాయి , తుమ్మటి చైతన్య, తిప్పి శెట్టి బాబి బరోతు శేషు పర్వతనేని వెంకట కృష్ణ , టిడిపి నాయకులు అన్నే నాని, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తలపండి రాజశేఖర్ కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మండా శ్రీనివాసరావు ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు కోడూరి విజయ్ , నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా , మాజీ తెలుగు రైతు అధ్యక్షులు అక్కినేని చందు , నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు



గోగినేని మధు కిరణ్ , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చలసాని గోపాలకృష్ణ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమల శెట్టి ప్రదీప్ కుమార్ , పెంద్ర దుర్గారావు కండోజి, రాయి రంగారావు , తురకా మాణిక్యాలరావు ముళ్ళపూడి రామారావు , బొడ్డు రాజు, నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ ఇంచార్జ నాని , ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు తుమ్మల ఆదినారాయణ దేవినేని కిషోర్ ,పర్వతనెని సాయి కృష్ణ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం

# వార్షికోత్సవ వేడుకలు



**విజయవాడ రూరల్,మార్చ్ 20, ఆంధ్రప్రతిక:** విజయవాడ రూరల్ మం డలం కొత్తూరు తాడేపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తూరులో వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఏడో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సమరసత సేవా ఫౌండేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం సంయుక్తంగా నిర్మించిన ఈ ఆలయం లో ఏటా వార్షికోత్సవ వేడులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకు కొత్తూరు తాడేపల్లి సర్పంచ్ ఉయ్యూరు గోపాలరావు, మాజీ ఉప సర్పంచ్ దొంతగాని వెంకటేశ్వరరావు, గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ధూళిపాళ్ల రమేష్ ముఖ్య అతిధులుగా హాజరై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వార్షికోత్సవ వేడుకలలో భాగంగానే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు భద్రి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలలో ఈవీఈ సంస్థ చైర్మన్ ఈడా వేదాద్రితోపాటు వంకదారు సత్యదుర్గ వెంకటేశ్వరరావు, గోళ్ల సాయికుమార్ దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కాగా, ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈవీఈ సంస్థ చైర్మన్ ఈడా వేదాద్రి అమ్మవార్లకు రూ.50 వేల విలువైన మంగళసూత్రాలను ప్రత్యేకంగా తయారు చేయించి బహుకరించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భద్రి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు పోతురాజు శేఖర్, కోశాధికారి పోతురాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల టిడిపి వైసిపి పాలనలో రాష్ట్రం తిరోగమనం..!

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ



**మచిలీపట్నం, మార్చి 20, ఆంధ్రప్రతిక:** పదేళ్లలో టిడిపి వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రం తిరోగమన బాట పట్టిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొలను కొండ శివాజీ అన్నారు. బుధవారం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం నందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ గత పదేళ్లలో తెలుగుదేశం వైసీపీ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందని రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టి.డి.పి. హయాంలో ఐదేళ్లు, బిజెపితో జట్టు కట్టి కేంద్ర మంత్రి పదవులు అనుభ వించి రాష్ట్రానికి ఏమాత్రం న్యాయం చేయలేదని ప్రత్యేక హోదా ఊసే లేదని ఇప్పటి వైసీపీ ప్రభుత్వానికి మెజారిటీ ఎంపీలు ఉన్నా ప్రత్యేక హోదా గాని, పోలవరం గాని, రాజధాని నిర్మాణానికి గాని, ఉత్తరాంధ్ర జిల్లాలకు, వెనుకబడిన బుందే ల?ండ్ తరహా ప్యాకేజీ కానీ, కడప ఉక్కు గాని, అడగలేకపోయారని అన్నారు. విశాఖ ఉక్కును ఆపలేక పోయారని మండిపడ్డారు. సి ఏ ఏ ఎన్ ఆర్ సి తరహా ముస్లిం మైనార్టీల వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకొస్తే ఆ బిల్లులను తెలుగుదేశం వైసిపి పోటీపడి మద్దతు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మణి పూర్లో క్రిస్టియన్ మైనార్టీలపై దాడులు జరుగుతున్నా కనీసం ఆపమని కూడా జగన్మోహన్ రెడ్డి అడగ లేకపోయారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిక్షణం పేద ప్రజల గుండెచప్పుడుగా ఉన్నారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఏ కష్టం వచ్చినా అడ్డంగా నిలబడే వారని, కానీ వారి వారసత్వం పేరు చెప్పుకొని జగన్మోహన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అసలైన వారసులు షర్మిల రెడ్డి అని అన్నారు. సి ఏ ఏ ఎన్ ఆర్ సి తదితర ముస్లిం వ్యతిరేక బిల్లులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిలబడలేకపోయిందన్నారు. వైయస్సార్ నిజమైన వారసురాలు వైయస్ ఆశయ సాధన కోసం పరితపించే నాయకురాలు వైయస్ షర్మిల అని అన్నా రు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో గాని దేశంలో గాని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కరువయ్యారని అది ఓటమికి సంకేతమని అన్నారు .రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రత్యేక హోదా, పది లక్షల కోట్ల విలువైన లబ్ధి మన రాష్ట్రానికి ప్రత్య క్షంగా దొరుకుతుందని అన్ని కులాలు, మతాలు సెక్యులర్ నినాదంతో ఈ దేశంలో అనాదిగా జీవిస్తు న్నటు వంటి పరంపర కొనసాగుతుందనిఅన్నారు. మతసామరస్యం చాలా అవసరమని మన ప్రజాస్వా మ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మొన్న ఆంధ్ర రాష్ట్రానికి విచ్చేసిన ప్రధాని మోదీ పది సంవత్సరాల క్రితం తిరుమల తిరుపతి సాక్షిగా ప్రత్యేక హోదా వాగ్దానం చేసి దేవుడికి మోసం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. 10 సంవత్సరాల తర్వాత ఏ మొహం పెట్టుకొని ఏపీకి వచ్చారని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ మతీన్, జిల్లా అధికార ప్రతినిధి దీపిక, జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచలి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గం రజియా సుల్తానా, పేరిశెట్టి నాగరాజు, చిలుకోటి ప్రసాద్, మహమ్మద్ ఆరిఫ్ గౌస్ మొహయుద్దీన్, హైదర్ అఖ్తర్ నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హౌసింగ్ దరఖాస్తులు భద్రంగా ఉన్నాయి

**మచిలీపట్నం, మార్చ్ 20, ఆంధ్రప్రతిక:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఫైల్, దరఖాస్తులు డిఐపిఆర్ఓ కార్యాలయంలో భద్రంగా ఉన్నాయని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు."చెత్త బుట్టలో పాత్రికేయుల ఇళ్ల స్థలాల ఫైలు మినిట్స్ పత్రాలు" అంటూ బుధవారం వార్త పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి ఆయన వివరణ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 535, రెవిన్యూ (ల్యాండ్స్ -1) శాఖ తేదీ 2023 నవంబర్ 11వ తేదీ జారీ చేసిందన్నారు. దీని అమలుకు జిల్లా కలెక్టర్ వారు జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేశారని, ఈ కమిటీ తొలి సమావేశం ఫిబ్రవరి 17వ తేదీన కలెక్టరేట్లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశం మినిట్స్ జిల్లా కలెక్టర్ వారి ఆమోదం కూడా పొందడం జరిగిందన్నారు. ఈ ఫైల్స్ కార్యాలయంలో భద్రంగా ఉన్నాయన్నారు. ఈ సమావేశమునకు హాజరైన కమిటీ సభ్యుల హాజరు మినిట్స్ రిజిస్టర్ లో నమోదు చేయడం జరిగిందని, ఈ రిజిస్టర్ మాత్రమే కార్యాలయంలో కనిపించకపోవడంతో దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగిందన్నారు. కమిటీ సభ్యుల హాజరు సంతకాలు తప్ప ఇతరత్రా ఎలాంటి మినిట్స్(తీర్మానాలు) ఈ రిజిస్టర్ లో నమోదు కాబడలేదని, ఇవి ఫైల్ లోనే ఉన్నాయని తెలిపారు. జర్నలిస్టుల ఆన్లైన్ హౌసింగ్ దరఖాస్తులు సంబంధిత వెబ్సైట్ ఆన్లైన్ లో భద్రంగా ఉన్నాయని, జర్నలిస్టుల నుండి ఆన్లైన్ దరఖాస్తుల ప్రింట్ 2 ప్రతులు సేకరించి, ఒక ప్రతి సంబంధిత ఆర్డీవోలకు పంపగా, 2వ ప్రతి దరఖాస్తులు ఈ కార్యాలయంలో భద్రంగా ఉంచడం జరిగిందని తెలిపారు.

పంట దిగుబడి పెంచేందుకు

## ఏఆర్సీ ఫార్మ్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్




**విజయవాడ,మార్చ్ 20, ఆంధ్రప్రతిక:** ప్రముఖ వ్యవసాయ శాస్త్రాల సంస్థ ఎఫ్ఎంసీ ఇండియా రైతులకు పంట దిగుబడి పెంచడంతో పాటు, అన్ని విధాలా సహాయం చేసేందుకు తమ వినూత్న ఖచ్చితత్వ వ్యవసాయ ప్లాట్‌ఫారమ్ ఏఆర్సీ ఫార్మ్ ఇంటెలిజెన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఎఫ్ఎంసీ ఇండియా ప్రాంతీయ అధ్యక్షులు రవి అన్నవరపు మాట్లాడుతూ ఈ కొత్త యాప్ ద్వారా రైతులు, సలహాదారులు ఛానెల్ భాగస్వాముల కోసం తెలివైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. రియల్ టైమ్ డేటా ఊహా జనిత నమూనాను కలపడం ద్వారా ఏఆర్సీ టీం ఫార్మ్ ఇంటెలిజెన్స్ రైతులకు క్షేత్రస్థాయి పరిస్థితులు చీడ పీడల ఒత్తిడిని పర్యవేక్షించడంలో సహాయపడుతుం దన్నారు. రైతులు దిగుబడిని మెరుగు పరుచుకోవడానికి పెట్టుబడిపై అధిక రాబడిని సాధించడానికి సిఫార్సు చేయబడిన పంట సంరక్షణ ఉత్పత్తుల యొక్క ఖచ్చితమైన వినియోగాన్ని నిర్ధారించు కోవచ్చునన్నారు. నేటి సంక్లిష్టమైన రోజు రోజుకి పెరుగుతున్న వ్యవసాయ సమస్యలను అధిగమించే సమయంలో రైతులు క్షేత్ర స్థాయిలో ప్రతిరోజూ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఏఆర్సి టిఎం ఫార్మ్ ఇంటెలిజెన్స్, రైతులకు వన్ స్టాప్ సొల్యూషన్, మరింత ప్రభావవంతమైన సమర్థవంతమైన పంట సంరక్షణ కోసం రియల్ టైమ్ క్షేత్రస్థాయి పరిజ్ఞానం ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడంలో వారికి మద్దతు ఇస్తుందన్నారు. తద్వారా వారికి మెరుగైన ఖచ్చితత్వం, ఉత్పాదకత లాభదాయకతను అందిస్తుందని . రైతులు గణనీయమైన ప్రయోజనాన్ని పొందుతారని చెప్పారు.

పునః నిర్మాణం జరుపుకున్న

# కోదండ రామాలయం..!





**మచిలీపట్నం, మార్చ్ 20, ఆంధ్రప్రతిక:** స్థానికచమ్మనగిరిపేటలో పునః నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో బుధవారం శ్రీ హనుమత్ సీతా లక్ష్మణ పరివార సమేత శ్రీ కోదండ రాముని విగ్రహాలను ప్రతిష్ట చేశారు. ఆగమ శాస్త్ర ప్రకారం రుత్వికులు పూజలు జరిపి శాస్త్రోక్తంగా విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. అనంతరం శ్రీరాముని శాంతి కల్యాణం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ మరకాని సమతా కీర్తి, బందరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, పల్లపోతు సుబ్రహ్మణ్యం, సూరత్ శ్రీనివాస్, వందంశెట్టి రాము, మాటూరు పూర్ణచంద్, మరకాని పరబ్రహ్మం పట్టణ ప్రముఖులు కళ్యాణాన్ని సందర్శించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మధ్యాహ్నం భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరై ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా

## భుజంగేశ్వర దేవాలయ పునఃప్రతిష్ట





**మచిలీపట్నం, మార్చి 20, ఆంధ్ర పత్రిక:** స్థానిక కొజ్జల్లి పేటలో భుజంగేశ్వర స్వామి ఆలయ పున ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూర్తిగా కొండరాయితో మరకత లింగాన్ని అత్యద్భుతంగా ప్రతిష్టించారు. రుత్వికుల హర హర శంభో, ఓం నమశ్శివాయ మంత్రస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేలాదిగా భక్తులు తరలివచ్చి శివయ్యను దర్శించుకున్నారు. బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య ( నాని) కార్పొరేటర్ సుబ్బన్న, సుబ్రహ్మణ్యం, తదితరులు ఆలయాన్ని సందర్శించి విగ్రహా లను చూసి మంత్రముగ్ధులయ్యారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నందుకు ఆలయ నిర్వాహకుల్ని అభినందించారు.

జనరిక్ మందులపై

## ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని వినియోగించుకోండి



**ఆగిరిపల్లి,మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** ఆగిరిపల్లి గ్రామంలో ఈరోజు నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి గ్రామంలో స్టేట్ బ్యాంక్ ప్రక్కన జనరిక్ మందుల షాపును ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరిక్ మందుల మీద ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని ,ఒకటి రెండు రోజులు వాడే మందు బిళ్ళలు అయితే బ్రాండెడ్ వాడాలని, నెలలు తరబడి వాడే వాళ్లు ప్రతి ఒక్కరు డాక్టర్లను సంప్రదించి జనరిక్ మందు బిళ్ళలు వాడినచో ధనము ఎంతో ఆదవుతుందని, ఈ జనరిక్ మందు బిళ్ళలు బ్రాండెడ్ మందు బిళ్ళలు తయారీదారులు ఒకరేనని దానిలో ఉంటే ఔషధం కూడా ఒకటేనని, జనరిక్ మందు బిళ్ళలు వచ్చి షుమారు 20 సంవత్సరములు అయినా కూడా ప్రజలు వాటి మీద అవగాహన కల్పించుకోవడంలేదని ,వాటిని సరిగా ఆదరించుకోవటం లేదని, ఈ రోజున సగటు జీవి ప్రతి ఒక్కరికి షుగరు ,బిపి, థైరాయిడ్, నిద్రలేమి, మానసిక ఒత్తిడి ఇటువంటి రుగ్మతలు ఉంటున్నాయని వాటికి మెడికల్ బిల్లులు విపరీతంగా ఖర్చవుతున్నాయని అందువల్ల ప్రజలు ప్రతి ఒక్కరూ జనరిక్ మందుల పట్ల అవగాహన పెంచుకొని వాటిని ఆదరించవలసిందిగా తెలిపారు. ఆయుష్ మెడి నీడ్స్ యజమాని నాగేంద్ర వరప్రసాద్ మాట్లాడుతూ జనరిక్ మందుల (ఎమ్మార్పీ) మీద 40 టు 80 పర్సంటేజీ ఇస్తున్నామని కనుక అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు .ఈ ప్రారంభోత్సవములో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు పలగాని నరసింహారావు, మచ్చ హరిబాబు, ఆగిరిపల్లి టౌన్ ప్రెసిడెంట్ చిమట శ్రీను, సాదం గోపీనాథ్ ,వాకా సఖేశ్వరరావు, రాఘవరపు రమేష్, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అమ్మ డిజిటల్ స్టిక్కరింగ్ వర్క్ రాము ఇక లేరు..



**బంటుమిల్లి,మార్చి 20 ఆంధ్ర పత్రిక:** వివరాల్లోకి వెళితే మృతుడి సోదరుడు వల్లభ నాగరాజు ఇచ్చిన సమాచారం ప్రకారం బంటుమిల్లి మండలం చౌరంపూడి గ్రామానికి చెందిన వల్లభ రాంబాబు( రాము) అనే వ్యక్తి బంటుమిల్లిలో అమ్మ డిజిటల్ స్టిక్కరింగ్ వర్క్ చేస్తూ ఉండేవాడు. వర్క్ లో భాగంగా ఫిబ్రవరి 17వ తారీకు పశ్చిమ గోదావరి జిల్లా నాగిడి పాలెం పెయింటింగ్ వర్క్ లో భాగంగా ఆర్ట్ వర్క్ కనకదుర్గ అమ్మవారి కి పెయింటింగ్ వర్క్ ముగించుకొని తిరిగి స్వగ్రామం వస్తూ ఉండంగా నాగిడిపాలెం వద్ద బండ రాళ్లగుట్టను బైక్ ఢీకొనడంతో తలకు బలమైన గాయం అయ్యి భీమవరం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో 11 రోజులు చికిత్స తర్వాత మెరుగైన చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు . అప్పటనుండి కోమాలో ఉండగా 20 /3/24 ఉదయం ఎనిమిది గంటలకు తుది శ్వాస విడిచాడు. రాంబాబుకి భార్యతో పాటు ఒక పాప ఒక బాబు ఉన్నారు అందరితో సరదాగా గడిపే వ్యక్తి లేడు అని తెలిసేసరికి గ్రామంలో విషాద సాయిలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కూడా శోకసముద్రంలో మునిగిపోయారు బంటుమిల్లిలో బైక్ మెకానికల్ రంగంలో పేరు ఉన్న వ్యక్తి కావడంతో మెకానిక్ రంగం వారు దిగ్భ్రాంతికి గురయ్యారు.

పొరపాటున అల్తాఫ్ రజా పేరు

## ప్రచురితమైనందుకు చింతిస్తున్నాను



**విజయవాడ, మార్చి 20( ఆంధ్ర పత్రిక):** ముజా వారుల కమిటీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలంటూ ఈ నెల 16వ తేదీన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ అధ్యక్షుని పేరు సయ్యద్ అల్తాఫ్ అని తాను ప్రస్తావిస్తే వార్తా పత్రికలలో పొరపాటుగా అల్తాఫ్ రజా అని ప్రచురితమైందని ముజావారుల కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ అన్సారీ తెలిపారు. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మా కమిటీతో సంబంధంలేని అల్తాఫ్ రజా పేరు ప్రచురితమవ్వడం బాధాకర మని అందుకు చింతిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉపవాస దినములు జరుగుతున్న నేపధ్యంలో సమస్యను రంజాన్ పండుగ తరువాత సభ్యులందరూ సమావేశమై శాంతియుతం గా పరిష్కరించుకుందామని తమ కమిటీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అల్తాఫ్(న్యాయవాది, వించిపేట, విజయవాడ) చెప్పడం సంతోషదాయకమని అన్సారీ తెలిపారు.

## శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ట పూజ



**కలిదిండి, మార్చి 20( ఆంధ్ర పత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం, భాస్కర్ రావు పేట గ్రామంలో శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో మాజీ మంత్రివ ర్యులు డాక్టర్ కాంబినేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు కామినేని శ్రీని వాస్ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

తక్కువ కాంతిలో ఫొటోగ్రఫీ ప్రమాణాలతో..

# రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ

**- రూ. 18,999 నుంచి ప్రారంభం**

**విజయవాడ, మార్చి 20, 2023:** రియల్ మీ అనేది భారత దేశంలో అత్యంత నమ్మదగ్గ స్మార్ట్ఫోన్. ఇది రియల్ మీ నార్జో అనేది ఒక స్టైలిష్ స్మార్ట్ఫోన్. అది మెరుగైన వినియోగదారుని అనుభవాన్ని ఇస్తుంది. భారత దేశంలో 16 మిలియన్ల వరకు పెరుగుతున్న వినియోగదారులను కలిగి ఉన్న రియల్ మీ నార్జో తరువాత తరం స్మార్ట్ఫోన్‌లను సూచిస్తుంది. ఈ పరికరాలు మెరుగైన టెక్నాలజీ ప్రీమియం ఫీచర్స్ తో వినియోగదారుల వ్యక్తిగత అభిప్రాయాన్ని తెలియజేస్తూ కర్వ్ లో ముందు ఉండడానికి వినియోగదారులకి సహాయం చేస్తుంది. కొత్త రియల్ మీ నార్జో 70 ప్రో 5జీ తక్కువ కాంతి లో కూడా ఫోటోలు తియ్యగలిగే ప్రమాణాలను కలిగి ఉంది. ఇది రియల్ మీ ఆధునీకరణ, గొప్పతనాన్ని మరింత మెరుగైన విధంగా చేస్తుంది. రియల్ మీ లైన్ అప్ ద్వారా నార్జో ను మెరుగైన విధంగా తీసుకొని వస్తూ వినియోగదారులకి మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని ప్రణాళికా బద్ధంగా నిర్ణయించుకున్నాయి. రియల్ మీ యొక్క నార్జో యమజాన్ డాట్ ఇన్ వెబ్సైట్ లో అందుబాటులో ఉంటుంది మరియు అది తన వినియోగదారులకి మెరుగైన టెక్నాలజీను తేవాలి అని నిబద్ధత తో ఉంది. రియల్ మీ యొక్క రెండు ప్లాట్ఫారంల యొక్క ఆలోచన తో రియల్ మీ మార్చ్ 2023 లో యమజాన్ ఆన్లైన్ స్టోర్‌ను ప్రవేశ పెట్టింది. స్మార్ట్ఫోన్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రియల్ మీ మెరుగైన ఫీచర్స్ తో శక్తివంతమైన నార్జో 70 ప్రో 5 జి ను ప్రవేశ పెట్టింది. అద్భుతమైన, బ్లర్ లేని ఫోటోలను తియ్యడానికి ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్( ఓ ఐ ఎస్) తో భారత దేశపు మొదటి 50 కెమెరా అయిన ఐ ఎం ఎక్స్ 890 ను తయారు చేసింది.ఈ స్మార్ట్ఫోన్ యొక్క చూపు హోరియాజన గ్లాస్ డిజైన్ వల్ల మరియు 120 అల్ట్రా స్మూత్ ఏమోలెడ్ డిస్ప్లే వల్ల మెరుగు అవుతుంది. ఇది విభిన్నమైన రంగులని నలుపు రంగును అందిస్తుంది. మీడియా టెక్ డిమెన్సిటీ 7050 5 జి చిప్ సెట్ వారి పరికరం బాగా పని చేస్తుంది మరియు వేగవంతమైన ఇంటర్నెట్ కోసం 5 జి ని జోడిస్తుంది. విభాగంలో మొదటి రియల్ మీ నార్జో 70 ప్రో స్క్రీన్‌ని ముట్టుకోకుండా ఎలాంటి చార్యలనైనా ఎయిర్



గెస్చర్స్ ద్వారా నియంత్రిస్తుంది. ఎక్కువ వాడినప్పుడు మెరుగైన పనితీరు కోసం అది వేడిని విదుయాల చేసే 3 డి వి సి కూలింగ్ సిస్టమ్ తో వస్తుంది. ఈ స్మార్ట్ఫోన్ 5000 పెద్ద బ్యాటరీ ఉంటుంది మరియు అది 67ల సూపర్ వి ఓ ఓ సి ఛార్జింగ్ టెక్నవలజీ ని మెరుగైన పవర్ పెరుగుదల కి ఉపయోగపడుతుంది. చివరగా రియల్ మీ యు ఐ 5.0 యాండ్రోయిడ్ 14 మీద సున్నితమైన వినియోగదారుని ఇంటర్ఫేస్ తో సహ కస్టమైజేషన్ ఎంపికల కోసం మరయు మెరుగైన ఫీచర్స్ కోసం వాడడానికి ఉపయోగపడుతుంది. రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి అనేది రెండు విభిన్న రంగులు అయిన గ్లాస్ గ్రీన్ మరియు గ్లాస్ గోల్డ్ రంగులలో అందుబాటులో ఉంటుంది మరియు అవి రెండు స్టోరేజ్ రకాలలో 8 128+ లో 19,999 కి మరియు 8 256 21,999 రూపాయాలకి అందుబాటులో ఉంటాయి. ఈరోజు మనం రియల్ మీ నరజో 70 ఒరో 5 జి యమజాన్. స్మార్ట్ఫోన్ పరిశ్రమ లో తక్కువ కాంతి లో సరదాగా వెళ్ళి ఉండే హక్కుని ఇస్తుంది. రియల్ మీ యొక్క నర్జో తో మేము వస్తువులని ముందుకి తోస్తున్నాము మరియు టెక్నికల్ ప్రేక్షకులకు యువటార్నికి నచ్చే వైపు తొయ్యలి అనుకుంటున్నాయి. రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి తో మనం ఎన్నడూ చూడని టెక్నాలజీ మరియు మెరుగాయియన్ ఫీచర్స్ ని వర్ణించడం ద్వారా మధ్య రెంజ్ విభాగన్నవ్ వర్ణించగళం. ఈ స్మార్ట్ఫోన్ మన స్థానాన్ని మరింత గట్టి పరిస్తుంది మరియు అది విభిన్నమైన స్మార్ట్ఫోన్స్ ట్రెండ్ ని కూడా సెట్ చేస్తుంది అని రియల్ మీ యొక్క ప్రతినిధి లాంచ్ గురించి మాట్లాడయాఉతు అన్నారు. నార్జో సిరీస్ దాని శక్తివంతమైన పనితీరు, డిజైన్ మరియు డబ్బుకు తగిన విలువ తో యమజాన్ డాట్ ఇన్ లో వినియోగదారులచే అత్యధిక రేటింగ్ పొందింది. అత్యాధునిక కెమెరా మరియు అద్భుతమైన గ్లాస్ డిజైన్‌తో సెగ్మెంట్‌లో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేయాలనే లక్ష్యంతో స్మార్ట్‌ఫోన్ నార్జో 70 ప్రోని ప్రారంభించినందుకు మొత్తం రియల్ మీ బృందానికి మేము మా అభినందనలు తెలియ జేస్తున్నాము. ఇతర ఉత్తేజకరమైన లాంచ్ ఆఫర్‌లతో పాటు గా, వినియోగదారులు క్రెడిట్ కార్డ్ అవసరం లేకుండా యమజాన్ పే లేటర్ ఎంపిక తో నార్జో 70 ప్రోలో 3 నెలల వరకు ఎలాంటి ఖర్చు లేని వాయిదాలను ఉపయోగిస్తూ నిమిషాల వ్యవధిలో అవాంత రాలు లేని తక్షణ రుణాన్ని కూడా పొందవచ్చని మేము సంతోషి స్తున్నాము.రియల్ మీ తో మా నిరంతర నిశ్చితార్థం గురించి మేము గర్విస్తున్నాము మరియు నార్జో 70 ప్రోతో పాటు, మేము మా 5 స్మార్ట్‌ఫోన్‌ల పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించాము అని యమజాన్ ఇండియా వైర్లెస్ మరియు ఇంటి వినోద్ధ డైరెక్టర్ రంజిత్ బాబు లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు. వినూత్న చిప్‌సెట్‌లను అభివృద్ధి చేయడంలో పరిశ్రమ నాయకుడిగా మీడియా టెక్ స్మార్ట్‌ఫోన్ పరిశ్రమకు అధిక-పనితీరు పరిష్కారాలను అందించడం లో బలమైన చరిత్రను కలిగి ఉంది. రియల్ మీతో మా సహకారం ద్వారా మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ద్వారా ఆధారితమైన రియల్ మీ నార్జో 70 ప్రో 5 జి ని వినియోగదారులకు అందించడానికి మేము మా సామూహిక నైపుణ్యాన్ని ఉపయోగించాము. మీడియా టెక్ డైమెన్సిటీ 7050 టి ఎస్ ఎం సి 6 అధునాతన ప్రక్రియతో రూపొందించబడింది మరియు అద్భుతమైన సి పి యు పనితీరును అందజే స్తుంది మరియు అధిక నాణ్యతను అందిస్తుంది. దాని అధు నాతన ఇమేజింగ్ కెమెరా సాంకేతికతలతో చిత్రాలు, మరియు మెడి యా టెక్ హైపర్ ఇంజన్ గేమింగ్‌తో ఆటగాళ్ళకి అందిస్తుంది అని మీడియా టెక్ మార్కెటింగ్ మరియు సంభాషణల డెప్యూటీ డైరెక్టర్ అనుజ్ సిద్ధార్థ్ లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు.

# ఎన్నికల ముందు..ఎందుకు తొందరా..

**అందలం ఎక్కిస్తాం...అడిగినంత ఇచ్చుకోండి..**

**ప్రమోషన్లు ఇస్తాం..వ్యక్తిగత వివరాలు పంపించండి..**

**ఎన్నికల కోడ్ ని బేఖాతరు చేస్తున్న ఉపాధి మరియు శిక్షణా శాఖ..**

**ఎలక్షన్ సమయంలోనూ ఉపాధి పొందుతున్న ఉపాధి శాఖ..**

**ఎన్నికల కోడ్ లోను పదోన్నతులు ఇప్పిస్తామంటూ ఉత్తర్వులు..**



**రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్ర పత్రిక):** దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నగార మోగిన సంగతి విదితమే. ఈ మేరకు భారత ఎన్నికల సంఘం మార్చి 16న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏపీలోని 175 స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు ఒకే దశలో (ఏపీ ఎన్నికలు-2024) ఎన్నికలు జరగను న్నాయి. మే 13న పోలింగ్ జరగనుండగా.. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈసీ ప్రకటన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో రాష్ట్ర మంత్రులు కూడా తమ ప్రొటోకాల్ వాహనాలను ప్రభుత్వానికి అప్పగించారు. అలాగే ఎలాంటి అధికారిక కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశం లేదు. అలాగే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రచారం చేసే అవకాశం లేదు. అదేవిధంగా ప్రభుత్వాధికారులు ఎలాంటి స్వప్రయోజనాల పనులు చేపట్టేందుకు అవకాశం లేదు. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖలో ఎలాంటి పదోన్నతులు, బదిలీలకు అవకాశం ఉండదు. కానీ రాష్ట్రంలోని ఉపాధి, శిక్షణా సంస్థ ఎన్నికల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అందరికీ పదోన్నతులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. మిమ్మల్ని అందలం ఎక్కిస్తాం... అడిగినంత ఇచ్చుకోండి...అన్న చందంగా తయారైంది.....పదోన్నతులు కల్పిస్తాం... వ్యక్తిగత వివరాలు ఇవ్వండి అంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదీ బుధవారం సాయంత్రం 5 గంటలకు జి. బాల సుబ్రమణ్యం నుంచి ఉత్తర్వు (మెమో నం. సి3/ డిపిసి / ఎంజెడి..- 1/2024., తేదీ 20-3-2024) జారీ చేశారు అసిస్టెంట్ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్. ఈ ఉత్తర్వు సారాంశం ఏంటంటే... ఆంధ్ర రాష్ట్రంలోని ఐటీఐ (పారిశ్రామిక శిక్షణా సంస్థలు)లో ప్రిన్సిపాల్ పోస్టులకు పదోన్నతి కల్పించేందుకు కొందరు అధికారుల నుంచి ఏసీఆర్ (యాన్యువల్ కాన్ఫరెన్స్ రిపోర్ట్ ) డేటా కోరగా, 2018-19 నుంచి 2022-23 వరకు ఏసీఆర్‌లు సమర్పించాల్సి ఉంటుందనీ ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి ఇలాంటి పదోన్నతులు కల్పిస్తాం మీ వివరాలు పంపించండి అనే ఉత్తర్వులు ఎన్నికలు కూడా అమలులో ఉన్నగా ఏ ప్రభుత్వ శాఖ కూడా దిగువ స్థాయి ఉద్యోగం నుండి సమాచారాన్ని తీసుకునే అవకాశం ఉండదు. అయితే ఇందుకు భిన్నంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉపాధి, శిక్షణ శాఖ అధికారులు ఇలా ఉత్తర్వులు జారీ చేయడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఉపాధి శాఖ విఫలమైనా.. ఉపాధి శాఖ అధికారులు మాత్రం మంచి ఉపాధి పొందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# మోడల్ ఈ వి ఎమ్ పనితీరును పరిశీలించిన కలెక్టర్

**రాజమహేంద్రవరం, మార్చి 20(ఆంధ్ర పత్రిక):** ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలిపారు. బుధవారము ఉదయం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సువిధా హెల్ప్ డెస్క్ , నమూనా ఈ వి ఎమ్ పనితీరును పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న కార్యకలపై సమాచారాన్ని తెలుసు కోవడం జరిగింది. తొలుత కలెక్టర్ మాధవీలత సువిధా కేంద్రానికి వొచ్చి అక్కడ రాజకీయ పార్టీలకు, పోటిలో ఉండే అభ్యర్థులకు అందచేసే సేవలు, యాప్ లో అనుమతిని ఏవిధంగా అప్లోడ్ చెయ్యాలి, అందుకు అనుగుణంగా చేస్తున్న సూచనలపై డ్యూటీలో ఉన్న సిబ్బంది నుంచీ సమాచారం తెలుసు కున్నారు. సువిధా యాప్‌లో డేటా ఎంట్రీ నమోదు చేయడం, తదుపరి దరఖాస్తు స్వీకరణ, అందచెయ్య



వలసిన ధృవ పత్రాలు, నామినేషన్లను దాఖలు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. కల క్టరేట్ లో ఏర్పాటు చేసిన నమూనా ఈ వి ఎమ్ కేంద్రాన్ని సందర్శిం చిన ఓటర్లకు, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ఎలా, ఓటు వేసిన తదుపరి వి వి ప్యాడ్‌లో ఎవరికీ ఓటు వేసామో తెలుసు కోవడం వంటి అంశాలపై అవగా హన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. ఈ వి ఎమ్ పరికరంపై మరింత ఎక్కువగా ఓటర్లకు అవగాహన కల్పించడం, ఓటింగు శాతం పెరగడం ఇటువంటి మోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు ఉన్నారు.

### ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో

# సోషల్ మీడియా ట్రోలింగ్‌లను తీవ్రంగా పరిగణిస్తాం..

**రాజమహేంద్రవరం, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచా మని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాట్సప్, మరియు ఫేస్ బుక్ గ్రూపుల్లో అడ్మిన్ యొక్క బాధ్యతలు ఒక ప్రకటనలో వివరించారు.

వాట్సప్, ఫేస్ బుక్ వంటి గ్రూప్ లో ప్రతి పోస్టుకి బాధ్యత తీసుకోవాలి. గ్రూప్ లో యాడ్ చేసే ప్రతి సబ్యుడు తప్పకుండా అడ్మిన్ కి తెలిసి ఉండాలి. అభ్యంతకర, తప్పుడు వార్త, వదంతిపై స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలి. ఎవరైనా సభ్యులు అభ్యంతకరంగా ప్రవర్తిస్తే వెంటనే గ్రూప్నుంచి తొలగించాలి. ఆ వివాదస్పద పోస్టింగ్ సంబంధించి ఆడ్మిన్ ఏంచర్యలు తీసుకోకుంటే అతడిపై పోలీసులు చర్యలు తీసుకుంటారు. అడ్మిన్ వివాదస్పద పోస్టు చేస్తే ఐటీ చట్టం. ఐపీసీ సెక్షన్ 153(ఎ) కింద శిక్ష విధిస్తారు. 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలుశిక్ష పడే అవకాశముంటుంది.

**షేర్ చేయకూడని అంశాలు...**

విద్వేషాలు రెచ్చగొట్టేవి, తప్పుడు సమాచారం, తెలియని సమాచారం, వర్గపోరుకు దారి తీసేవి, మార్ఫింగ్ చేసిన ఫోటోలు, తప్పుదారి పట్టించే సమాచారం.

ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై పలు ఈ క్రింది సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయబడును. 67 ఐటి యాక్ట్ : ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లకు పాల్పడితే ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఐ.పీ.సీ సెక్షన్ 354: ఉద్దేశపూర్వకంగా ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని వేధిస్తే నేరుగా గాని, సోషల్ మీడియా వేదికల ద్వారా గాని అదేపనిగా సంప్రదించడం, వెంట పడడం దూషించడం, అవమానించడం, వేధించడం వంటివి తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. ఈ సెక్షన్ కింద గరిష్టంగా 5 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు జరిమానా కూడా విధించబడును. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సామాన్యులను లక్ష్యంగా చేసుకొని సోషల్ మీడియా వేధింపులపై, ట్రోలింగ్ లపై పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, అసభ్యకర, రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్న వారిని ఐ.పీ అడ్రస్ ద్వారా గుర్తించి కేసు నమోదు చేస్తామని, సైబర్ బుల్లి షీట్లను తెరిచి దర్యాప్తు ముమ్మరం చేసి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# కాకాని బాబు జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్, మార్చి 20,(ఆంధ్ర పత్రిక):** సంఘసేవకులు, నిస్వార్థపరుడు, అజాత శత్రువు, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ, కాకాని ఫౌండేషన్ చైర్మన్ కాకాని బాబు జన్మదిన వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. హనుమాన్ జంక్షన్ జర్నలిస్టులు పుష్ప గుచ్చాలు అందించి నూతన శాలువాలతో సన్మానించారు. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరీ కాకాని బాబుకు పుష్ప గుచ్చం అందించి సన్మానించారు.. వై యస్ ఆర్ సి పి నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. కాకాని బాబును అభినందించిన వారిలో దెందులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన ప్రసాద్, జన సేన గన్నవరం నియోజకవర్గం సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు, మూల్పూరి సాయి కళ్యాణి, నక్కా గాంధీ , ఎం పి పి నాగేష్ , జెడ్ పి టి సి గంగా భవానీ , కొల్లి వెంకట్రావ్ సూర్య పేపర్ ఎడిటర్ కన్నిగంటి సజ్జనరావు, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, సుంకర సుభాష్ చంద్రబోస్ , భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా సెక్రటరీ శింగవరపు సత్య భాస్కర్ గణేష్ , ఓలుపల్లి రంగారావు, మూల్పూరి ప్రభుకాంత్ , అవీర్నేని శేషగిరిరావు, ఎర్రంశెట్టి రామాంజనేయులు, కొమరవల్లి కిరణ్ మూర్తి , దయాల విజయ నాయుడు , పండు నాగార్జున, వరిగంజి కిషోర్ తదితరులు శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. తెలుగు దేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు లయన్ అట్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్ననాటి స్నేహితులు పుష్ప గుచ్చాలు అందించి సత్కరిం చారు. వ్యాపారవేత్త పప్పు నవీన్ ఆధ్వర్యంలో ఆయన అనుచరులు 30 కిలోల కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా కాకాని అభిమానులు అనేకమంది ఫోన్ ల ద్వారా, ఫేస్ బుక్ ద్వారా, వాట్సప్ ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అర్ధరాత్రి సరిగ్గా 12 గంటలకు కాకాని బాబు అరుణ ల కుమారుడు వర్ధమాన సినీ నటుడు కాకాని ధర్మ అభిమానులు బాణసంచా వెలుగుల్లో 20 కిలోల కేక్ ను కట్ చేయించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో బత్తుల





**కోరుకొండ, మార్చి 20 ఆంధ్రపత్రిక :** కోరుకొండ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దివ్య కళ్యాణ్ మహోత్సవాలలో భాగంగా స్వామి వారి రథోత్సవం సందర్భంగా స్వామి వారిని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

### కోరుకొండలో భారీ వర్షం

# డ్రైనేజీ లేక షాపుల్లోకి మురుగునీరు



**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ పరిసర ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షం పడింది. మండల కేంద్రమైన కోరుకొండలో భారీ వర్షంతో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల గోక వరం రాజమండ్రి జాతీయ రహదారి కోరుకొండలో వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో షాపింగ్ కాంప్లెక్స్‌లోకి మురుగునీరు చేరుకుంది. దీంతో వర్తకులు తీవ్ర అసౌకర్యంనకు గురయ్యారు. అధికారులు జోక్యం చేసుకొని ఈ సమస్య పునరావృతం కాకుండా చూడాలని ఆ షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న వర్తకులు విజ్ఞప్తి చేశారు.

### కళ్యాణ మహోత్సవంలో

# భారీ పోలీసు బందోబస్తు

**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్స వంలో భాగంగా బుధవారం జరిగిన స్వామివారి రథోత్సవానికి స్థానిక డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో విస్తృత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అడపా నాగ మురళి, సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ కుమార్, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, రథోత్సవంనకు భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏవిధమైన సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు.

### మార్కెట్ సెంటర్ నందు

# ఎన్నికల అవగహన కార్యక్రమం



**మామిడి కుదురు, మార్చి 20(ఆంధ్రపత్రిక) :** అప్పనపల్లి గ్రామంలో మార్కెట్ సెంటర్ నందు ఎలక్షన్ అవేర్నెస్ మీటింగ్ జరిగింది ఈ సందర్భంగా ప్రజలు ఎలక్షన్స్ సందర్భంగా చేయవలసినవి చేయకూడనివి పనుల గురించి వివరించడం జరిగింది.

అదేవిధంగా పెదపట్నం లంక గ్రామం నందు సిఐఎస్ఎఫ్ వారి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల పాల్పడిన వారి వివరాలను పోలీస్టేషన్కు అందజేయాలని, ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్సై సురేష్ కోరారు

# బిసిల అభ్యున్నతకు వైస్సార్సీపీ కృషి



**ఎమ్మిగనూరు, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** బిసిలకు పెద్ద పీఠ వేసి వారి అభ్యున్నతకు వైస్సార్సీపీ కృషి చేసిందని వైసిపి శ్రేణులు పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య. మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్. మున్సిపల్ కౌన్సులర్ శివ. నాగరాజు పేర్కొన్నారు. బుధవారం వైస్సార్సీపీ కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య ఆధ్వర్యంలో బిసి నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ బిసిలకు ద్రోహం చేసిందని బుట్టా రేణుక పై టిడిపి నాయకులు ఆరోపణ చేయడం మానుకోవాలన్నారు. బిసిల స్మశాన వాటికను ఎమ్మెల్యే గా గెలించిన వెంటనే ఎదోఒక నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేసి బిసి నాయకులకు అప్పగిస్తానని బుట్టా రేణుక హామీ ఇవ్వడం జరిగింది. ఎంపి అభ్యర్థిగా బివై రామయ్య గెలవడం ఖాయం. ఎమ్మెల్యేగా బుట్టా రేణుక ను గెలవడం ఖాయం ఎంపి నిధులతో వాల్మీకుల కలల సాకారం చేసేందుకు కళ్యాణ మండపం నిర్మాణాన్ని చేపట్టుతానని బుట్టా రేణుక హామీ ఇచ్చారు. బిసి సామాజం పట్ల ఎంతో ఆప్యాయంగా సంక్షేమ పథకాలు అందించి సేవలు అందిస్తానని బుట్టా రేణుక హామీ ఇచ్చారు. రాష్ట్రంలో139 బిసీ కులాలు వున్నాయి. వీటిని గుర్తించి కార్పొరేషన్ చైర్మన్లు గా 50 శాతం మహిళలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. 750 మంది డైరెక్టర్ల ను ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో తీసుకెళ్లిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యా రంగాన్ని గౌరవించి మొట్టమొదటి వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఎమ్మిగనూరు నియోజకవర్గానికి మూడు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు తీసుకొచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రెండు రాష్ట్ర స్థాయి డైరెక్టర్లు గా అవకాశం కల్పించిన మహా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో 48 మంది ఎమ్మెల్యేలుగా బిసిలకు కేటాయించడం జరిగింది. అందులో వీవర్స్ కు రెండు ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం ఎమ్మిగనూరు బుట్టా రేణుక కు. మంగళగిరి పద్మశాలి మహిళలకు కేటాయించారు. బిసిల పట్ల న్యాయం చేస్తూ పక్ష పాతిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలబడ్డారు. ఇందుకు వ్యతిరేకంగా తెలుగుదేశం ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి బిసిలకు నామినేటెడ్ పదవులను డబ్బులకు అమ్ముడు పోయి తమకు ఇష్టానుసారంగా పదవులు కట్టబెట్టె వారు. మున్సిపల్ చైర్మన్ గా సాయి సరస్వతీ కి ఇవ్వడం జరిగింది. కానీ కుటుంబానికి అనేక ఇబ్బందుల కారకుడయ్యాడు. మాజీ ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి బిసిలపై అమాంతంగా ఎందుకు ఓటు బ్యాంకు కోసం కపట ప్రేమ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# వైసీపీలో అడుగడుగునా అవమానాలే..



**నందికొట్కూరు, మార్చ్ 20, ఆంధ్ర పత్రిక :** అధికార వైసీపీ ఎమ్మెల్యే గా గెలుపొందినా, పార్టీ ఆదేశాను సరంగా పని చేసినా, ఎప్పుడు ప్రజల మధ్యనే ఉన్నా, రాష్ట్రం లోనే తన పని తీరు బాగానే ఉన్నా కూడా వైసీపీ అధిష్టానానికి ఇవేమి గుర్తుకు లేవని, కేవలం ఒక పెత్తదారు కోసం తనను పార్టీ లో ఉండకుండా పొమ్మనలేక పొగ పెట్టారని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరిన పరిస్థితుల గురించి ఆర్తర్ బుధవారం వివరించారు. ఈ సందర్భంగా అర్థర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా గెలుపొందిన తాను ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయకుండా ఎలా ఉండాలన్నారు. పేరు కు మాత్రమే ఎమ్మెల్యే గా ఉండాలని, నియోజకవర్గం లో అన్ని పనులు ఒక పెత్తముదారే చేలాయిస్తాడని పార్టీ పెద్దలే చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. నన్ను ఏ కారణం మీద దూరం పెట్టారు, ఏ పెత్తనందారు ఒత్తిడికి తలొగ్గి నాకు టికెట్ నిరాకరించారన్నారు. ఇవన్నీ జరిగినా పార్టీ పట్ల తాను చిన్న విమర్శ కూడా చేయలేదన్నారు. పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా మద్దతు ఇస్తానని చెప్పినా కూడా తన మాటలకు విలువ ఇవ్వలేదన్నారు. కొత్త అభ్యర్థి పరిచయ కార్యక్రమానికి గానీ, ఇటీవల తాడేపల్లి లో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి గానీ, రాప్తాడు లో జరిగిన సిద్ధం సభకు తనను పిలువలేదన్నారు. దీంతో నేను అస్సలు పార్టీ లో ఉన్నానా? లేనా? అనే పరిస్థితి తెచ్చర న్నారు. ఈ అవమానా లాన్ని భరించలేక నా ఆత్మ గౌరవం చంపుకోలేక వైసీపీ కి రాజీనామా చేశానన్నారు. అస్సలు రాజకీయలే వద్దు అనుకున్న తనకు, తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ లో చేరానన్నారు. వైస్సార్ కూతురు షర్మిల తనను పార్టీ లో చేరాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. నిజాయితీ గా పని చేసే వాళ్లకు వైసీపీ లో స్థానం ఉండదని తాను చాలా ఆలస్యంగా తెలుసుకున్నానన్నారు. ఎన్నికలయ్యాక తాము ఎంత పోరబాటు చేశామనేది వైసీపీ నాయకులకు తెలుస్తుందన్నారు.

### వైసీపీ జిల్లా అధ్యక్షులు నవీన్‌ను కలిసిన

# మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్..



**హిందూపురం, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** వైసీపీ జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ ను మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులుగా నవీన్ నిశ్చల్ బాధ్యతలు చేపట్టడంతో బుధవారం మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్లా నవీన్ నిశ్చల్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అబ్దుల్లా మాట్లాడుతూ నా రాజకీయ గురువు అయినటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవీన్ నిశ్చల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# హర్షం వ్యక్తం చేసిన ఆర్యవైస్య సంఘం నాయకులు



**నందికొట్కూరు, మార్చ్ 20, ఆంధ్ర పత్రిక :** ఎన్నికల నియమావలి ప్రకారం ఈనెల 16 న నందికొ ట్కూరులోని పొట్టి శ్రీరాములు విగ్రహంకి అధికారులు ముసుగు ఏర్పాటు చేశారు. అయితే నంది కొట్కూరు ఆర్యవైస్యుల తో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు అందరూ కలిసి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పొట్టి శ్రీరాములు విగ్రహంకి ముసుగు తీసివేయాలని వినతి పత్రం అందజేశారు. ఎలాంటి రాజకీయ వ్యక్తి కాదని, కేవలం తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేసి ప్రాణాలర్పించదని, అమర జీవిగా పేరొందిన పొట్టి శ్రీరాములు సేవలను గుర్తించి తొడుగు తీసివేయాలని కోరారు. దీంతో బుధవారం తొడుగు తొలగించడంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో ఆర్య వైశ్య సంఘం నాయకులు వీర బొమ్మ సత్య నారాయణ, వీర బొమ్మ శ్రీనివాసులు, నాగేశ్వర రావు, పార్థసారథి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబుపై నమ్మకం ఉంది



**డోన్, మార్చి 20, ఆంధ్ర పత్రిక:** డోన్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ టికెట్ తనకే వస్తుందని, బీఫారాన్ని చంద్రబాబు నాయుడు తనకే ఇస్తారని, బాబుపై ఆ నమ్మకం ఉందని టిడిపి డోన్ అసెంబ్లీ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి చేశారు. మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడారు. రెండున్నర సంవత్సరాల కిందట తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నన్ను డోన్ ఇంచార్జ్‌గా ప్రకటించిన తరువాత జలదుర్గం, ప్యాపిలిలో నన్ను అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు డోన్ నియోజకవర్గంలో ఎవరైతే పని చేశారో కె.యి, కోట్ల కుటుంబాలను వారి ఇళ్ళకు వెళ్ళి డోన్ నియోజక వర్గంకు రమ్మని అడగటం జరిగిందని వివరించారు. కోట్ల కేఇలు డోన్ లో పోటీ చేయమని చెప్పిన తరువాతనే కె.యి.ప్రతాప్ చంద్రబాబు నాయుడు దగ్గరకు తీసుకెళ్ళి మాట్లాడి తననుటీడీపి ఇంచార్జ్ గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలు పని చేసిన తరువాత కెయి - కోట్ల కుటుంబాలు మేమే ఉండాలనే ఉద్దేశ్యంతో ఆరెండు కుటుంబాలు ఏకమై నాకు టికెట్ రాకుండా చేశారని విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి ఒకే టికెట్ అని చంద్రబాబు నిర్ణయించారని,డోన్ టికెట్ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి కి కేటాయించినపుడు, ఆలూరు టిక్కెట్ గురించి కోట్ల సుజాతమ్మ హైదరాబాదులో బాబు ఇంటి ముందు ధర్నాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కర్నూలు ఎంపీ, ఆలూరు టిడిపి టికెట్లను ఇంతవరకు కేటాయించలేదని వాటిని కోట్ల కుటుంబానికి కేటాయించేలా నాయకులు పాటుపడాలని కోరారు. డోన్ నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా టిడిపి టికెట్ను తనకు కేటాయించాలని సుబ్బారెడ్డి అభ్యర్థించారు. నారా చంద్రబాబు నాయుడు పై పూర్తి నమ్మకం ఉందని, డోన్ నియోజకవర్గం అభ్యర్థిత్వంపై పునర్ పరిశీలన చేసి డోన్ టీడీపీ బీ ఫామ్ నాకే ఇస్తారని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, మీ నిర్ణయం మేరకు ముందుకు పోతానని ధర్మవరం సుబ్బా రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, ఎర్రగుంట్ల పల్లె వేంకటేశ్వర రెడ్డి, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మెట్టుపల్లె సుదర్శన్, అంకిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దానం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా అలనాటి హామీలు



బాపట్ల మార్చి 20 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో జరగబోయే 2024 ఎన్నికలు ఎంతో కీలకం ఏపీ ప్రత్యేక హెూదా, విభజన జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి హామీలను అమలు చేయాలని ప్రజలు ప్రశ్నించాలి. ప్రజాసంఘాల ఐక్య వేదిక, ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగి 2024 నాటికి పదేళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీ హెూమ్ లో కార్యక్రమం నిర్వహణ తెలుగు వీర లేవరా దీక్ష భూని సాగర అనే ప్రజా చైతన్యం పెరగాలి.రాష్ట్రంలో 2024 లో జరిగే ఎన్నికలు ఎంతో కీలకమని ఏపీ ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు చేయాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ప్రశ్నించాలని ప్రజా సంఘాల ఐక్య వేదిక , ఊరురా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. బాపట్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీ హెూమ్ లో జరిగిన సమావేశం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజాసంఘాల ఐక్య వేదిక పక్షాన ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీల పట్ల ప్రజల్లో తిరిగి చర్చించుటకు చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలందరూ రాజకీయ పార్టీలతీతంగా చర్చించి ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న 2024 ఎన్నికలు ఎంతో కీలకమని ఈనేపథ్యంలో వైసిపి ,టిడిపి ,పాలక పార్టీలు సిపిఎం, సిపిఐ, జనసేన , బిజెపి వంటి ప్రతిపక్ష పార్టీలు తమ మేనిఫెస్టోలో పెట్టాలని ఏపీకి ప్రత్యేక విభజన హామీలు అమలు గురించి ప్రజలు విస్తృతంగా చర్చించాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని ఈ 2024 కు నేడు 10 సంవత్సరాలు పూర్తయిన నేటికీ ఆనాటి ఏపీ రాష్ట్ర విభ జన హామీలను నెరవేర్చటంలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో వైఫల్యాలు చెందాయి అన్నారు . ఏపీ సమగ్రాభివృద్ధికి హెూదా కీలకమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం , కడప లో ఉక్కు ఫ్యాక్టరీ, ఉత్తరాంధ్ర, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయాలని, రాయలసీమలో వెనుకబడి ప్రాంతాలు అభివృద్ధి లాంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు .

ఈ 2024 ఎన్నికలు ఎంతో కీలకమని రాష్ట్ర, కేంద్ర భవిష్యత్తును నిర్వహిస్తాయని ఓటర్లు ఆనాటి రాష్ట్ర విభజన హామీలను అమలు చేయమని అడగాలని కోట వెంకటేశ్వర రెడ్డి కోరారు. అదేవిధంగా ప్రజా స్వామ్యానికి పంచ ప్రమాదాలైన ధనము కులము, మతము, మద్యం, నేరస్థ రాజకీయాలు, ఉచ్చులో ఓటర్లు పడవద్దని వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తెలుగువీర లేవరా దీక్షబూని సాగరా అనే దేశభక్తి గేయాన్ని ఆలపించారు. ఈ సమావేశంలో బాపట్ల ప్రజా సంఘాల ఐక్య వేదిక కార్యదర్శి ఫోరం ఫర్ బెటర్ బాపట్ల డాక్టర్ పి సి సాయి బాబు బండి కళ్ళ, బాబురావు, ఆట్ల బాలాజీ రెడ్డి , డివి రమణయ్య, కే శివశంకర్, సుగంధరావ్ శీలం మల్లికార్జున రెడ్డి, నిర్మలమ్మ, మహాలక్ష్మి, ఏ కళ్యాణి, దాసరి లక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# 31న రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ సమ్మేళనం

## జగన్‌కు మద్ధతుగా జయప్రదం చేయాలని బందా, ఆచారి పిలుపు



గుంటూరు సిటీ, మర్చి 20(ఆంధ్రపత్రిక): ముఖ్యమంత్రి వైయస్ జగన్ తమకు చేసిన మేలు, తద్వారా తాము పొందిన ప్రయోజనాన్ని నిజమైన బ్రాహ్మణులెవరూ ఎన్నటికీ మరువరని గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) స్పష్టం చేశారు. వైయస్ జగన్‌కు బాహాటంగా మద్దతు ప్రకటించి ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకునేలా కృషి చేయడం ద్వారా ఈ వాస్తవాన్ని లోకానికి చాటి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయపడ్డారు. ఈనెల 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల సమావేశం జరుగనున్న నేపథ్యంలో బుధవారం గుంటూరులో బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బందా రవీంద్రనాథ్ మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 300 కోట్లు కేటాయించి పూర్తి స్థాయిలో బలోపేతం చేసినట్లు తెలిపారు. దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ప్రత్యేకంగా 234 కోట్లు కేటాయించారని చెప్పారు. ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి) మాట్లాడుతూ 31వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు అండగా నిలవాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశంలో నందిరాజు మీనాక్షి, కప్పగంతుల ఆదిలక్ష్మి, నిమ్మరాజు శారదాలక్ష్మి, వలివేటి వెంకట రమణ, కంతేటి శ్యామ్, రావినూతల హరిప్రసాద్, రాళ్ళబండి చందు, బడేకర్ నాగరాజు, మన్నేపల్లి హనుమంతరావు, యల్లాప్రగడ సుధ తదితరులు పాల్గొన్నారు.

## బలసాని క్యాంప్ కార్యాలయంపై

# టీడీపీ దాడి హేయం

గుంటూరు సిటీ మార్చి 20 (ఆంధ్రపత్రిక):ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ప్రజలలో అలజడులు సృష్టించి వాటిని అధికార పక్షంపైకి నెట్టి ఎన్నికల కమిషన్ కు తప్పుడు ఫిర్యాదులు ఇవ్వాలని వ్యూహంలో భాగంగా ఏకంగా వైసీపీ క్యాంపు కార్యాలయం పై దాడికి పాల్ప డ్డారని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ముట్టడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న టిడిపి అభ్యర్థి రామాంజనేయులుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. దాడికి పాల్పడి నందున ఎన్నికల కమిషన్ ఈ దుశ్చర్యను తీవ్రంగా పరిగణించి అతనిని ఎన్నికలలో పోటీ చేయటానికి అనర్హుడుగా ప్రకటించాలి.



# సైకో,రాక్షస పాలన మళ్లీ రాకూడదు

## డేగల ప్రభాకర్

గుంటూరు సిటీ, మార్చి 20 (ఆంధ్రపత్రిక):సైకో జగన్,రాక్షస పాలన మళ్లీ రాకూడదన్న దృడనిశ్చయంతో ప్రజలున్నారని తెలుగు దేశం పార్టీ గుంటూరు నగర అధక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో ప్రభాకర్ మాట్లా డారు.అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారని, టీడీపీ, జనసేన,బిజెపి కూటమి అధికారం లోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న వైసీపీని ప్రజలు తరిమికొ ట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎన్నికల సంఘం వైసీపీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి, గొడ్డలి గుర్తు కేటాయించాలన్నారు.5 ఏళ్లలో 600 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు హత్యకు గురయ్యారని తెలిపారు.సొంత బాబా యిని గొడ్డలితో చంపిన వాళ్ల నాయకుల్ని వైసీపీ కార్యకర్తలు ఆదర్శ ంగా తీసుకున్నారన్నారు. మొన్న కర్నూలు జిల్లా మైనారిటీ లను,నిన్న గిద్దలూరులో గిరిజన యువకుడు ను గొడ్డలితో నరికి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓట్లేసి గెలిపి ంచిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగన్ దాడులు,హత్యలు రిటర్న్ గిఫ్ట్ గా ఇస్తున్నా రని విమర్శించారు. ప్రజల పై అన్నిరకాల చార్జీలు, పన్నులు పెంచి భారం వేశారని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వైసీపీ కనుమరుగు కావడం తథ్యమన్నారు. ఎన్నికల తర్వాత జగన్ ఈ రాష్ట్రంలో ఉండరు.రాష్ట్ర ప్రజల భవిష్య త్తు కోసం టీడీపీ అధినేత చంద్రబాబు బీజేపీ,జనసేన,బిజెపి పార్టీల తో పొత్తు పెట్టుకున్నారన్నారు.నియంతపాలనకు చరమగీతం పాడేం దుకు ప్రతీ ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకోవా లన్నారు.



# అరాచక పాలన అంతమే లక్ష్యం

## మొహమ్మద్ నసీర్, వనమ నరేంద్ర, నేరెళ్ల సురేష్



గుంటూరు సిటీ మార్చి 20 (ఆంధ్రపత్రిక): గుంటూరు తూర్పు నియోజకవర్గం నెహ్రూనగర్ శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో జనసేన బీజేపీ పార్టీలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు తో సమావేశం అయిన గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహ మ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతు ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అరాచక పాలన అంతమొందించడానికి టిడిపి జనసేన బిజెపి పార్టీలు ఏకమైయ్యాయని రాష్ట్ర భవిష్యత్తు యువత భవిష్యత్తుని కాపాడికోటానికి సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చిలనీకుండా ప్రజాహితం కోసం ఈరోజు మూడు పార్టీలు కలిశాయని కూటమి అభ్యర్థిగా ఈరోజు నన్ను ఎన్నుకోవడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో ఏ విధమైనటువంటి ప్రణాళికలతో ముందుకెళ్లాలని బుధవారం సమావేశ మై చర్చించుకోవడం జరిగిందని పార్టీలు వేరైనా జండాలు వేరైనా ఒకే ఏజెండాతో ముందుకు సాగుతామని మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తామని ఈ సైకో ప్రభుత్వాన్ని కచ్చితంగా తరిమికొడతామని గుంటూరు తూర్పు లో కూడా ఉమ్మడి ప్రభుత్వ జెండాన్ని ఎగరేసి తీరుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులు ఓటు హక్కు అర్హులు



బాపట్ల మార్చి 20 (ఆంధ్రపత్రిక): ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఫారం-6 దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు.ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై ఎలాంటి దరఖాస్తుల స్వీకరించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించడానికి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలలో రాజకీయ పార్టీల ప్రచారం ఉండరాదని స్పష్టం చేశారు. హెూర్డింగ్, ప్రచార బోర్డులు, గోడపత్రాల ద్వారా ప్రచారం చేయరాదని ఆయన తెలిపారు. మునిసిపాలిటీలలోని హెూర్డింగ్ ల ద్వారా రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతులు లేవన్నారు. కేవలం జాతీయ రహదారుల వెంట హెూర్డింగ్ లతో ప్రచారం చేసుకోవచ్చన్నారు. ఆర్ ఓ లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా అనుమతులు ఇస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి నగదు వెంట తీసుకువెళ్లరాదని స్పష్టం చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేకుండా రూ.50 వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామన్నారు.

పార్లమెంట్, శాసనసభ ఎన్నికల కొరకు ఓటర్ల జాబితా సిద్ధమవుందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. గతేడాది ఏప్రిల్ ఒకటి నుంచి నేటి వరకు ఓటర్ల జాబితా సవరణ కొరకు 2,22,48 దరఖాస్తులు వచ్చాయన్నారు. 1,82,400 దరఖాస్తులను ఇప్పటివరకు పరిష్కరించామన్నారు. 36,555 దరఖాస్తులను తిరస్కరించామని, మిగిలిన 3,453 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. మే నెలలో జరగనున్న ఎన్నికలకు యంత్రాంగం సంసిద్ధమవుతోందని తెలిపారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు కె.వి. రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బి ఎస్ పి నాయకులు కె.కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఎన్ కోటేశ్వరరావు, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల సబ్ జైల్, పోలీస్‌స్టేషన్‌న్ని తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మార్చి 20 (ఆంధ్రపత్రిక): జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల సబ్ జైల్, పోలీస్ స్టేషన్ లను, పోలీస్ కార్యాలయాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పి టి.పి.విటలేశ్వర్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి టి.పి. విఠలేశ్వర్ మార్చి 20 న బుధవారం బాపట్ల సబ్ జైల్ ను, బాపట్ల పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్లను, బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని, ఆర్ముడు రిజర్వ్ కార్యాలయాన్ని, ఏమ్.టి కార్యాలయాన్ని సందర్శించి చుట్టూ వున్న పరిసరాలను, సిబ్బంది పనితీరును పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. అడిషనల్ ఎస్పీ మట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు.

ఎన్నికల ప్రక్రియ లో పోలీస్ శాఖ విధులు చాలా కీలకమైనవని, పోలీస్ అధికా రులు, సిబ్బంది ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఎవరి విధులు వారు బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరి ంచడం ముఖ్యమన్నారు. సరిహద్దులలోని చెక్ పోస్ట్ ల వద్ద ప్రతిఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చినారు.

# ముస్లిం మైనారిటీలకు తెదేపా అండగా ఉంటుంది

## భాష్యం ప్రవీణ్ గెలుపే ధ్యేయంగా మైనారిటీలు పనిచేయాలి



పెదకూరపాడు , మార్చి 20 (ఆంధ్రపత్రిక):ముస్లిం మైనార్టీలకు పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అండగా ఉంటారని జిల్లా తెదేపా కార్యదర్శి, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ భరోసా ఇచ్చారు. బుధవారం పెదకూరపాడు లోని గుంటూరు రహదారి నందు గెస్ట్ హౌస్ లో ముస్లిం మైనార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో పెదకూర పాడులో ముస్లిం మైనార్టీలు సత్తా చాటి తెలుగు దేశం జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ మైనారి టీలకు ఎప్పుడూ అండగా నిలుస్తుంది అని మైనార్టీల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు, ఇమామ్, మౌజ న్లకు గౌరవ వేతనాలు, షాదీ ఖానాల నిర్మాణాలు, ప్రార్థనా మందిరాల నిర్మాణాలకు నిధులు ఇచ్చారని గుర్తు చేశారు.

స్థానిక సంస్థల్లో ముస్లింలకు రాజకీయ పదవులు ఇచ్చి వారు ఎదుగుదలకు బాటలు పరిచారన్నారు... ఓటింగ్ పెంపుదలకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు... కార్యక్రమంలో సీనియర్ ముస్లిం మైనారిటీ నాయకులు మౌలాలి, ముంతాజ్, అజిముల్లా, మలాట్ రఫీ మస్తాన్ షరీఫ్ , షబ్బీర్, మునీర్, హనీఫ్, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై పరితపించే శ్రమ ఆయన రక్తంలోనే ఉంది

## నారా లోకేష్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో డా. పెమ్మసాని



గుంటూరు , మార్చి 20( ఆంధ్రపత్రిక ): చేనేతల గురించి చెప్పిన ఎన్టీయార్ గళం మనిషై మంగళగిరి బరిలో కాలు దువ్వుతుంది. ఈ నియోజకవర్గం నిజంగా చాలా అదృష్టం చేసుకుంది.' అని టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తాడేపల్లిలోని నివాసంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో బుధవారం రోటరీ క్లబ్, కిరాణా అసోసియేషన్, చేనేత సంఘ సభ్యులతో జరిగిన సమావేశంలో పెమ్మసాని కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సంబంధిత ప్రాజెక్టులు తీసుకు రావడంతో తమ వంతు కృషి తాము చేస్తామని, ఉద్యోగాల కల్పనకు సహకరిస్తామని చెప్పారు. ఇతరుల గురించి ఆలోచించే అలాంటి వ్యక్తులు ఉండబట్టే దుర్మార్గులు ఉన్న ఈ సమాజం ఇంకా బ్యాలెన్స్‌గా ఉందన్నారు. కష్టపడే తత్వం, శ్రమ తన రక్తంలో నింపుకున్న నారా లోకేశ్ వంటి నాయకులు మంగళగిరికి లభించారన్నారు.

కాగా సభ్యులతో మాట్లాడుతూ స్థానిక సమస్యలు, ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై లోకేశ్ సవివరంగా సభ్యులతో చర్చించారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఏదేని సమస్యలు తలెత్తినా తనను సంప్రదించాలని లోకేశ్ కోరారు.

# వేగేసి నరేంద్ర వర్మ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండా కప్పుకున్న దళిత బహుజన నాయకులు



బాపట్ల మార్చి 20 (ఆంధ్రపత్రిక):ఉమ్మడి తెలుగు రాష్ట్రాల దళిత బహుజన ఉద్యమ నేత శీలం రోజన్ బాబు మరియు వారి అనుచరులు టిడిపి లోకి చేరికఉమ్మడి తెలుగు రాష్ట్రాల దళిత బహుజన ఉద్యమ నేత శీలం రోజన్ బాబు మరియు వారి అనుచరులు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమం లో గోలపల శ్రీను,మందపాటి ఆంధ్రయ్య,ముప్పిరి రాజశేఖర్ బాబు,దాసరి యోహాను, పసుమర్తి యలమంద,సలగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, ఏజెన్సీస్‌ల పైన కేసులు నమోదు

## ఆర్‌ఓ కీర్తి చేకూరి

గుంటూరు ,మార్చి 20 (ఆంధ్రపత్రిక):ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లోని వాణిజ్య స్థలాల్లో ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హెూర్డింగులు, పోస్టర్లను, బ్యానర్లను అనుమతించబోమని, అనుమతి లేకుండా ఏర్పాటు చేసే సంస్థలు, వ్యక్తుల పై,ఏజెన్సీస్ ల పై కూడా పోలీసు కేసులు నమోదు చేయాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అధికారులకు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్(ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి), స్టాటిస్టిక్స్ సర్వైలెన్స్ టీం, వీడియోగ్రాఫ్ వ్యూయింగ్ టీం, అకౌంట్స్ ఎక్స్పెండీచర్ టీంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్,ఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాల్లో రాజకీయ ప్రకటనల ఏర్పాటుకు అవకాశం లేదని, నిబంధనలు మీరితే వారి పై పోలీసు కేసులు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంసిసి టీంకి స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్ధులు ప్రతి కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారి నుండి తగిన అనుమతి పొందాల్సిందేనని, అందుకు తగిన విధంగా జిఎంసి ప్రధాన కార్యాలయంలో సువిధ యాప్ సింగిల్ విండో కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేట్ భవనాలలో ఏర్పాటు చేసే హెూర్డింగ్స్ కు భవన స్ట్రక్చరల్, స్టెబిలిటి సర్టిఫికెట్ తప్పనిసరన్నారు. నగరపాలక సంస్థ కమర్షియల్ ప్రకటనల స్థలాలు, ప్రైవేట్ ప్రకటనల స్థలాల్లో ఉన్న బోర్డ్ లను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిదికన ఇవ్వాలన్న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. నగరంలో సిటి బస్ లు, ఆటోల పై రాజకీయ ప్రకటనలు ఉంటె తక్షణం కేసులు నమోదు చేయాలని ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం కి స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు కూడా ఎన్నికల క్రమంలో తాము చేపట్టే ర్యాలీలు, ప్రచార వాహ నాలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, లౌడ్ స్పీకర్ల వినియోగం, తాత్కాలిక పార్టీ కార్యాలయాలకు తప్పని సరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటి స్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలుచేయాలని, ఎక్కడా పక్షపాత వైఖరి ప్రదర్శించకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఆర్ఓలు, వివిధ టీం ల అధికారులు పాల్గొన్నారు.



# 10 రోజుల్లో ముగియనున్న వడ్డీ రాయితీ గడువు

## కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు, మార్చి 20 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తంగా చెల్లించిన వారికి కల్పించిన వడ్డీ రాయితీ గడువు మరో 10 రోజులు మాత్రమే ఉన్నందున పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పన్ను బకాయి అంతా ఏక మొత్తం గా చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించిందని, నగర పజలు ఈ నెలాఖరు లోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు పూర్తిగా చెల్లించి వడ్డీ రాయితిని పొందాలని తెలిపారు.




నగరంలో ఇంకా షుమారు రూ.65 కోట్లు పన్ను బకాయి ఉన్నదని, వార్డ్ సచివాలయాల వారిగా అడ్మిన్ కార్యదర్శులు పన్ను బకాయిదార్లకు పన్ను చెల్లింపుపై అవగాహన కల్గించాలని ఆదేశించారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు.

పన్నుపై వడ్డీ రాయితీ పొందేందుకు 10 రోజులే గడువు ఉన్నందున సెలవు రోజుల్లో కూడా జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లోని క్యాష్ కౌంటర్లతో పాటుగా, భారత్ పేటలోని 140, పెద్ద పలకలూరు రోడ్ లోని 106, వసంతరాయపురం మెయిన్ రోడ్ లోని 148 వార్డ్ సచివాలయాల్లోని క్యాష్ కౌంటర్లు యధావిదిగా పనిచేస్తాయన్నారు.

కావున నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అయ్యింది. బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహరణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్ లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నా యి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## పిఠాపురంలో వైసిపిదే గెలుపు..

(మొదటిపేజీ తరువాయి)

పవన్‌ను వైసీపీలోకి ఆహ్వానిస్తే ఎలా ఉంటుందంటూ పేర్కొన్నారు. పవన్ దింపుడు కళ్లెం ఆశలు అని ఆమె తెలిపారు. పిఠాపురంలో అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతుగా ఇస్తున్నారని ఆమె వెల్లడించారు. తన మీద పోటీలో ఉన్న ప్రత్యర్థులు వంగా గీత, చలమలశెట్టి సునీల్ కూడా పార్టీలోకి రావాలంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు చేశారు. ప్రజారాజ్యం ద్వారానే వంగా గీత రాజకీయాల్లోకి వచ్చారంటూ పవన్ కామెంట్ చేశారు. కానీ వాస్తవానికి పవన్ కల్యాణ్ సినీ అరంగేట్రానికి ముందు నుంచే వంగా గీత రాజకీయాల్లో ఉన్నారు. పిఠాపురంలో పోటీ చేసే అంశంపై మాట్లాడే క్రమంలో.. తనపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు కాకినాడ ఎంపీ, వైఎస్సార్‌సీపీ పిఠాపురం అభ్యర్థి వంగా గీత కౌంటర్ ఇచ్చారు. బుధవారం ఉదయం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె.. పవన్‌వి దింపుడు కళ్లెం ఆశలని పేర్కొన్నారు. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైఎస్సార్‌సీపీ వీడి జనసేనలోకి రావాలని ఆశిస్తున్నా అంటూ పవన్ నిన్న మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై వంగా గీత కౌంటర్ తాజాగా స్పందించారు. 'నేను కూడా పవన్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తే ఎలా ఉంటుంది?' అని అన్నారామె. '2009 కంటే ముందు నుంచే నేను రాజకీయాల్లో ఉన్నా. 2009లో చిరంజీవి నాకు అవకాశం ఇచ్చారు. పిఠాపురంలో గెలుపుపై పవన్‌వి దింపుడు కళ్లెం ఆశలు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు నాకే ఉంది' అని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. పిఠాపురంలో పవన్ పోటీ వేళ జనసేనకు ఇవాళ పెద్ద షాకే తగలబోతోంది. నియోజకవర్గ నేత మానినీడు శేషు కుమారి వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారు. సీఎం జగన్ సమక్షంలోనే ఆమె వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకోబోతున్నట్లు తెలుస్తోంది.పవన్ మొదటి సినిమా 1996లో వచ్చింది. కానీ దానికి రెండేళ్ల ముందే(1994 )వంగా గీత పిఠాపురంలో ఎమ్మెల్యేగా పోటీ చేశారు.

## వాస్తవాలు మాట్లాడాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ టీడీపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. చంద్రబాబు రాజకీయ వికలాంగుడంటూ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దిరెడ్డి అధికారమదంతో కన్నూమిన్నూ కానకుండా మాట్లాడుతున్నారన్నారు. మాఫియాల పొత్తు లేకుండా పెద్దిరెడ్డి నిలబడగలడా అని ప్రశ్నించారు. స్వేచ్ఛగా పోలింగ్ జరిగితే పుంగనూరులో పెద్దిరెడ్డి ఓటమి ఖాయమన్నారు. టీడీపీ పొత్తులు బహిరంగం - జగన్‌వి చీకటి పొత్తులంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి భయంతోనే పెద్దిరెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాజయం తప్పదని అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు.

## ఈసీ అనుమతిస్తేనే డీఎస్సీ పరీక్ష..

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్య ఎన్ని కల అధికారి (సీఈవో) ముఖేశ్‌కుమార్ మీనా అన్నారు. ఇప్పటి వం`కు 46 మంది వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులను విధుల నుంచి తొలగించామన్నారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటే తీవ్ర చర్యలు ఉంటాయని మరోమారు స్పష్టం చేశారు. ప్రధాని కార్యక్ర మంలో భద్రతా లోపాలపై ఫిర్యాదు అందిందని, కేంద్రానికి పంపినట్టు చెప్పారు. భద్రతా లోపాల అంశం హోంశాఖ పరిధిలో ఉందన్నారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలవుతోందని, ఎలాంటి కార్యక్రమం అయినా అనుమతులు తీసుకోవాల్సిందేనని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు."ఇప్పటి వరకు 392 దరఖాస్తులు పరిష్కరించాం. వాలంటీర్లు, ఒప్పంద ఉద్యోగులపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ భవనాలపై నేతల ఫొటోలు, ప్రకటనలు తొలగించాలని ఆదేశించాం. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో కలిసి తిరగకూడదు. ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తుంది. సీ విజిల్ యాప్లో నమోదైన ఫిర్యాదులపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటున్నాం. సీ విజిల్ ద్వారా ఎవరైనా ఫొటో, వీడియో తీసి పంపవచ్చు. ఇప్పటి వరకు 1.99 లక్షల పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్లు తొలగించాం. 385 ఎఫ్ఐర్లు నమోదు చేశాం. 3 రోజుల్లో రూ.3.39 కోట్ల విలువైన నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నాం. ప్రస్తుతం తనిఖీల్లో 173 బృందాలు పాల్గొంటున్నాయి.పవన్ కల్యాణ్ గాజు గ్లాసు చూపించిన అంశంపై నిషేధం లేదు. ఎవరైనా రాజకీయ ప్రకటనలు చేసుకోవచ్చు. పూర్తిగా పరిశీ లించి అంశం ఆధారంగా నిర్ణయం ఉంటుంది. రాజకీయ హింస జరగకుండా చూడాలన్నదే మా లక్ష్యం. హింస రహిత, రీపోలింగ్ లేని ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గిద్దలూరు, ఆళ్లగడ్డలో రాజకీయ హత్యలు జరిగాయి. ప్రకాశం, నంద్యాల, పల్నాడు ఎస్పీలతో మాట్లాడుతాం. ఎస్పీల వివరణతో పాటు నివేదిక చూశాక చర్యలు తీసుకుంటాం. డీఎస్సీ వాయిదా వేయాలని వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చాయి. డీఎస్సీ నియామకంపై ఎన్నికల కమిషన్కు పంపిస్తున్నాం. ఈసీ నుంచి అనుమతి వస్తేనే డీఎస్సీ పరీక్ష జరుగుతుంది"

## ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం

(మొదటిపేజీ తరువాయి)

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. తాడేపల్లిలోని అపర్ణ అపార్టుమెంట్ వాసులతో ఆయన ముఖాముఖి నిర్వహిం చారు. ప్రజావేదిక కూల్చి వేతతో ప్రారంభమైన జగన్ పాలనలో ప్రజలు ఐదేళ్లు నరకం అనుభవించా రన్నారు. కుప్పం నియోజ కవర్గంతో పోటీపడేలా మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయిని రాష్ట్రమంతా విస్తరించిన ఎమ్మెల్సీ అనంతబాబును ముఖ్యమంత్రి జగన్ తన పక్కన పెట్టుకున్నారని.. దీన్నిబట్టి ఆయన ఎలాంటి సంకేతాలు ఇస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న గంజాయిని తాము అధికారంలోకి రాగానే కూకటి వేళ్లతో పెకిలించేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులను పరిపాలన, అభివృద్ధిలోనూ భాగస్వాములు చేస్తామని లోకేశ్ తెలిపారు.జగన్ పార్టీకి పోయేకాలం దగ్గర పడుతున్న కొద్దీ రక్త దాహం మరింత పెరిగిపోయిందని నారా లోకేశ్ ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు పెట్టారు. "ఓటమి భయంతో తెదేపా కార్యకర్త మునయ్యను వైకాపా సైకోలు మట్టుబెట్టారు. గిద్దలూరు మండలం గడికోట పంచాయతీకి చెందిన ఆయన్ను తెదేపాలో చేరిన రోజే చంపేస్తామని హెచ్చరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం. ప్రజాగళం సభకు వెళ్లాడనే కక్షతో దారుణంగా గొడ్డలితో నరికి చంపేశారు. బాబాయిపై అబ్బాయి గొడ్డలి వేటేసి అధికారం దక్కించుకున్నాడు. ఆ అధికారం పోతుందనే భయంతో తెలుగుదేశం జెండా పట్టిన కార్యకర్తలపై గొడ్డలి ఎత్తుతున్నారు. జగన్‌కు ఆయన సైన్యానికి, గొడ్డలి దాడులకు ఇవే ఆఖరి రోజులు. మునయ్య కుటుంబానికి తెదేపా అండగా ఉంటుంది. నిందితులకు శిక్ష పడేలా చేస్తాం.' అని లోకేశ్ తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రైతులకు అలెర్ట్..

(మొదటిపేజీ తరువాయి)

కృష్ణా,గుడివాడ, ఉయ్యురు, కంకిపాడు గుంటూరు, బాపట్ల,ప్రకాశం విజయవాడ, ఏలూరు, మచిలీపట్నం, బీమవరం, పశ్చిమ గొదావరి, కొనసీమ, వివిధ జిల్లాలో అక్కక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కొన్ని చోట్ల భారీ వర్షాలు ఉరుముల తో పిడుగులతో నమోదవుతాయి.

## తమిళనాట డిఎండికెతో అన్నాడిఎంకె పొత్తు

**చెన్నై,మార్చి 20** : తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను అన్నాడీఎంకే బుధవారంనాడు ప్రకటించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె పళనిసామి ఈ జాబితాను పార్టీ నేతల సమక్షంలో విడుదల చేశారు. ఎన్నికల జాబితా విడుదల సమయంలో డీఎండీకేతో పొత్తును పళనిస్వామి ప్రకటించారు. పొత్తులో భాగంగా డీఎండీకే 5 స్థానాల్లో పోటీ చేయనుండగా, పుదియ తమిళగం, ఎస్‌డీపీఐలు చెరో స్థానంలో పోటీ చేయనున్నాయి. ఈ సందర్భంగా పళనిస్వామి మాట్లాడుతూ, తాము (అన్నాడీఎంకే) బలంగా ఉన్నామని నమ్ముతున్నామని, ప్రజల మద్దతు తమకే ఉంటుందని భావిస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరు ఏమనుకుంటున్నారో తాము పట్టించుకోమని, ప్రజలతోనే తమ అలయెన్స్ అని చెప్పారు. అన్నాడీఎంకే తొలి జాబితాలో 16 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

# పుతిన్‌కు మోదీ అభినందనలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు.ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియ జేశాను. రాబోయే రోజుల్లో భారత్–రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రొటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు.ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

## సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు బ్రెయిన్ సర్జరీ

**న్యూఢిల్లీ,మార్చి20:** ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక నాయకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు న్యూఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో అత్యవసర బ్రెయిన్ సర్జరీ జరిగింది. గత నాలుగు వారాల నుంచి తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న ఆయన్ను పరిశీలించగా.. మెదడులో భారీ రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈనెల 17వ తేదీన బ్రెయిన్ సర్జరీ చేశామని, ఈ ఆపరేషన్ విజయవంతం అయ్యిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం సద్గురు ఆసుపత్రిలో పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటున్నారని స్పష్టం చేశారు. అపోలో ఆసుపత్రిలోని సీనియర్ కన్‌స్టలెంట్ న్యూరాలజిస్ట్ వినిత్ సూరి ఈ సర్జరీకి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తీవ్ర తలనొప్పితో ఆయన ఆసుపత్రికి వచ్చినప్పుడు తాము స్కాన్ నిర్వహించామని.. రిపోర్ట్‌లో సద్గురు మెదడులో రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు తేలిందని చెప్పారు. తన రోజువారి కార్యకలాపాల్లో తలనొప్పి సమస్యను సద్గురు పెద్దగా పట్టించుకోలేదని.. అయితే మార్చి 15న నొప్పి మరింత తీవ్రమవ్వడంతో తనని సంప్రదించారని అన్నారు. అప్పుడే ఏదో చెడు జరుగుతోందన్న విషయాన్ని తాను గ్రహించానన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి వరుణ్ గాంధీ!

(మొదటిపేజీ తరువాయి)

లేదా వేరే పార్టీ తీర్థం పుచ్చుకొనైనా పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు.ఈ క్రమంలో బీజేపీ నేత వరుణ్ గాంధీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లోని పిలిభిత్ నుంచి బీజేపీ లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. అయితే గత కొంత కాలంగా వరుణ్ కాషాయ పార్టీ విధానాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. దీంతో ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేన్నట్లు ప్రచారం నడుస్తోంది.పిలిభిత్ స్థానం నుంచి బీజేపీ తనకు టిక్కెట్ ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని సంబందిత వర్గాలు తెలిపాయి. ఇక పిలిభిత్ స్థానానికి నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన ప్రతినిధులు ఢిల్లీ నుంచి యూపీకి ఇప్పటికే తీసుకొచ్చారని పేర్కొన్నాయి. 2009, 2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుణ్‌గాంధీ పిలిభిత్ నుంచి పోటీ చేసి రెండోసార్లు గెలుపొందారు. అయితే పిలిభిత్ స్థానానికి బీజేపీ ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు.ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ ఇప్పటికే పలువురు అభ్యర్థులను ప్రకటించింది. అంబేద్కర్ నగర్ నుంచి బీఎస్పీ మాజీ ఎంపీ రితేష్ పాండేని పోటీకి దించగా.. హేమ మాలిని, రవి కిషన్, అజయ్ మిశ్రా తేని, మహేష్ శర్మ, ఎస్‌పీఎస్ బాఘెల్, సాక్షి మహరాజ్‌లను తమ స్థానాల నుంచి మరోసారి అవకాశం ఇచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి నుంచి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేయనున్నారు.కాగా, ఉత్తరప్రదేశ్ నుంచి బీజేపీ ఎంపీగా ఉన్న వరుణ్ గాంధీ.. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలపై పలు సందర్భాల్లో తన అసమ్మతి గళాన్ని వినిపిస్తూ వస్తున్నారు.. కీలక అంశాల్లో పార్టీ నిర్ణయాలపైనే బహిరంగ విమర్శలు చేస్తున్నారు. కొంతకాలంగా తన లోక్‌సభ నియోజకవర్గమైన పిలిభిత్‌లో క్రియాశీలకంగా ఉంటున్న ఆయన.. పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంటూ వస్తు న్నారు. అదే సమయంలో కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మాట్లాడుతున్నారు. దీం తో ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నారంటూ ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి.

# ఎపిలో అరాచక పాలన

**అమరావతి,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన కొనసాగుతోందని లోక్ సత్తా అధినేత జయ ప్రకాశ్ నారాయణ మండిపడ్డారు. ఈ క్రమంలో జగన్‌ను ఓడించడమే లక్ష్యంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇస్తున్నామని బుధవారం నాడు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీతో కలిసి బరిలోకి దిగుతామని జేపీ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మరింత దిగజారాయని జయప్రకాశ్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులాల మధ్య పోరాటం జరుగుతోందని వివరించారు. వైసీపీ వైపు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటే, కమ్మ, కాపులు విపక్షాల వైపు ఉన్నారని పేర్కొన్నారు. సుపరిపాలన అంటే సంక్షేమం మాత్రమే కాదన్నారు. అభివృద్ధి చేస్తేనే మంచి పాలన ఇచ్చినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. అప్పులు తీసుకొచ్చి సంక్షేమం కోసం ఖర్చు చేయడం సరికాదని జేపీ సూచించారు. సంక్షేమమే పాలన అనుకుంటే ఆ దేశం, రాష్ట్రం అధోగతి పాలు కావడం ఖాయం అని హెచ్చరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటారు. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించాలని జయప్రకాశ్ నారాయణ సూచించారు. పేదరికం సమూలంగా వెళ్లిపోవాలని, అప్పుడే అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. సంక్షేమం అంటే తాత్కాలిక ప్రయోజనాలు అని, అభివృద్ధి అంటే దీర్ఘకాలిక సంపద సృష్టించడం అని జయప్రకాశ్ నారాయణ వివరించారు. ఉపాధి కల్పించి, పెట్టుబడులు అందజేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కులాల గురించి ఎక్కువ ప్రస్తావన జరగడం విచారకరం అని జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. కులాలకు అతీతంగా పనిచేసే నేత లేరని పేర్కొన్నారు. గతంలో చాలామంది నేతలు కుల మతాలకు అతీతంగా సమాజం కోసం పనిచేశారని వివరించారు. కొందరు మూర్ఖులు, అజ్ఞానులుగా మారారని ధ్వజమెత్తారు. తప్పు ఎత్తి చూపితే చాలు కులం, మతం, ప్రాంతం పేరు తెరపైకి తీసుకొస్తు న్నారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వారు నియంతలా వ్యవహరిస్తున్నారని జేపీ మండిపడ్డారు. మద్దతుగా ఉంటే పూల బాట, ప్రత్యర్థిగా ఉంటే ముళ్ల మార్గంగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలదే.. మన డబ్బు మన హక్కు అని వివరించారు. 'దేశానికి, ప్రజలకు మంచి జరగాలంటే ఆర్థిక ప్రగతి అవసరం. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రగతి మాట లేకుండా పోయింది. ఐదేళ్లలో ఏపీ పేరు దిగజారిపోయింది. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి వచ్చింది. దోపిడీ చేస్తూ.. సంక్షేమ పథకాలు అమలు చేశామని చెబుతున్నారు. ప్రజా పాలన ఇది కాదు అని' జేపీ ధ్వజమెత్తారు. ఒడిశా కన్నా దారుణంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మారిందని జేపీ మండిపడ్డారు. 'ఒడిశాలో రూ.26 వేల కోట్ల రెవెన్యూ ఉంది. అవసరం మేరకు అప్పులు చేస్తారు. హంగు లేదు.. ఆర్భాటం లేదు. ప్రచారం అంతకన్నా లేదు. ఆర్థికాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సుపరిపాలన అందుతోంది. సంస్కరణలు సాధ్యం కాదు అనేవారు అవినీతి పరులు, అసమర్థులు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఉండి రెవెన్యూ పెంచుకోలేక పోయారు. కుల, మతం, హింస రాజ్య మేలిన ఉత్తర ప్రదేశ్ తీరు కూడా మారింది. ఏపీ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసి న గొంగళి అక్కడే అన్నచందంగా మారింది అని' జేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీష్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు




తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందర రాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.

# నేడు కాంగ్రెస్ కీలక సమావేశం

**విజయవాడ,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఎపి కాంగ్రెస్‌లో మళ్లీ ఊపు వచ్చింది. వైఎస్.షర్మిల పీసీసీ చీఫ్ బాధ్యతలు తీసుకున్న తర్వాత పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఆమె రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ వచ్చారు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఆమె విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేయాలని భావించినట్లు తెలిసింది. దీనిలో భాగంగా విశాఖలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. 2014 ఎన్నికల్లో షర్మిల తల్లి వైఎస్.విజయమ్మ విశాఖ నుంచి ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. గత అనుభవాల దృష్ట్యా షర్మిల విశాఖ కంటే సొంత జిల్లా కడప నుంచి పోటీచేయాలని పార్టీ సీనియర్లు కోరినట్లు తెలిస్తోంది. అధిష్టానం సైతం కడప నుంచి పోటీ చేయాలని కోరడంతో ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయం దగ్గరపడుతుంటం తో.. తన నిర్ణయాన్ని పార్టీ శ్రేణులతో చెప్పేందుకు విజయవాడలో కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కడ పకు చెందిన పార్టీ నేతలతో షర్మిల సమావేశమవుతుండటంతో ఆమె కడప నుంచి పోటీ చేయవచ్చనే అంచనాలకు బలం చేకూ రిన్లైంది. షర్మిల కనుక కడప నుంచి బరిలోకి దిగితే అక్కడి లోక్‌సభ సీటులో పోరు ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. షర్మిల రేపటి సమావేశంలో ఎలాంటి ప్రకటన చేస్తారనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైఎస్.షర్మిల ఎక్కడి నుంచి పోటీచేయబోతున్నారనే అంశంపై కొద్దిరోజులుగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఆమె కడప నుంచి ఎంపీగా పోటీ చేస్తారని కొందరు.. విశాఖ నుంచి చేస్తారని మరికొందరూ చెబుతూ వచ్చారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో షర్మిల పోటీపై అధిష్టానం ఓ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. షర్మిల సొంత జిల్లా కడప నుంచి పోటీచేస్తే కొంత ప్రభావం చూపించే అవకాశం ఉందనే ఆలోచనతో ఏఐసీసీ కడప నుంచి పోటీచేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రేపు విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో ఆమె కడప జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్లు, ముఖ్య నేతలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో కడప నుంచి షర్మిల పోటీపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఎన్నికల ముందు కీలక పరిణామం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల చిహ్నాలను స్తంభింపజేయడానికి, అటువంటి రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌కు సూచనలు ఇవ్వాలని పిల్ దాఖలు చేశారు. "ఇది ముఖ్యమైనది. మేము దీన్ని రేపు బోర్డులో ఉంచుతాము" అని ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని న్యాయవాది, పిల్ పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విన్నపాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నందున ఓటర్ల నుంచి అనవసర రాజకీయ ఆదరణ పొందేందుకు ప్రజాకర్షక చర్యలపై పూర్తి నిషేధం విధించాలని, ఎన్నికల కమిషన్ తగిన నిరోధక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికలకు ముందు ఉచిత హామీలు ఓటర్లను అనవసరంగా ప్రభావితం చేస్తాయని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తుందని ప్రకటించాలని కోర్టును పిల్ పేర్కొంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉచితాలను అందజేస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకే పెను ముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిటిషనర్ వాదించారు. "ఈ అనైతిక ఆచారం అధికారంలో కొనసాగడానికి ఖజానా ఖర్చుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం లాంటిది. ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షించడానికి దీనిని నివారించాలి" అని పిల్ పేర్కొంది. రాష్ట్ర పార్టీగా గుర్తింపు కోసం షరతులతో వ్యవహరించే ఎన్నికల చిహ్నాలు ఆర్డర్ 1968లోని సంబంధిత పేరాగ్రాఫ్‌లలో " ఎన్నికల ముందు ప్రజా నిధి నుండి అహేతుకమైన ఉచితాలను రాజకీయ పార్టీ వాగ్దానం/పంపిణీ చేయకూడదు" అనే అదనపు షరతును చేర్చడానికి ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరింది.

## విధ్వంస పాలనను అడ్డుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

పెట్టడం, ప్రభుత్వ ఉద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయించడం, ప్రత్యర్థి పార్టీలపై తప్పుడు ప్రచారం చేయడం వంటి కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలు తమ దృష్టికి వచ్చిన ప్రతి తప్పును యాప్ ద్వారా అత్యంత సులభంగా ఈసీ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని చెప్పారు. యువత తమ భవిష్యత్ కోసం సమర్థవంతమైన నాయత్వాన్ని గెలుపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏప్రిల్ 15 వరకు ఓట్ల నమోదుకు ఉన్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## మద్యం పాలసీ కుంభకోణం కేసు

(మొదటిపేజీ తరువాయి)

ఈడీకి ఇచ్చింది. తదుపరి విచారణ ఏప్రిల్ 22వ తేదీన ఉంటుందని తెలిపింది. లిక్కర్ కేసులో తొలి నుంచి ఈడీ సమన్లను కేజ్రీవాల్ పట్టించుకోవడం లేదు. ఈలోపు ఈడీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన బెయిల్ తెచ్చుకున్నారు. ఈలోపు మార్చి 21న తమ ముందు హాజరుకావాలంటూ ఈడీ నోటీసులు ఇచ్చింది. దీంతో ఈడీ నుంచి తొమ్మిదిసార్లు కేజ్రీవాల్‌కు సమన్లు జారీ అయిన్లైంది. అయితే.. ఈ సమన్లపై ఢిల్లీ సీఎం హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమైనవని, రాజ్యాంగ విరుద్ధమని, నిబంధనలను ఉల్లంఘిస్తూ జారీ చేశారని కేజ్రీవాల్తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు జస్టిస్ సురేశ్ కైత్, మనోజ్ జైన్‌లతో కూడిన ధర్మాసనం.. చివరకు ఈడీని వివరణ కోరుతూ విచారణ వాయిదా వేసింది. అంతకుముందు లిక్కర్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ సమన్లు జారీ చేయగా.. విచారణకు హాజరు కాకపోవడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ రోస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ కోర్టుకు హాజరయ్యేలా చూడాలని కోరారు. దీంతో రౌస్ అవెన్యూ కోర్టుకు హాజరైన కేజ్రీవాల్ బెయిల్ పొందారు. రూ.15వే వ్యక్తిగత బాండ్‌తో పాటు రూ.లక్ష సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. అయినప్పటికీ ఈడీ మరోసారి సమన్లు జారీ చేయడం గమనార్హం.

# జగనన్న పాలనలో అర్చకులు, పాస్టర్లు, మౌజమ్‌లకు గౌరవ వేతనం

## రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని మతాలకు సమాన ఆదరణ లభిస్తోందని, రాజ్యాంగం నిర్దేశించిన విధంగా సర్వమత సమానత్వం పరిఢవిల్లుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. నగరంలోని 20 వ డివిజన్ సంపత్‌నగర్ రామచంద్రాపురం కాలనీలో రామాలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రజిని మాట్లాడుతూ జగనన్న పాలనలో హిందూ మతంలో అర్చకులకు, క్రైస్తవ మతంలో పాస్టర్లకు, ఇస్లాం మతంలో మౌజమ్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నారని తెలిపారు. విజయవాడ దుర్గ గుడిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, చంద్రబాబు హయాంలో కూల్చివేసిన అనేక ఆలయాలను పునర్నిర్మాణం చేశారని చెప్పారు. తొలుత ఆలయ నిర్మాణ కమిటీ తరఫున మంత్రి రజినిని శాలువాతో సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు కావటి ఉదయచంద్ర విక్రమ్ నాయుడు, 20వ డివిజన్ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కంతేటి శ్యామ్ శేఖర్, ఆలయ కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, వీరయ్య, అప్పారావు, జనార్దన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పోలీసుల కవాతు



**వేటపాలెం, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బుధవారం వేటపాలెం ఎస్సై జి సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధుల మీదుగా పోలీసులు, బిఎస్ఎఫ్ స్పెషల్ పార్టీ సిబ్బంది తో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై జి సురేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎలా ంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ ముందస్తు కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా నిర్భయ ంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో ఏఎస్ఐ శామ్యూల్, పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

# పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన సదస్సు



**వేటపాలెం, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో గ్రామంలోని సారస్వత నికేతనం లో బుధవారం పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోస్టుమాస్టర్ షేక్ రేష్మ మాట్లాడుతూ జనంలోకి మనం అనే సరికొత్త నినాదంతో ప్రజలకు పోస్టల్ డిపార్ట్మెంట్ తరఫున ప్రజలకు అందిస్తున్న పలు రకాల పోస్టల్ పొదుపు పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పోస్టల్ ఖాతాలు విరివిగా ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటేశ్వర్లు, శివరామకృష్ణ, గంగాధర్ రావు, గ్రామంలోని పలువురు పెద్దలు, మహిళలు, పోస్టల్ ఏజెంట్స్, పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పు వైసీపీ నుండి టీడీపీలోకి భారీ చేరికలు



**గుంటూరు సిటీ, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** 13వ డివిజన్ టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా, తాడిబోయిన చిన్న బుజ్జి,చాందిని ప్రసాద్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ 13వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ ముస్తఫా తో పాటు వైసీపీ లోని 100 కుటుంబాలు గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసీర్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది. మొహమ్మద్ నసీర్ పార్టీ కండ్వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, హరి, రాము, రాజ్య లక్ష్మి, ధృతిక్, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల వార్షిక తనిఖీ



**వేటపాలెం, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** మండలంలోని దేశాయిపేట గ్రంథాలయం, వేటపాలెం సారస్వత నికేతనంను బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి వార్షిక తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయ సెస్సు బకాయిలను సకాలంలో వసూలుకు కృషి చేయాలని, గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి సభ్యుల సంఖ్యను, రీడర్ షిప్ ను పెంచాలన్నారు.

రికార్డుల పరిశీలన అనంతరం సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# వైఎస్సార్సీపీలో చేరిన తాడువాయి టీడీపీ నాయకులు 5 వార్డ్ మెంబర్ ను కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



**పెదకూరపాడు మార్చి 20 (ఆంధ్రపత్రిక):** పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారు. అచ్చంపేట మండలం తాడువాయి గ్రామానికి చెందిన టీడీపీ పంచాయితీ 5వ వార్డు మెంబర్ మంద ఇమ్మానియేల్, కొవ్వూరి నాగరాజు తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు.

ఎమ్మెల్యే నంబూరు శంకర రావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబో యే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచే యాలని సూచించారు. వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసరమొచ్చి నా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు.

# గుంటూరులోని సహజవనరుల్ని దోచుకున్న చరిత్ర టీడీపీది

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



**గుంటూరు, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఈ రాష్ట్ర ప్రజలు చంద్రబాబునాయుడిని శాశ్వతంగా నమ్మే పరిస్థితులే లేవని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు లాడ్జి సెంటర్, బ్రహ్మం వీధిలో ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఉమ్మడోజు నాగేశ్వరాచారి, కల్యాణ మండప నిర్మాణ కమిటీ సభ్యులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దైవదర్శనానంతరం బయటకు వచ్చాక మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని నాయకుడిగా, చరిత్రలో చీకటి అక్షరాలతో చంద్రబాబు నాయుడు మిగిలిపోతాడని దుయ్య బట్టారు. ఎన్నికలు వస్తే చాలు అలవిగాని హామీలు ఇవ్వడం చంద్రబాబు నాయుడికి అలవాటు అని, అధికారంలోకి వస్తే.. ఆ హామీలన్నిటినీ తుంగలో తొక్కడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని ధ్వజమెత్తారు. తెలుగుదేశంపార్టీ నాలుగు దశాబ్దాలుగా బీసీలను ఓటు బ్యాంకుగానే చూసిందే తప్ప, ఆచరణలో వారికి ఎలాంటి మేలు చేయలేదని దుయ్యబట్టారు. జగనన్న మాత్రం బీసీలను బ్యాక్ బోన్ క్యాస్టులుగా గుర్తించి అందలం ఎక్కించారని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో బీసీలను చిన్నచూపు చూశారని, ఇప్పుడు ఎన్నికలు రావడంతో మళ్లీ బీసీ జపం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి వెంట ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం





**బాపట్ల ,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** బాపట్ల మరుప్రోలు వారి పాలెం లో జరిగిన అగ్ని ప్రమాదానికి బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేసిన నరేంద్ర వర్మ స్పందించారు వారికి కావాల్సిన సహాయం కోసం ఏర్పాట్లు చేశారు మరియు వారి పరామర్శించి వారికి అండదండగా ఉంటానని తెలియపరిచారూ బాపట్ల మండలం, మరుప్రోలువారి పాలెంకు చెందిన మున్నం చిన్న కొండలు రెడ్డి ఇల్లు అగ్నిప్రమాదం కు గురికాగా బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, పార్టీ ల ఉమ్మడి MLA అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తో కలసి వెళ్లి భాధితులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏదైనా జాతీయ బ్యాంక్లో కొత్తగా ఖాతా తెరవాలి: జేసీ శ్యాంప్రసాద్



**రెంటచింతల మార్చి 20 (ఆంధ్రపత్రిక):** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఏదైనా జాతీయ బ్యాంక్లో కొత్తగా ఖాతా తెరవాలని 101 మాచర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ బూత్లను పరిశీలించారు. అలాగే సత్రశాలలోని కృష్ణానది సమీపంలోని టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 288 పోలింగ్ బూత్లకు గాను 140 పోలింగ్ బూతులను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. సిఆర్ పిఎఫ్ బలగాలు ఆయా బూతులో అందుబాటులో ఉంటాయన్నారు.

18 ఏళ్లు నిండిన వారు. ఓటు కోసం ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకుంటే తరువాత పరిశీలించి చర్యలు చేపడతామన్నారు సీ విజిల్ యాప్ ను వినియోగించుకోవాలన్నారు. ప్రజలంతా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రిగ్గింగ్, దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వలంటీర్లు ప్రచారం చేయకూడదన్నారు. ఈయన వెంట ఎస్ఈ వెంకటరమణ, సహాయ ఎన్నికలాధికారులు ఎస్.రామ మోహన రావు,పి.శంకరావు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారి పాపయ్య ఆర్ కాంతారావు,డీటీ బ్రహ్మయ్య ఎస్ఐ కేవీ నారాయణరెడ్డి, సెక్టార్ ఆఫీసర్లు సుధాకర్ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ తేరు అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రాసన వేడుక



**బాపట్ల ,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు లోని అప్పికట్ల సెక్టార్ ఈ తేరు గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో బుధవారం పౌష్టిక ఆహార పక్షోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా పోషణ వేడుక అన్న ప్రాసన వేడుక నిర్వహించారు. కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ అప్పికట్ల సెక్టార్ సూపర్వైజర్ కే కుమారి , గ్రామ సర్పంచి డి మార్తమ్మ , సచివాల యం ఏఎన్ఎం ఉష, ఎమ్మెస్కే వెంకట్ లక్ష్మి, అంగనవాడి కార్యకర్త కే .గీత తల్లులు హాజరయ్యారు. 9 మార్చి నుండి 23 వరకు పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం జరుగుతుంది.

# విడదల రజనీ వ్యవహారంపై ఎన్నికల కమిషన్ స్పందించాలి

## టీడీపి బీసీ సీనియర్ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య



**గుంటూరు, మార్చి 20(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర మంత్రి విడదల రజిని సీటు కోసం డబ్బులు తీసుకుం దంటూ సొంత పార్టీ నేత ఆరోపించడం బోగస్ ఓట్లు చేర్పించడానికి ప్రయత్నించి అభాస్ పాలు కావటం,పాస్టర్లకు కానుకలు పంపిణీ చేయడం వంటి వివాదాస్పద విడదల వ్యవహార శైలిపై తక్షణం ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,సీనియర్ టిడిపి బీసీ నాయకులు డాక్టర్ నిమ్మల శేషయ్య డిమాండ్ చేశారు. బుధవారం గుజ్జనగుండ్ల లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైనప్పటి నుంచి విడదల రజని అనేక వివాదాలతో ప్రజాస్వామ్య వ్యవస్థను దిగజారుస్తుందన్నారు. విడదల రజనీపై సొంత పార్టీ నేతలే ముడుపులు తీసుకుందనే విషయం సిఎంఓ వరకు ఫిర్యాదులు వెళ్ళటం లాంటి అంశంపై ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులు కాగా నే బోగ స్ ఓట్లు చేర్పించేందుకు విడుదల రజిని ప్రయత్నించడం పైన కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రశాంతంగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో మతాల పేరుతో ఓట్లను కొల్లగొట్ట డానికి నగదు పంపిణీ చేయడం ఎన్నికల నియమావళికి విరుద్ధమన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రహస్యంగా కుల సమావేశాలు ప్రోత్సహిస్తూ నగదు ఆశ చూపించడం సిగ్గుచేటు అన్నారు. విడదల రజిని ఎన్ని కుయుక్తులు పన్నినా పశ్చిమ నియోజకవర్గంలో ఘోర ఓటమి పాలవడం తథ్యం అన్నారు. చిలకలూరిపేటలో మంత్రి దందాలను చూసి పశ్చిమవాసులు విడుదల రజనీకి ఓటుతో బుద్ధి చెప్పడం తథ్యమన్నారు.

**ఓటమి భయంతోనే టిడిపి జనసేన నేతలపై దాడులు**

పత్తిపాడు నియోజకవర్గంలో ఓటమి భయంతోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన అనుచరులతో టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు పై దాడులకు ప్రోత్సహిస్తున్నారని, అలాగే తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామ జనసేన నేతపై వైసీపీ శ్రేణులు దాడి చేయడం దారుణమని డాక్టర్ నిమ్మల శేషయ్య ఆరోపించారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమితో ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘోర పరాజయం తప్పదని భావించి అభ్యర్థులపై భౌతిక దాడులకు తెగబడుతున్నారన్నారు. వైకాపా రాక్షస పాలనకు చరమగీతం పాడటానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు.

# వైసిపి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఎజెండాతోనే ముందుకు సాగుదాం

## వైసిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య

**గుంటూరు , మార్చి 20( ఆంధ్రపత్రిక ):** గుంటూరు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ ఎజెండానే ముందుకు సాగాలని వైసిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని నగరంలోని ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిలారి రోశయ్య మాట్లా డారు ఈ సమావేశంలో ప్రభు త్వ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు లేళ్ల అప్పిరెడ్డి, తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, నగర తూ ర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నూరి ఫాతిమా, పశ్చిమ సమన్వయకర్త విడుదల రజిని మంగళగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మురుగుడు లావణ్య, పొన్నూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కంద్రు కమల పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందించిన ఘనత రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నవరత్నాల పథకాలను గ్రామ వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా గడప వద్దకే చేర్చడం జరిగిందన్నారు రానున్న రోజుల్లో టిడిపి నేతల అవినీతి అక్రమాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పేద పొడుగు బలహీన వర్గాల ప్రజల అభి వృద్ధి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ రాష్ట్రంలో ఒక విప్లవాత్మకమైన ప్రజా సంక్షేమ పాలన అందించి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దిన జగన్మోహన్ రెడ్డి నేతృత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోసారి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు అయి ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.





# రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజల సిద్ధం

## తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా

**గుంటూరు : మార్చి 20( ఆంధ్రపత్రిక ):** రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరల సీఎం చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు వైస్సార్సీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్య ర్థి నూరిఫాతిమా తెలిపారు. బుధవారం ప్రగతి నగర్‌లో ఇంటి-ఇంటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిపొందిన వారికి వివరి స్తూ రాష్ట్రంలో రానున్న ఎన్నిక ల్లో జగన్మోహన్ రెడ్డిని గుం టూరు తూర్పు నియోజకవర్గంలో తనని గెలిపించాలని ఆమె ఆకాంక్షించారు. ఎల్లో మీడియా దుష్ట చతుర్యం నమ్ముకు ని టీడీపీ జనసేన బీజేపీలు ముందుకు వెళ్తుంటే రాష్ట్ర ప్రజలను నమ్ముకుని వారినే స్టార్ క్యాంపెనర్లుగా భావిస్తున్న జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చెయ్యాల్సిన బాధ్యత మనందరి పై వుం దని అన్నారు. ముఖ్యం గా గుంటూరు తూర్పు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముం దుకు సాగుతున్న నేపద్యం లో రానున్న రోజులలో మరింత ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొలవరపు జ్యోతి, వైసీపీ నేతలు పొలవరపు వేంకటేశ్వరరావు, మాదాసు మాధవ్, అల్లం గోపి, సాదం సురేష్ బాబు, స్వర్ణలత, మాధవ చిన్న, లీలా నాని , చంటి, ఆనంద్,శ్యామ్, సాంబ, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మంపాడులో పోలీస్ కావత్

**పెదకూరపాడు మార్చ్ 20 (ఆంధ్రపత్రిక):** మండలంలోని సమస్యాత్మక గ్రామమైన ఖమ్మం పాడు లో మంగారావు ఆధ్వర్యంలో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా మంగారం మాట్లాడుతూ రాబోయే సార్వత్తులు ఎన్నికల్లో ఎలాంటి భయాందోళన లేకుండా ప్రతి ఒక్క ఓటరు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

గ్రామాల్లో అల్లర్లకు పాల్పడిన హింసాత్మక సంఘటనకు పాల్పడిన కఠిన చర్యలు తప్పు అన్నారు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటర్లు ప్రలోభాలకు లోను గాకుండా సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని కోరారు వారి వెంట ఎస్సై విప్పర్ల వెంకట్రావు ఉన్నారు.



# జాకేరులో వైభవోపేతంగా శ్రీరామాలయ 10వ వార్షికోత్సవం

**భక్త పారవశ్యంతో స్వామీజీ సారధ్యంలో స్వామి వారి ఊరేగింపు- అన్నసమారాధనలో పాల్గొన్నవేలాది మంది భక్తులు -అందరినీ ఆకట్టుకున్న ఎడ్ల పందాలు**





**వేపాడ,మార్చి,20(ఆంధ్రపత్రిక):** మండలంలోని జాకేరు గ్రామంలో శ్రీరామాలయ10వ వార్షికోత్సవం మంగళ,బుధవారాల్లో వైభవంగా జరిగింది. తొలిరోజు మంగళవారం ఉదయం నుంచి యజ్ఞ యాగాదులు,పూజా కార్యక్రమాలు నిర్వహించగా రాత్రి 7గంటల నుంచి బైటో భజన బృందాలచే భజన కార్యక్రమంలు చేపట్టారు.అలాగే బుధవారం ఉదయం నుంచి స్వామి వారి కళ్యాణం, ఊరేగింపు కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శ్రీదుర్గా మహాపీఠం పీఠాధిపతుల సారధ్యంలో జరిగిన స్వామి వారి ఊరేగింపులో వందలాది మంది భక్తులు,మహిళలు పాల్గొని భజనా కార్యక్రమాలు చేపట్టారు.మధ్యాహ్నం 12గంటల నుంచి ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.

వర్షం కారణంగా కొంతసేపు అంతరాయం కలిగినప్పటికీ సాయంత్రానికి తెరుపు ఇవ్వడంతో ఎడ్ల బండ్ల పరుగు పందాలు జరిపించారు.అలాగే రాత్రి 7గంటల నుంచి పల్సర్ బైక్ ఫేమ్ కండక్టర్ ఝాన్సీ బృందం వారి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం వర్షం కారణంగా నిలిపివేయడం జరిగింది.గ్రామ సర్పంచ్ బుద్ద చిన్నమ్మలు,అప్పల నాయుడు దంపతుల సారధ్యంలో జరిగిన స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**అరకులోయ,మార్చి,20(ఆంధ్రపత్రిక):** అరకులోయ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అరకు పార్లమెంట్ ,అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. సిపిఎం పార్టీ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఆదివాసుల హక్కులు చట్టలు రక్షణకై నిరంతరం పనిచేస్తున్న అభ్యర్థులకే ఆదివాసులు మద్దతు ఇవ్వాలని అన్నారు.గిరిజన ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ అనేక పోరాటం నిర్వహించింది .సాగులో ఉన్న రైతులకు పోడు భూమి పట్టాలు సాధించుకున్నది. మంచినీరు రోడ్డు గిరిజనులు పండిస్తున్న పంటల గిట్టుబాటు ధర కోసం విద్యా, వైద్యం అందరికీ అందాలని నిరంతరం పోరాడుతుంది. జివో నెంబర్ 3 చట్టబద్ధత కోసం వన్ బై సెవెంటీ చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని దశలవారీగా అనేక పోరటలు చేస్తుంది అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితి గిరిజన ప్రాంతంలో మతాలవారీగా ప్రాంతాలవారీగా కులాల వారీగా విభజిస్తూ ఆదివాసుల ఐక్యతను భారత రాజ్యాంగంలో దెబ్బతీస్తున్నటువంటి బిజెపిని బిజెపి కి వంత పాడుతున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీ అభ్యర్థులను ఓడిస్తేనే ఆదివాసులకు మనుగడ ఉంటుందని అన్నారు. సిపిఎం పార్టీ ఆదివాసుల హక్కుల రక్షణ కోసం ఆదివాసి ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పోట్లాడుతున్న అభ్యర్థులను పేదల గొంతుకై అసెంబ్లీ పార్లమెంట్లో మన సమస్యలు వినిపించడానికి అవకాశం ఉంటుంది. కార్మికుల సమస్య ఆదివాసి గిరిజనుల సమస్య మన ప్రాంత అభివృద్ధి కోసం ఏ రోజు కూడాను బిజెపి,వైసీపీ టిడిపి, జనసేన పార్టీలు చర్చలు చేయడం లేదు.గిరిజన ప్రాంత సమస్యలు అసెంబ్లీ పార్లమెంట్లో చర్చ జరగాలంటే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లయితే మన కోసం మన ప్రాంత అభివృద్ధి కోసం పోరాటం చేస్తారన్నారు . సిపిఎం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేసి ఆదివాసి గిరిజనులకు చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు నేడు కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కార్యదర్శి పి బాలదేవ్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కిండంగి రామారావు, వి .వి.జయ సుంకరమెట్ట సర్పంచ్ గిన్నిలి చిన్నబాబు పద్మాపురం ఉపసర్పంచ్ జన్ని బాగత్ రామ్ సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గత్తుం బుజ్జిబాబు పాంగి రామన్న, కె.మొద్దు, టి.జోషి అప్పన్న ,కోగెస్, అప్పలస్వామి, సిహెచ్ గురుమూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయాంజనేయునికి మాజీ మంత్రి గంటా ప్రత్యేక పూజలు

**విశాఖపట్నం, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం కణమాం శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట బుధవా రం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా వేద పండితుల వేద మంత్రాలు కళశంతో స్వాగతం పలికారు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



## వల్లంపూడిలో పూర్తి చేసిన రామాలయ నిర్మాణం

**ఈ నెల 25,26,27 తేదీలలో వైభవంగా జరగనున్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు.**

**రాజమండ్రి నుంచి గ్రామానికి చేరిన విగ్రహాలు.**

**వేపాడ,వల్లంపూడి గ్రామాలలో భక్తి పారవశ్యంతో ఊరేగింపు.**




**వేపాడ,మార్చి,20( ఆంధ్రపత్రిక):** మండలంలోని వల్లంపూడి గ్రామంలో శ్రీసీతారాములు వారిఆలయ నిర్మాణం పూర్తి చేయడంతో గ్రామ పెద్దలు విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపేందుకు రంగం సిద్దం చేస్తున్నారు.గ్రామస్థుల సహకారానికి తోడు ఎండోమెంట్ నిధులు కూడా మంజూరు చేయగా ఆలయ నిర్మాణం అద్భుతంగా చేపట్టారు.ఈ మేరకు ఈనెల 25,26,27 తేదీలలో విగ్రహ ప్రతిష్టామహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపేందుకు దైవజ్ఞులు నిర్ణయించడంతో అందుకనుగుణంగా శ్రీసీతారాముల వారి విగ్రహాలను రాజమహేంద్రవరం లో రూపు దిద్దుకోగా బుదవారం గ్రామానికి వాటిని తీసుకు వచ్చి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేపాడ వల్లంపూడి గ్రామాలలో భారీ ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు సాంప్రదాయ పద్దతిలో దుస్తులు ధరించి ఘటాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయండి

**విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నోడల్ ఆఫీసర్,**

**3వ జోనల్ కమిషనర్ జె .విజయలక్ష్మి.**



**విశాఖపట్నం, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** మే నెల13 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై ఫిర్యాదులు స్వీకరించబడునని విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నోడల్ ఆఫీసర్, జోన్-3 జోనల్ కమిషనర్ జె. విజయలక్ష్మి బుధవారం తెలిపారు .విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై జోన్ 3 కార్యాలయంలో ప్రత్యేకించి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయడమైనదని, సంబంధిత ఫిర్యాదుల కొరకు 0891-2746314 నెంబర్ కు ఫోన్ చేయవచ్చునని, ఈ కాల్ సెంటర్ నందు 24 గంటలు ఫిర్యాదులు స్వీకరించబడునని ఆమె తెలిపారు. ఎన్నికల నిర్వహణపై దిగువ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం కూడా బుధవారం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు.

## ఆంజనేయ స్వామి గుడిలో ఎమ్మెల్సీ చంద్రగిరి దంపతుల ప్రత్యేక పూజలు



**గుంటూరు సిటీ, మర్చి 20(ఆంధ్రపత్రిక):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని కొరిటపాడు నందు 44 వ వార్డు ప్రెసిడెంట్ వల్లి వీరారెడ్డి, కార్పొరేటర్ వల్లి హేమలత ఆహ్వానం మేరకు ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవము, రామాలయం నందు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం 25 వ వార్డు కార్పొరేటర్ చంద్రగిరి కరుణ కుమారిలు పాల్గొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర కార్పొరేటర్ డైరెక్టర్స్, కార్పొరేటర్స్,వార్డు ప్రెసిడెంట్, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల మాధవి భారీ మెజారిటీ గెలుపుకు తెలుగు యువత నిర్విరామ కృషి.

**జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ**



**గుంటూరు : మార్చి 20(ఆంధ్రపత్రిక):** పిడుగురాళ్ల మాధవిని భారీ మెజారిటితో గెలుపుకు తెలుగుయువత విభాగం సైనికుల మాదిరిగా నిర్విరామ కృషితో గుంటూరు పశ్చిమ సీటును చారిత్రక విజయాన్ని అందిస్తాం అని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ టిడిపి జనసేన బిజెపి అభ్యర్థిగా ప్రకటించబడిన పిడుగురాళ్ల (గల్లా) మాధవి గుంటూరు పశ్చిమ ఎన్నికల కార్యాలయం జిటి రోడ్డు నందు ప్రారంభోత్సవం సందర్భముగా గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి మాధవి విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఎన్నికల్లో గుంటురు పశ్చిమ అభ్యర్థి విజయంతో పాటు పార్లమెంటు పరిధిలోని ఎంపి పెమ్మసాని మరియు ఏడుగురు అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని సాయి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాసరావు,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్సులు పూసల శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు,కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జునరావు, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామకృష్ణ, శేషాద్రి సాంబశివరావు, బుల్లా కుమార్ బాబు, సన్నపు ఆదిత్యరెడ్డి, కళ్యాణ్, శ్రీధర్ తథితరులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

## అత్యంత చాకచక్యంగా గంజాయి అక్రమ రవాణా 16 ప్యాకెట్లు 32,980 కేజీలు గంజాయి స్వాధీనం

**ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి. అవార్డులు నగదు బహూకరణ జిల్లా ఎస్పీ శ్రీ కె.వి.మురళీకృష్ణ , హర్షం**



**అనకాపల్లి, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** అత్యంత చాకచక్యంగా గంజాయ్లఅక్రమ రవాణాకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీస్రు సిబ్బందికి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ప్రశంసలు నగదు రివార్డులు ప్రకటించారు వివరాల్లోకెళ్తే. బుధవారం తెల్లవారుజామున. 5 గంటలకు సబ్బవరం పి.ఎస్ క్రైమ్ నెంబర్:82/24 గంజాయి కేసులో పోలీస్ సిబ్బంది పి.సి:2008, పి.పరదేశి నాయుడు, హెచ్.జీ:557 జె.నాగేశ్వరరావు లు విధులు నిర్వహిస్తుండగా అనుమానాస్పదం గా వెళ్తూ, పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఎంతో చాకచక్యంతో ఆటోను నిలువరించి, తనిఖీ చేయగా (16 ప్యాకెట్లు) 32.980 కేజీల గంజాయి లభ్యమయింది. చింతపల్లి నుండి సబ్బవరం మీదుగా తుని కి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని, ఒక ఆటో, 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ గారు ప్రశంసించి, నగదు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూలి ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు స్టాటిక్ చెక్ పోస్ట్ లు, డైనమిక్ చెక్ పోస్ట్ లు, గస్తీ పోలీస్ సిబ్బంది ముమ్మర తనిఖీలు నిర్వహించి అక్రమ గంజాయి, నాటు సారా, మద్యం రవాణా అరికట్టాలని, నగదు ఇతర ఉచిత కానుకలు పంపిణీ నిరోధించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు

## 18 కోట్లతో 84వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు

**84 ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు**



**అనకాపల్లి, మార్చి 20 (ఆంధ్రపత్రిక):** జోన్ 84 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం రింగ్ రోడ్డు శ్రీ సాయి సమావేశ మందిరం నందు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు 84 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది .ఈ సందర్భంగా నీలబాబు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో కార్పొరేటర్ గా నా భార్యను గెలిపించి నేటికీ మూడు సంవత్సరాలు కావస్తుందన, సుమారుగా 18 కోట్ల రూపాయలతో వివిధ ప్రాంతాలలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు, అధికారం లేకపోయినప్పటికీ అధికారులు సహాయ సహకారాలతో నిధులు మంజూరు అయ్యాయని భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ని అన్నారు ...కావున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఈ నారా చంద్రబాబునాయుడు గారు పొత్తులో భాగంగా బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొణతాల రామ కృష్ణ గెలిపించాలని కోరారు, ఈ సందర్భంగా 84 వ వార్డు సీనియర్ కార్యకర్తలు పలువురు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎప్పటినుండో సేవలందిస్తున్న కార్యకర్తలను గుర్తించి తగున్యాయం చేయాలని కోరారు, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, సిరసపల్లి సన్యాసిరావు, సాలాపు మోహన్, కసిరెడ్డి సత్యనారాయణ, బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్మోహన్రావు కోట్ని రాంబా బు,తల్లారి లక్ష్మి ప్రసాద్, కోట్ని రామకృష్ణ కొణతాల రత్నకుమారి, శిరసపల్లి సత్తిబాబు. పెనుమత్త సాయిరాజు, పిల్లా తారకేశ్, రేబాక ఈశ్వరఅప్పారావు, శ్రీకాకుళం గణపతి భత్తుల శ్రీనివాసరావు, మామిడి రాధాకృష్ణ కాంద్రేగుల జగదీష్ కర్రి కృష్ణ మింద్రాన శ్రీనివాసరావు రేపాక లోవరాజు విలీన గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్లను ప్రభుత్వం, సమాజం ఆదరించాలి

**జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైసాని కైలాసనాద్**




**గుంటూరు : మార్చి 20( ఆంధ్రపత్రిక ):** సీనియర్ సిటిజన్ల జీవితానుభవాలను ప్రభుత్వాలు, , సమాజం, కుటుంబాలు ఎంత వినియోగించుకుంటే ఆ సమాజం, ప్రభుత్వాలు ఆరోగ్యకరమైన దిశగా నడుస్తాయని జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైసాని కైలాసనాద్ పేర్కొన్నారు. అసోసియేషన్ నాలుగవ సర్వసభ్య సమావేశం స్థానిక ఓవర్ బ్రిడ్జి పక్కన గల సంఘ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరిపారు. 60 మంది సీనియర్ సిటిజనులకు ఆక్సిలేట్ ల్యాబ్స్ సహకారంతో పూర్తి రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షత వహించిన అధ్యక్షులు కైలాస్ నాథ్ మాట్లాడుతూ 2007 వయోవృద్ధుల తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టాన్ని ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేసేల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజెన్ల రైల్వే కన్సెషన్ ను పున రుద్ధరించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ బస్సులలో 25 శాతం ఉన్న ప్రయాణ రాయితీ 50% పెంచేలా చూడాలన్నారు. సంఘాన్ని బలోపేతం చేసే దిశలో జిల్లాతో పాటు గుంటూరు నగరం లోని అన్ని పేటలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. వృద్ధాప్య పెన్షన్ను 3000 రూపాయల నుండి 500%ూ% రూపాయలకు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్రఅసోసియేషన్ ఉపాధ్యక్షులు యు వి వి సాగర్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ ఎం జి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాంబాబు, కోశాధికారి కే కామేశ్వరరావు, సలహాదారు వల్లూరి సదాశివరావు ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశాభివృద్ధి




**పెదకూరపాడు,మార్చి 20 (ఆంధ్రపత్రిక):** దేశాభివృద్ధి యువత చేతుల్లోనే ఉందని, దేశం పురోగమించాలంటే మంచి నాయకత్వం ఉండాలని,ఆ అవకాశం భారత రాజ్యాంగం మనకు ఓటు హక్కు ద్వారా కల్పించిందని పులిచింతల డిప్యూటీ కలెక్టర్, పెదకూరపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కందుల శ్రీరాములు అన్నారు. పెదకూరపాడులోని కాకతీయ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో యువతీ యువకులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఓటును వేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి సమర్థవంతమైన నాయకత్వానికి ఓటు వేయాలని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవడం అభినందనీయమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. రోటరీ క్లబ్ నిర్వాహకులు శీలంనేని సాంబశివ రావు మాట్లాడుతూ ఓటు విలువ తెలియక ఎంతోమంది ఓట్లు వేయడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఓటు వజ్రాయుధమని అన్నారు. కాకతీయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఈ అశోక్ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో కాకతీయ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఓటు పై అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూడి సాంబశివరావు,జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, నిర్వాహకులు దాసరి విజయ్ బెన్నిబాబు,ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ తులసీరామ్ తదితరులు మాట్లాడారు. ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేశారు.

## 216 జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్న ఎన్సిసి. అధికారి బాబ్జి రాజు



**నరసాపురం/మొగల్తూరు మార్చి 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో 216 జాతీయ రహదారిపై వాహనాలను మొగల్తూరు మండల కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అధికారి, ఎంపీడీవో జి బాబ్జి రాజు మంగళవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను జాతీయ రహదారిపై నిలిపివేసి ప్రత్యేక ఆరా తీసి వాహనాలను వదిలేశారు.

## భూపతి సేవలను అభినందించిన కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ నాయుడు



**నరసాపురం మొగల్తూరు మార్చి 20 (ఆంధ్రపత్రిక):** నరసాపురం గడ్డిబజార్ అయ్యప్ప స్వామి ఆలయంలో వేంచేసియున్న సాయి నాథునికి మాజీ వైస్ చైర్మన్ భూపతి నరేష్ దంపతుల ఆర్థికసా యంతో తయారుచేయించిన మకర తోరణం, సింహాసనం, కలశా లను కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నా యుడు చేతుల మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా రామ్మో హన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ఉండాలని అన్నారు. ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న భూపతి నరేష్ దంపతులను అభినందించారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారినీ శాంతి మౌనిక




**నరసాపురం/మొగల్తూరు మార్చి 20 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామంలో 216 జాతీయ రహదారిపై మొగల్తూరు మండలం ఎన్నికల ఫ్లయింగ్ స్క్వేడ్ అధికారిని మారంపూడి శాంతి మౌనిక ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ యు రాజేందర్, సిబ్బంది శ్రీనివాస్ జి మోహన్రావు ఎన్ దేవానంద్ తదితరులు కృష్ణాజిల్లా నుండి తూర్పుగోదావరి జిల్లా వెళ్లే ప్రతి వాహనాన్ని ఆపి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.

## సామాజిక సేవ వాసవి మాత వరం

**డి ఎస్ కళ్యాణ మందిరం మేనేజింగ్ ట్రస్టీ దోగిపర్తి అనంత సాంబశివరావు**



**గుంటూరు : మార్చి 20( ఆంధ్రపత్రిక ):** తమ తండ్రి కీర్తిశేషులు దోగిపర్తి సుబ్బారావు వ్యాపార ద్వారా సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని ట్రస్ట్ ద్వారా సమాజంలోని పేద బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాల కోసం ప్రతి సంవత్సరం ఖర్చు చేయటం వాసవి మాత వరంగా భావిస్తున్నట్లు డి.ఎస్ కళ్యాణ మందిరం ట్రస్టీదోగిపర్తి అనంత సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక బ్రాడీపేట హంస జూలర్స్ లో పేద విద్యార్థులకు రెండు లక్షల రూపాయలు ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా మరొక ట్రస్టీ శివ మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐదు లక్షల రూపాయలు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రతిభ, పేదరికం ఆధారంగా అందచేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సుజాత, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, రామారావు, లక్ష్మణరావు దీప్తి, హర్ష, చక్ర, ప్రత్యూష పాల్గొన్నారు

# ఘనంగా జర్నలిస్టులకు అభినందన సభ




**పోరుమామిళ్ల, మార్చి 20,(ఆంధ్రపత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో బుధవారం బద్వేల్ నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కార్యవర్గ సభ్యుల కోసం ఘనంగా అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బలరామిరెడ్డిని, ప్రధాన కార్యదర్శి ఖాజావలిని, గౌరవ సలహాదారు గురుస్వామిని, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రయ్యను, సంయుక్త కార్యదర్శి బాలాజీని, కోశాధికారి రసూల్ పలువురు సభ్యులను జర్నలిస్ట్ మిత్రులు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యత, అభివృద్ధి, అభ్యున్నతి, హక్కుల సాధన, సమస్యల పరిష్కారం దిశగా అందరం కలిసి పనిచేస్తామని, జర్నలిస్టు మిత్రులకు అండగా ఉంటామని, వారి గౌరవాన్ని పెంపొందిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిచ్చయ్య, వార్త ఓబుల్ రెడ్డి, స్నేహ టివి రాజశేఖర్, హెచ్ 9 విజయకుమార్, హెూప్ టివి నరసింహ,ఈరోజు మౌలాలి, ప్రజాశక్తి రాజు, సూర్య జగదీశ్వర్ రెడ్డి, ఏవి తెలుగు ప్రవీణ్ బాబు, హెచ్ 9 అయ్యావారయ్య, శ్రీనివాసులు, గురయ్య, బాల సుబ్బయ్య, ఓబయ్య,యోహాన్, శ్రీను, పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలి




**ఎమ్మిగనూరు, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** మూడు చోట్ల నియోజకవర్గాల్లో జరిగే మేమంతా సిద్ధం సభలను విజయవంతం చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలులో మేమంతా సిద్ధం సమన్వయ సమావేశం ముఖ్య అతిథిగా మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరై సిద్ధం సభల పోస్టర్ అవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ. ముఖ్యమంత్రి టూర్ కో ఆర్డినేటర్ తలశిల రఘురామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని నాయకులు. కార్యకర్తలు కలిసికట్టుగా సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చెన్నకేశవరెడ్డి. చక్రపాణి రెడ్డి. హాఫిజ్ ఖాన్. శ్రీ దేవమ్మ. కాటసాని రాంభూపాల్ రెడ్డి. ఎంపి అభ్యర్థి బివై రామయ్య. సమన్వయకర్త బుట్టా రేణుక. నియోజకవర్గం పరిశీలకులు. ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల గొంతు కోస్తున్న జగన్ రెడ్డి ?



**శ్రీకాళహస్తి, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పీఠం ఎక్కడానికి బడుగు బలహీన వర్గాలను రకరకాల జిమ్మిక్కులతో మోసం చేసి ఓట్లు దండుకున్న జగన్మోహన్ రెడ్డి తన అవసరం తీరగానే బిసిల గొంతు కోస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకు లు బుధవారం ఆరోపించారు. అభిమానిం చే నాయకుల సభలకు వెళ్ళడమే పెద్ద తప్పు అయినట్లు, ప్రకాశం జిల్లాకు చెందిన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, బిసి నాయకుడు పాముల అయిలయ్యను అతి కిరాతకంగా గొడ్డలితో దాడి చేసి చంపడం చూస్తుంటే జగన్ రెడ్డికి, అతని కార్యక ర్తలకు మనుషుల ప్రాణాలంటే విలువ లేదని తెలుస్తోందని ఆరోపించారు. ఇదేవిధంగా తమ తప్పులను ఎత్తి చూపుతూ, తమ అక్రమాలను ప్రజల ముందుకు తెచ్చి తమను దోషిగా ప్రజల ముందు నిలబెడుతున్నాడన్న అక్కసుతో తెలుగు దేశం పార్టీ, బిసి విభాగం చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షణ్ముగ రెడ్డిపై పుత్తూరులో మంత్రి రోజా అనుచరులు పైశాచికంగా దాడి చేయడం దారుణం అని ఖండించారు. అతి కిరాతకమైన ఫ్యాక్షనిస్టుగా ముద్ర పడిన రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న ఈ సి.యం.కి ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నా చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. ప్రజా పాలకులు అని ఎన్నుకుంటే ప్రజల పాలిట రాక్షసుల్లా తయారయ్యారని, అటువంటి వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల పనిబట్టే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. సొంత బాబాయ్ ని చంపిన వారికి సాధారణ మనుషులను చంపడం అంటే లెక్క లేని పని అని, అటువంటి కిరాతక జగన్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తరిమేద్దాం రండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, చిల్లకూరు మణి, చెంబేటి బాలయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా సాగిన

# శ్రీ బసవేశ్వర స్వామి రథోత్సవం



**మంత్రాలయం కోసిగి మార్చి 20 (ఆంధ్రపత్రిక):** కోసిగి మండల పరిధిలోని జంపాపురం గ్రామ ఇలవేల్పు శ్రీ.బసవేశ్వర స్వామి రథోత్సవం ప్రతియేటా ఫాల్గుణ మాసము దశమి బుధవారం రోజున అంగరంగ వైభవంగా సాయంత్రం సంధ్య వేళ రమణీయంగా సాగింది. ఎమ్మెల్యే శ్రీ.వై. బాలనాగిరెడ్డి గారి అదేశాల మేరకు కోసిగి మండల ఇంచార్జ్ శ్రీ.పి.మురళీ మోహన్ రెడ్డి గారిని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల వైసిపి నాయకులు సర్పంచులు యంపిటీసీలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీ.బసవలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న

# శ్రీ.పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి.....



**మంత్రాలయం కోసిగి మార్చి 20(ఆంధ్రపత్రిక):** కోసిగి మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ.బసవలింగేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ.పాలకుర్తి తిక్కారెడ్డి గారి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ.పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జ్ఞానేష్ గారు నాడిగేని అయ్యన్న వక్రాణి వెంకటేశ్వర్లు చిన్నభూంపల్లి నరసింహులు యంపీటీసీ రాజు జంపాపురం క్రిష్ణారెడ్డి నాడిగేని వీరయ్య రామయ్య గుండేష్ జనార్ధన్ చిర్తనకల్ నరసప్ప నర్సప్ప చింతకుంట మారయ్య హంపయ్య ఈరయ్య తిమ్మప్ప మారేష్ కోసిగి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా ప్రారంభమైన శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

## - మొదటిరోజు శ్రీ సీతారామలక్ష్మణులు తెప్పపై విహారం

**తిరుమల, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు బుధవారం సాయంత్రం వేడుకగా ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి కనువిందు చేశారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇఓ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ ఈ జగదీశ్వర్ రెడ్డి, విజిఓలు నంద కిషోర్, గిరిధర్ రావు, బాల్ రెడ్డి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.







# అభ్యర్థిత్వాన్ని పునః పరిశీలన చేయించాలి

- శ్రీకాళహస్తి ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి
- బొజ్జల సుధీర్ కి నా మద్దతు ప్రకటించలేదు
- వయసు రీత్యా నాకు ఒక అవకాశం ఇవ్వాలని
- టిడిపి అధిష్టాన దృష్టికి తీసుకెళ్తా
- శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



**శ్రీకాళహస్తి, మార్చి 20 (ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టిడిపి పార్టీ అధిష్టానం మరోసారి సర్వే నిర్వహించి అభ్యర్థిని పునః పరిశీలించాలని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎస్సివి నివాస గృహంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే టికెట్ కోసం నేను కూడా ప్రయత్నించానని అన్నారు. అయితే పార్టీ అధిష్టానం బొజ్జల సుధీర్ రెడ్డికి ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిందని, నా మద్దతు కోసం మా ఇంటి వద్దకు బొజ్జల సుధీర్ రెడ్డి వచ్చిన మాట వాస్తవమే అని అయితే ఇక్కడ జరిగింది ఒకటి బయటకి వెళ్లి సుధీర్ రెడ్డి చెప్పింది మరొకటి అని అన్నారు. సుధీర్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న మద్దతుదారులు తో కలిసి చంద్రబాబు నాయుడు కి మరోసారి సర్వే నిర్వహించి శ్రీకాళహస్తిలో ప్రజా బలం ఉన్న నాకు అవకాశం ఇస్తే పార్టీని గెలిపించుకుంటానని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తమ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్ని రకాలుగా తమ అభివృద్ధి చేశానని అన్నారు. 45 వేలు ఇళ్ల పట్టాలుకు సంబంధించి ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్స్ ఇప్పించామన్నారు. ఇచ్చామని అన్నారు. 38,000 ఇల్లు మంజూరు చేశామన్నారు. ఎంతో ఎంతో మంది నిరుపేదలకు ఇల్లు కట్టుకోలేని వారికి పదివేల యూనిట్ల మెటల్స్ కూడా అందించడం జరిగిందన్నారు. రాజీవ్ నగర్ ను కొత్త కాళహస్తిగా మార్చన ఘనత తమదే అన్నారు. ప్రస్తుతం ఈ రాజీవ్ నగర్ లో ఎక్కడ చూసినా ప్లాట్లు ఆక్రమించు కొని, దౌర్జన్యాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. శ్రీకాళహస్తి నియోజకవర్గమే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా 2500 దేవాలయాలకు దానధర్మాలు చేశానని తెలిపారు. ఎక్కడ సంపాదన ధ్యేయంగా కాకుండా నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా భావించిన పనిచేసిన ఘనత తమదన్నారు. ప్రస్తుతం రాజకీయాలు వీటికి భిన్నంగా ఉన్నాయని అన్నారు. ప్రతి పనికి మామూలు అన్నట్లుగా ప్రస్తుత రాజకీయం జరుగుతుందని సుతి మొత్తంగా విమర్శించారు. 40 సంవత్సరా లుగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో సేవలు చేశానని గుర్తు చేశారు. టిడిపి పార్టీ ప్రారంభం నుండి ఎన్నో సేవలు చేశామని మధ్యలో పార్టీ మారినప్పటికీ టిడిపి పార్టీలో తాము చేసిన సేవలు అధిష్టానం గుర్తించాలని కోరారు. త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి తమ్ము చెప్పాల్సిన విషయాలన్నీ చెప్పి అనంతరం తమ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఉసిరిత తమకు ఒకసారి టిడిపి అధిష్టానం ఇస్తే ప్రజాసేవ ఏ విధంగా చేయాలో తమ కోణంలో చేసి చూపిస్తామని అన్నారు. రాజకీయాల నుంచి కూడా ఇక దూరమవుతానని తమ మనోభావాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్రవాడ ముని రామయ్య, స్కిట్ మాజీ చైర్మన్ దశరథ, శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ నారాయణ, భాస్కర్ నాయుడు, దిలీప్, ముని రాజా నాయుడు, పలువురు పాల్గొన్నారు.

### టిడిపి ఎంపీ అభ్యర్థిగా

# అంబికాకు అవకాశం కల్పించండి



**హిందూపురం,మార్చి 20 (ఆంధ్ర పత్రిక) :** తెలుగుదేశం పార్టీ అధిష్టానం అంబికా లక్ష్మీనారాయణకు హిందూపురం ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించి అంబికాకు ఎంపీ టికెట్ ఇవ్వాలని ముకుమ్మడిగా తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి బలోపేతంతో పాటు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందిన అంబికా లక్ష్మీనారాయణకు రాబోవు ఎన్నికల్లో టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. హిందూపురం నియోజకవర్గంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. టిడిపి అధినేత పాదయాత్ర, నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో చురుగ్గా పాల్గొన్నారన్నారు. హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సుపరి పరిచితడుగా గుర్తింపు పొందాడన్నారు. టిడిపి బలోపేతానికి, సమాజ అభివృద్ధికి కృషిచేసిన అంబికా లక్ష్మీనారాయణకు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణలకు విన్నవించారు. కులాల సమీకరణలో వేరే వారికి పార్లమెంట్ స్థానం ప్రకటించిన టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం ముస్లిం మైనార్టీల ఐక్యమత్యంగా కృషి చేస్తామని తెలిపారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



**గూడూరు, ఆంధ్ర పత్రిక:** గూడూరు మండల పరిధిలోని చెన్నూరు, విందురూ గ్రామాల్లో రూరల్ సీఐ వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వంద మంది పారామిలిటరీ సిబ్బంది తో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటును నిర్భయంగా వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లను భయబ్రాంతులకు గురి చేస్తే చట్ట పరమైన చర్యలు చేపడతా మని హెచ్చరించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు ఓటు ను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

# పైసలిచ్చుకో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకో..

- కబ్జాదారులకు వంతపాడుతున్న గ్రామ రెవిన్యూ అధికారి
- ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పజెప్పుతున్న వైనం



**చౌడేపల్లి, మార్చ్20(ఆంధ్రపత్రిక) :** పైసలిచ్చుకో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకో అన్న చందంగా కబ్జాదారులకు వంతపాడుతున్నాడు ఓ గ్రామ రెవిన్యూ అధికారి. వివరాల్లోకి వెళితే మండలంలోని దుర్గసముద్రం గ్రామ పంచాయతీ,బుటకపల్లి సమీపంలో గల ఆంజనేయ స్వామి మాన్యం ప్రక్కనే వంక ఒకటి బుటకపల్లి పెద్దచెరువుకి అనుసందానంగా ఉంది. అయితే ఆ వంక బుటకపల్లి కొండక్రింద నుండి బుటకపల్లి చెరువు వరకు వర్షం పడితే వంకసాగనుంది. ఈ వంకకు తూర్పున దేవుడి మాన్యం ఉంది. పడమరగా దాదేపల్లికి చెందిన ముస్లింల భూములు ఉన్నాయి. ఆభూములకు దారికోసమని గ్రామ రెవిన్యూ అధికారి ముస్లింల వద్ద ఏదోమాట్లాడుకున్నాడని,ముస్లింలు కొంతనగదు తీసుకున్నారని తెలుస్తుంది. సదరు భూమిని ఖలీల్ సాహెబ్ ,రహీం,ఇనాయితుల్లా,బహదూర్,హైదర్ అందరూ కలిపి ఉలవగుంట వంకను పూర్తిగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అదే క్రమంలో బుటకపల్లి గ్రామానికి దాహార్తి తీరుస్తున్న బోరుబావిని సైతం ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. పాత బోరుబావిని పూర్తిగా ఆక్రమించుకున్నారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్న బోరుబావి వరకు ఆక్రమించుకుని రోడ్డు వేసుకున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం వారు వంకకు అడ్డుగా చెక్ డ్యాం కట్టి నీరు నిలువ ఉంచి గ్రామానికి ఉపయోగిస్తున్న నీటి మట్టం పెంచడమే ధ్యేయంగా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ఆక్రమణదారులు చెక్ డ్యాంను డెబ్బై శాతం పూర్తిగా పూడ్చివేశారు. అక్కడ ప్రస్తుతం వంకను చెక్ డ్యాంప్రక్కనే సన్నని కాలువ త్రవ్వి ప్రక్కకు వదిలారు,అలాగే అదే వంక బుటకపల్లి రోడ్డు వద్ద డ్యాం నిర్మాణము చేశారు. ఆ డ్యాంను సైతం ఒక ప్రక్క యాబైశాతం పూడ్చివేయడం జరిగింది. సదరు గ్రామరెవిన్యూ అధికారిపైన ఎన్నో అభియోగాలు వచ్చాయి. అసైన్డ్ భూముల విషయంలో ఒక్కొక్క ఫైలుకు దాదాపు పది నుండి ఇరవై వేలు వసూలు చేసినట్లు అభియోగాలున్నాయి. అంతే కాకుండా ఒకరి అనుభవంలో గల భూమిని ఇంకొక్కరి పేరున మార్చడం,సి.యల్.డి.పి భూముల విషయంలో ఈ మధ్య ఇతర రాష్ట్రాల వారికి భూములు అమ్ముతామని డబ్బులు తీసుకున్నట్లు వినికిడి. గతంలో కూడా ఇతను ప్రభుత్వ భూములకు అసైన్ మెంట్ పట్టాలిస్తామని డబ్బులు తీసుకుని పట్టాలివ్వనందుకు వివిధ పత్రికల్లో వార్తాకథనాలు ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం జరిగిన సమస్యపైన ఇతనిని వివరణ కోరగా పెద్దిరెడ్డి చెప్పడం వలన నేను వాళ్ళకు అనుమతి ఇచ్చానని తెల్పడం గమనార్హం. అక్కడ ఆక్రమణ గురించి విచారణ చేస్తున్నామని,దాదాపు ఐదారు ట్రాక్టర్లు ఎర్రమట్టి తీసుకుని అదేదారిగుండా వస్తున్నాయి. వీటికన్నింటికి అనుమతులు ఎవరిచ్చారు. అలాగే చెరువులో మట్టి పూడికతీతకు అనుమతులు ఎవరిచ్చారు. దీనిపైన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## తల్లిదండ్రులు పునీత జోజప్పను ఆదర్శంగా తీసుకోవాలి

**– రెవరెండ్ ఫాదర్ మోజేష్**





**తిరువూరు, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** దైవ కుమారునికి తండ్రిగా, సంరక్షకునిగా పునీత జోజప్ప చేసిన సేవలను కుటుంబ వ్యవస్థలో ప్రతి తండ్రి ఆదర్శంగా తీసుకోవాలని రెవ రెండ్ ఫాదర్ వేము మోజేస్ అన్నారు. తపస్కాల ధ్యాన కూటాలలో భాగంగా బుధవారం రాత్రి నీతిమంతుడు పునీత జోజప్ప మహోత్సవ వేడుకలను తిరువూరు ఆర్సియం చర్చిలో నిర్వహించారు. తనతో నిశ్చితార్థం జరిగిన మరియ తల్లి దేవుని ఆత్మ చేత గర్భం ధరించినప్పుడు మౌనంగా ఆమెను విడనాడాలని ఆలోచించిన జోజప్ప దూత మాటలు విని ఆ తల్లిని స్వీకరించి ప్రసవ సమయం దగ్గర నుంచి ఆ తల్లిని అంటిపెట్టుకొని లోక రక్షకుడు ఏసుక్రీస్తుకు జన్మను ఇచ్చేవరకు ఎంతో సపరిచర్యలు చేసి మంచి భర్తగా పేరు పొందారని తెలిపారు. హేరోదు రాజు దుష్టతలంపుల నుంచి బాల యేసును కాపాడేందుకు ఒక గాడిద సహాయంతో తాను నడుస్తూ మరీ తల్లిని, బాల యేసుని సురక్షిత ప్రాంతానికి చేర్చి శత్రువుల బారి నుండి తల్లిని బిడ్డను కాపాడి నిజమైన తండ్రిగా, సంరక్షకుడిగా జోజప్ప తన బాధ్యతలను నిబద్ధతతో నెరవేర్చి నీతిమంతుడు పునీత జోజప్ప తల్లి దండ్రులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పునీత జోజప్పను మాదిరిగా తీసుకొని తమ బిడ్డలను సంరక్షించి, మంచి భవిష్యత్తును ఇవ్వాలని సూచించారు. తిరువూరు విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ విజయకుమార్ జంగం తో కలిసి భక్తుల కోసం స్వస్థత ప్రార్థనలు చేశారు. దివ్య బలి పూజ సత్ప్రసాదం స్వీకరణ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## కోరుకొండలో భక్తులు ప్రసాద వితరణ



**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోరుకున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం, రాత్రి స్థానిక విరియాల వెంకట రెడ్డి పంతులు సత్రం నందు కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో తీర్థయాత్రలకు విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో కోరుకొండ తీర్థయాత్రకులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా ఉదయం నుండి నుండి టెంపుల్ రోడ్ లో, రథం రోడ్ లో, బస్టాండ్ సెంటర్, దేవుని కోనేరు వైపు, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కోరుకొండ గ్రామస్తులు వివిధ కూడళ్లలో స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పులిహోర, చెక్కర పొంగలి తదితర ప్రసాదాన్ని అందజేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో వైయస్సార్ పార్టీ నాయకులు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సలహాదారు మేడా గురుదత్త ప్రసాద్ చేతుల మీదుగా ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మండపాక శ్రీనివాస్, మురళి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు.!

**పరీక్షా కేంద్రాలను సందర్శించిన డీఈఓ తాహెరా సుల్తానా**

**మచిలీపట్నం మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు మూడవరోజు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించారు. కృష్ణాజిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు,పదవ తరగతి పరీక్షలకి పదవ తరగతికి 826 మంది అభ్యర్థులకు 766 మంది పరీక్షకు హాజరయ్యారు. 60 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష హాజరు శాతం 92. 74 గా నమోదయింది. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను 1613 మంది అభ్యర్థులకు 1502 మంది హాజరయ్యారు. 111 మంది గైర్హాజరయ్యారు. 93.12% హాజరు నమోదయింది. మొత్తం 2,439 మందికి గాను 2268 మంది అభ్యర్థులు ఎస్ఎస్సి ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారని 111 మంది గైర్హాజరయ్యారని డిఈఓ తాహెరా సుల్తానా ఒక ప్రకటనలో తెలియజేశారు. డిఇఓ తాహెరా సుల్తానా మచిలీపట్నంలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాల, చైతన్య టెక్నో స్కూల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు స్టేట్ స్క్వాడ్ జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాలను, 7 ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 13 పరీక్ష కేంద్రాలను ఇప్పటివరకు తనిఖీ చేసి పరీక్షా నిర్వహణ తీరుతనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని డీఈవో తెలిపారు.

## కోదండ రామాలయంలో స్వామివారిని దర్శించుకున్న పితాని బాలకృష్ణ



**ముమ్మిడివరం, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** చింతలమెరక గ్రామంలో శ్రీ కోదండ రామాలయం పునఃవిగ్రహ శిఖర ప్రతిష్ట మొహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని జనసేన పార్టీ పి ఎ సి సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ జక్కంశెట్టి బాలకృష్ణ(పండు), ముమ్మిడివరం నగరపంచాయతీ అధ్యక్షులు కడలి కొండ, కాట్రేనికోన మండల అధ్యక్షులు మోకా బాలప్రసాద్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెమ్మాడి గంగాద్రి, బొంతు వీరబాబు, బొంతు వెంకట రమణ, విత్తనాల రవితేజ మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి



**అమలాపురం మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** 18 సంవత్సరాల నిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కాబడి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి, రిటర్నింగ్ అధికారి జి కేశవర్ధన్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జి ఎంసీ బాలయోగి స్టేడియం నందు భారత ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు క్రమబద్ధమైన ఓటర్ల విద్య ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్ )పేరిట నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఓటు విలువైనది అనే అంశంపై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి అనంతరం ఓటు యొక్క ఆవశ్యకత నినాదాలతో రూపొందించిన పతంగుల పండగలో పాల్గొని పతంగు లను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఏ విధమైన భయాందో ళనకు ఆస్కారం లేకుండా ఓటు హక్కు వినియోగించుకొనే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు ఓటర్లకు అవగాహన కార్యకలాపాలు నైతిక ఓటింగ్ గురించి ఓటర్లకు హోమ్ ఓటింగ్ సౌకర్యాల గురించి అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు బహిరంగంగా జనసంచారమున్న ప్రాంతాలలో ఓటరు అవగాహన సందేశాలు మరియు సృజనాత్మ కతలను ప్రదర్శించడం ద్వారా అవుట్‌డోర్ మీడియా ప్రచారాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. మొదటిసారి ఓటర్లు, థర్డ్ జెండర్, సర్వీస్ ఓటర్లు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, హోమ్ ఓటింగ్ , పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై అవగాహన పెంపొందించడం జరుగుతోందన్నారు. ప్రతి ఓటు క్రియాశీల భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుం దన్నారు. ఈ పోటీ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు ప్రాముఖ్యతను సంతరించు కుంటుందనే దిశగా స్వీప్ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఏపీడి మధుసూదన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వి.శివశంకర్ ప్రసాద్, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఆదిత్య, విద్యా నిధి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జక్కంపూడి కృషితోనే తనకు ముఖ్యమంత్రి గుర్తింపు

**విపత్తుల నిర్వహణ సంస్థ సలహాదారు మేడా గురుదత్త ప్రసాద్**



**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సలహాదారుగా నియమించి తనకు గుర్తింపునిచ్చారని ఆబాధ్యతలు స్వీకరించిన మేడా గురుదత్త ప్రసాద్ వెల్లడించారు. కోరుకొండలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మండపాక శ్రీనివాస్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. స్థానికంగా రాజానగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా గత ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నియోజవర్గంలో పేదల సంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని వెల్లడించారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఇల్లు నిర్మించడం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలియజేశారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వల్లే రాష్ట్రంలో ముఖ్యమంత్రి సిద్ధం బహిరంగ సభలకు జనం పెద్ద ఎత్తున హాజరవుతున్నారని, త్వరలో బస్సు యాత్ర కార్యక్రమానికి కూడా ప్రజలు విజయవంతం చేస్తారని తెలియజేశారు. క్షేత్ర స్థాయిలో వైయస్సార్ పార్టీ బలంగా ఉందని, వైయస్సార్సీపీతో పోల్చి చూస్తే జనసేనకు ఆ పరిస్థితి లేదన్నారు. మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్ల సానుకూలంగా ఉన్నారని తెలియజేశారు. క్షేత్ర స్థాయిలో వైయస్సార్సీపీకి ఉన్న బలం జనసేన పార్టీకి లేదన్నారు. స్థానికంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను, ముఖ్యమంత్రిగా మరోసారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం కోసం ప్రజలు మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర విపత్తుల సంస్థ నిర్వహణ సలహాదారుగా గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు మేడ గురుదత్త ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఇచ్చిన ఆ బాధ్యతలను విజయవంతంగా నెరవేర్చి వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్సిపి అధికారులు వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా కార్యదర్శి మండపాక శ్రీనివాస్, మండపాక మురళి, కామిరెడ్డి పెద్దకాపు, సొంగా మణికంఠ, మోహన్, పండు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపిక్ కార్డుతో పాటు 12 రకాల ఇతర గుర్తింపు కార్డుల ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు

**– జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**అమలాపురం మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కి ప్రత్యామ్నాయంగా 12 రకాల ఇతర గుర్తింపు కార్డులను చూపించి తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లోక్ సభ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2024 లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎపిక్ కార్డులు(ఓటరు గుర్తింపు కార్డులు) ఉన్నవారు ఆ కార్డులను పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఏపీ కార్డులు తీసుకు రాలేని పక్షంలో ఎన్నికల జాబితా లో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులలో కూడా ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

**12 రకాల ఇతర గుర్తింపు కార్డులు**

ఆధార్ కార్డు ఎంఎన్ఆర్ ఈ జిఏ జాబు కార్డు బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలు(పాస్ బుక్) కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డు ఎన్ పి ఆర్ కింద ఆర్.జి ఇ జారీ చేసిన స్మార్ట్ కార్డు ఇండియన్ పాస్ పోర్టు ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్ కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు ఎంపీ, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన దివ్యాంగుల గుర్తింపు కార్డు ఓటరు గుర్తింపు కార్డు(ఎపిక్ కార్డు) కార్డులో స్పెల్లింగ్ తప్పులు ఉన్నా ఆ ఓటరు నిజమైన ఓటరేనని నిర్ధారించుకున్న తర్వాత ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఓటు వేసే పోలింగ్ స్టేషన్ ఎన్నికల జాబితాలో తమ ఓటు కలిగిన ఓటర్లు.. మరొక అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి జారీ చేసిన ఎపిక్ కార్డు ద్వారా కూడా ఓటు వేయడానికి అనుమతి ఇస్తారన్నారు. ఒకవేళ ఓటరు గుర్తింపు కార్డులో ఫోటో తప్పుగా ఉంటే మాత్రం ఇతర 12 రకాల గుర్తింపు కార్డుల లో ఏదో ఒకటి చూపి ఓటు వేయొచ్చన్నారు. ఓటర్ల జాబితాలో నమోదైన ఓవర్సీస్ ఓటర్లు ఒరిజినల్ పాస్ పోర్టు ని గుర్తింపు గా చూపించి మాత్రమే ఓటు వేయొచ్చన్నారు. ఇతర గుర్తింపు కార్డులు అనుమతించబడవన్నారు

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**నరసన్నను దర్శించిన పలివెల వీరబాబు**



**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న తనకు విజయావకాశాలు లభించాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించే వ్యక్తులకు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్న పలివెల వీరబాబు తెలియజేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహో త్సవాలు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి బుధవారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏటా తాను స్వామివారిని దర్శిస్తానని, ఆ స్వామి ఆశీస్సులు తనకు లభించాయని తెలియజేశారు. అదేవిధంగా తనకు, తాను మద్దతునిచ్చే అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో సానుకూల ఫలితం లభించాలని, రాష్ట్ర ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రానికి మెరుగైన పాలన అందించే వ్యక్తులు అధికారంలోకి రావాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవాలు ఏవిధమైన లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు అంకితభావంతో సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరులు పాల్గొన్నారు.

## పి.గన్నవరం బిజెపి అభ్యర్థి పరిశీలన



**అమలాపురం మార్చ్ 20 (ఆంధ్రపత్రిక) :** పి గన్నవరం బిజెపి అభ్యర్థిగా మాజీ ఐ ఆర్ ఎస్ అధికారి టి ఎస్ ఎన్ మూర్తి పేరు పరిశీలనలో ఉంది. టిడిపి జనసేన బిజెపి పొతులో భాగంగా బిజెపి అధిష్టానం బిజెపి తరఫున మాజీ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ మూర్తిని నెలపాలని భావిస్తుంది. ఈ స్థానాన్ని బిజెపి మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యా జి వేమ ఆశిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం మహాసేన రాజేష్ ని అభ్యర్థిగా ప్రకటించింది. అయితే రాజేష్ పట్ల వ్యతిరేకత వ్యక్తం కావడంతో బిజెపి గాని జనసేన గానీ ఇవ్వాలని టిడిపి భావిస్తుంది. ఇదిలా ఉండగా అమలాపురం ఎంపీ చింత అనురాధ భర్తే మూర్తి..ఆర్థికంగా బలమున్న మూర్తికి బిజెపి టిక్కెట్ ఇస్తే. ప్రత్యర్థ పార్టీకి పోటీ ఇవ్వచ్చునని ఆలోచనలు బిజెపి పార్టీ ఉంది.

## ఘనంగా పెద్దింట్లమ్మ కుంకుమ పూజలు



**మామిడి కుదురు:: మార్చి: 20 (ఆంధ్రపత్రిక) :** మామిడికుదురు మండలం గోగన్నమఠం శివారు తోట మిరపయందు వేంచేసి ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం పసుపు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ పూజల్లో పాల్గొన్న భక్తులకు పూజా సామాగ్రిని సమకూర్చింది. గురువారం అమ్మవారి ప్రభ ఊరేగింపు కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఈ నెల 26వ తేదీన అమ్మవారి జాతర జరగనుంది.

## కనుల పండువగా శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**రథోత్సవంలో అడుగడుగునా భక్తి పారవశ్యం**

**కోరుకొండకు భారీగా తరలివచ్చిన భక్తజనం**

**భారీ వర్షాన్ని లెక్కచేయకుండా**

**సాగిన రథోత్సవం**

**కొండపైకి వెళ్లి స్వయంభూస్వామిని**

**దర్శించుకున్న ఎమ్మెల్యే**

**వర్షాన్ని లెక్కచేయకుండా రథోత్సవంలో**

**జక్కంపూడి రాజా**



**కోరుకొండ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం కనుల పండుగగా సాగింది. కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీ రంగరాజ బట్టర్ ఆధ్వర్యంలో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం నిర్వహణలో స్వామివారి రథోత్సవం భక్తజనం కోలాహల మధ్య గోవింద నామస్మరణతో, సాంస్కృతిక ప్రదర్శనలతో, అడుగడుగునా అత్యంత భక్తి పారావస్యంతో వైభవంగా జరిగింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో హాజరైన భక్తజనం మధ్య స్వామివారి రథోత్సవం ముందుకు సాగింది. మెట్ల మార్గంలో కొండపైకి వెళ్లి స్వయంభు స్వామివారిని దర్శించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఈ రథోత్సవ కార్యక్రమానికిహాజరయ్యారు. రథోత్సవంలో భక్తజనంతో కలిసి ఎమ్మెల్యే ముందుండి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కోరిన కోరికలు నెరవేర్చే కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తారని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలియజేశారు. శ్రీ కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆశీస్సులు కృపా కటాక్షాలు అందరి మీద ఉండాలని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కలిగి ఉండాలని రైతులకు మంచి పంటలు పండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి అడిషనల్ కమిషనర్ కే రామచంద్ర మోహన్, డిప్యూటీ కమిషనర్ డిఎల్వి రమేష్ బాబు, జక్కంపూడి రాజా, రాజశ్రీ దంపతులు,అన్నవరం దేవస్థానం వివిధ విభాగాల అధికారులు, కోరుకొండ మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమగ్ర సమాచారాన్ని అందించేలా మీడియా సెంటర్ ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** సాధారణ ఎన్నికలకు సంబంధిం చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాలకు అందజేసి ప్రజలకు తెలియజేసేలా మీడియా సెంటర్ ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులకు సూచించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మీడియా సెంటర్ ఏర్పాటుకు జరుగుతున్న పనులను పరిశీలించేందుకు కలెక్టర్ డిల్లీరావు బుధవారం నగరంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఉన్న డీఐపీఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఈసీఐ సూచనల మేరకు ఎన్నికల సమగ్ర సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందించాల్సిన అవసరముందన్నారు. మీడియా సెంటర్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు సకాలంలో అందజేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ, ఒక పార్లమెంటు ని యోజకవర్గాలకు సంబంధించి నిష్పక్షపాత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించడంలో ప్రసార మాధ్యమాల సహకారం ఎంతో అవసరమన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధులకు ఎన్నికల సమాచారాన్ని సకాలంలో అందించడంలో సమాచార శాఖ అధికారులు సఫలీకృతం కావాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. జిల్లాలో నియోజకవర్గాల మ్యాపుల ను, ఓటర్ల వివరాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఎన్నికల అధికా రుల వివరాలను ప్రత్యేక బోర్డుల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉన్నందున ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా రూపొందించిన నివేదికల సమాచారాన్ని మీడియా





సెంటర్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచేందు కు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాల మార్గదర్శకాల మేరకు అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేసి మీడియా సెంటర్ ద్వారా నాణ్యమైన సేవలు అందించి ఎన్నికలను విజయవంతం చేయడంలో నిబద్ధతతో భాగస్వాము లు కావాలని సూచించారు. మీడియా సెంటర్ ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు, అడిషనల్ పీఆర్‌వో కె.రవి, ప్రచార సహాయకులు వీవీ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జరుపు

# పర్యటనా కార్యక్రమాలు



**ఒంగోలు, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** 21-03-2024 మరియు 22-03-2024 తేదీలలో జరుపు పర్యటనా కార్యక్రమము **21-03-2024వ తేదిన** 04.00 సా- ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో వుండుట. 06.00 సా - ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొనుట. 08.00 సా - ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందు బాటులో వుండుట. 22-03-2024వ తేదీనా 08.30 ఉ- ఒంగోలు లో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో వుండు ట. 11.30 ఉ - ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొనుట. 01.30 సా-ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్త లకు అందుబా టులో వుండుట. 05.00 సా - ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొను ట. 06.00 సా - ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో వుండుట.

యధావిధిగా ఏప్రిల్ 27న

# పాలిసెట్

ఏప్రిల్ 18 నుండి (సి20), మే2 నుండి (సి23), పాలిటెక్నిక్ పరీక్షలు - చదలవాడ నాగరాణి



**విజయవాడ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** పాలిటెక్నిక్ (సి20) 4, 5 సెమి స్టర్ల సాధారణ పరీక్షలు ఏప్రిల్ 18 నుండి ప్రారంభం కానున్నాయని సాం కేతిక విద్య శాఖ కమీషనర్, రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ సంస్థ ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. పరీక్షల షెడ్యూల్ ను అనుసరించి సి20, సి-16/ఇఆర్-91/ఇఆర్-20 స్కీమ్ లకు సంబంధించిన అన్ని సప్లిమెంటరీ పరీ క్షలు సైతం అదే తేదీన ప్రారంభం అవుతాయన్నారు. అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించడానికి మార్చి 26 ఆఖరు తేదిగా ఉందన్నారు. సి23 ఫస్ట్ ఇయర్ పరీక్షలు మే 2 వతేదీ నుండి ప్రారంభమవుతాయని నాగ రాణి తెలిపారు. సి23 ఫస్ట్ ఇయర్ పరీక్షల నోటిఫికేషన్ సైతం బుధవారం విడుదల చేయను న్నామన్నారు. ముందుగా ప్రకటించిన విధంగానే పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించనున్నామని ప్రకటించారు. పరీక్షలకు సంభందించిన పూర్తి సమాచారం కోసం https://apsbtet.ap.gov.in/, https://sbtet.ap.gov.in వెబ్ సైట్ల ను సందర్శించ వలసి ఉందన్నారు.



డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లలో

# ఏర్పాట్లపై దృష్టి

– సమన్వయ శాఖల అధికారులతో

క్షేత్రస్థాయిలో పర్యటించిన విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్

**విజయవాడ, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ ఆర్‌డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్‌వో) బీహెచ్ భవానీ శంకర్ బుధవారం నియోజకవర్గానికి సంబంధించి సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలిసి ఎన్‌ఎస్‌ఎం స్కూల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ రిసెప్షన్ సెంటర్‌లకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి సూచనలిచ్చారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ప్రణాళిక ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి.. పటిష్ట సమన్వయంతో, అప్రమత్తతతో వ్యవహరించి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో నిబద్ధతతో భాగస్వాములు కావాలని ఆర్‌డీవో భవానీ శంకర్ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్లు ఎ.మహేష్, కేవీ సత్యవతి, ఏసీపీలు భాస్కరరావు, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

# వేగవంతం చేయాలి

– ఇఓ ఎవి.ధర్మారెడ్డి

16న అంకురార్పణ,17న ధ్వజారోహణం

22న శ్రీ సీతారాముల కల్యాణం



**తిరుమల, మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, ఏప్రిల్ 17న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఇఓ ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో ఇఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ ఏప్రిల్ 22న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్లు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరేగింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. సీతారాముల తలంబ్రాల ప్యాకింగ్‌కు 300 మంది, కల్యాణం రోజున భక్తులకు అన్నప్రసాదాలు, తలంబ్రాల పంపిణీకి దాదాపు 2 వేల మంది శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటుచేసి తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. కల్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్‌టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సన్నద్ధంగా ఉండి వైఎస్ఆర్ జిల్లాలోని ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణ రెడ్డి , డెప్యూటీ ఇఓలు నటేష్ బాబు, ప్రశాంతి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో కలియుగం పట్టణంలో

# చిత్ర బృందం సందడి



**విజయవాడ మార్చి 20 (ఆంధ్రపత్రిక) :** క్రైమ్, థ్రిల్లర్, లవ్, మదర్ సెంటిమెంట్ తో కలియుగపట్నంలో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఆ చిత్ర కథానాయకులు విశ్వ కార్తికేయ, హీరో నరేన్ రామ్ తెలిపారు. కలియుగం పట్టణంలో చిత్రం ప్రమోషన్ లో భాగంగా లబ్బీపేటలోని ఒక హెూటల్లో చిత్ర యూనిట్ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కథానాయకుడు విశ్వ కార్తికేయ మాట్లాడుతూ కనకదుర్గమ్మ దర్శనంతో తమ చిత్రం ప్రమోషన్ ప్రారంభించామని కళాశాల విద్యార్థులతో తమ చిత్ర విశేషాలు ముచ్చట్టించిన సమయంలో వారి నుంచి వచ్చిన స్పందన ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 29న ఈ చిత్రం ప్రేక్షకులు ముందుకు రానుందనీ, ప్రేక్షకులందరూ ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం, మరో హీరో నరేన్ రామ్ మాట్లాడుతూ.. సీనియర్ నటుడు గుమ్మడి మనవుడినని చెప్పుకోవడానికి గర్వపడుతున్నానని, తమిళ భాషల్లో ఇప్పటికే రెండు చిత్రాలలో నటించాననీ చెప్పారు. తెలుగులో ఇది తన తొలి చిత్రం అని.. తన మాతృభాష అయినా తెలుగు ఇండస్ట్రీలో నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో దర్శకుడు రమణకాంత్ రెడ్డి, హీరోయిన్ ఆరుషి, నిర్మాత మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



బుధవారం విజయవాడలోని కొండవీటి వాగు సమీపంలో కృష్ణా నది పశ్చిమాన ఎండిన దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటోలు : సి.హెచ్.విజయభాస్కర్



బుధవారం విజయవాడలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రకాశం బ్యారేజ్ చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు



aPrinted and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com